బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ క్లబ్‌లో అక్రమాలు నిజమేనని త్రి సభ్య కమిటీ పేర్కొంది. జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో క్లబ్ కార్యదర్శి ఎం.ఎస్.ప్రసాద్ అధికార దుర్వినియోగానికి పాల్పడటమే కాకుండా సూట్‌కేస్ కంపెనీలు ఏర్పాటు చేసి అందులో ఉద్యోగుల పేరుతో క్లబ్ నిబంధనలకు విరుద్ధంగా సభ్యత్వాలు ఇచ్చారన్న ఆరోపణలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాల్సిందిగా జూన్ 25న క్లబ్ సర్వసభ్య సమావేశంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు. జస్టిస్ గోపాల్‌రెడ్డి చైర్మన్‌గా, ఎస్.వి.రావు, వి. నాగరాజు నాయుడులు సభ్యులుగా ఏర్పాటైన కమిటీ ఈ నెల 6న నివేదికను అందజేసింది. అయితే లాకర్‌లో భద్రంగా ఉండాల్సిన నివేదిక వివరాలు ఓ సభ్యుడు బయటపెట్టడమే కాకుండా పలువురి ఈ మెయిల్, వాట్సాప్‌లకు చేరవేశాడు. కార్యదర్శి, కోశాధికారికి తెలియకుండానే క్లబ్ ఆఫీస్‌లో రూ. 50 లక్షలు దుర్వినియోగమైనట్లు నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

జూబ్లీహిల్స్ క్లబ్ సభ్యుడిపై క్రిమినల్ కేసు

ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ ప్రతిష్టను దిగజార్చడమే కాకుండా సెక్యూరిటీ లాకర్‌లో ఉన్న పత్రాలను ఫొటోలు తీసి ఇతర సభ్యులకు వాట్సాప్ ద్వారా పంపించాడన్న ఆరోపణలతో క్లబ్ సభ్యుడు రంగారావుపై క్లబ్ జనరల్ మేనేజర్ కె. వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. క్లబ్‌లో జరిగిన అక్రమాలపై ఈ నెల 6న త్రిసభ్య కమిటీ ఇచ్చిన నివేదికను క్లబ్ అధ్యక్షుడికి అందజేశారు. ఈ నివేదిక పత్రాలను జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు క్లబ్‌లోని సెక్యూరిటీ లాకర్‌లో భద్రపరిచారు. ఈ నెల 18న రంగారావు అనే సభ్యుడు మిగతా సభ్యులందరికీ వాట్సాప్ ద్వారా కమిటీ నివేదిక వివరాలను చేరవేశాడు. దీనిపై జీఎం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

27 నుంచి తెలంగాణ ఉద్యాన మహోత్సవం

కీసర టౌన్: నగరంలోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఈనెల 27 నుంచి 31 వరకు 'తెలంగాణ ఉద్యాన మహోత్సవం' నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఎ.సత్తార్ తెలిపారు. ఈ సందర్భంగా పూలు, పండ్లు, కూరగాయల వంగడాలను, పనిముట్లను ప్రదర్శిస్తారన్నారు. రాష్ట్రంలో వివిధ జిల్లా నుంచి వచ్చే రైతులు వీటిని వీక్షించటమే కాకుండా అవసరమైన వారు కొనుగోలు చేయవచ్చన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. ఉద్యాన శాఖకు చెందిన ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొననున్నారని చెప్పారు. ఈ ఉత్సవాల్లో మేడ్చల్ జిల్లాకు చెందిన రైతులు పాల్గొని... జిల్లాలోని ఉద్యాన పంటల సాగు పద్ధతులు, పాలీహౌజ్‌ల గురించి ఇతర ప్రాంతాల రైతులకు అవగాహన కల్పించనున్నారని సత్తార్ వెల్లడించారు.

'హిందువుల్లోనే అభద్రత పెరిగింది'

కాచిగూడ: మన దేశంలో అత్యధిక శాతం ఉన్న హిందువులలోనే ఇప్పుడు అభద్రతాభావం పెరిగిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మైనార్టీల్లో అభద్రతాభావం నెలకొందని ఇటీవల మాజీ ఉపరాష్ట్రపతి హామీద్ అన్సారీ చేసిన వ్యాఖ్యల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు. భారతీయ పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాచిగూడ బద్రుక కళాశాల ఆడిటోరియంలో 'భారత్‌లో ఎవరు అభద్రతకు గురవుతున్నారు?' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి చైర్మన్ పద్మశ్రీ టి.హనుమాన్‌చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశంలోనే ముస్లింలు శాంతియుత జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ముస్లింల జనాభా రెండున్నర శాతం నుండి పదిహేను శాతానికి పెరిగిందని, మైనార్టీలు ఎక్కడ అభద్రతా భావంలో ఉన్నారో అర్థం కావడం లేదని అన్నారు. దేశంలో ఎందరో ముస్లింలు రాష్ట్రపతులుగా పనిచేశారని, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా, ఎయిర్ మార్షల్ చీఫ్‌గా, మూడు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా పనిచేశారని ఆయన తెలిపారు. బీజేపీ అధికార ప్రతినిధి రఘునందన్‌రావు మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా అన్ని పదవులు అనుభవించిన మాజీ ఉపరాష్ట్రపతి అన్సారీ పదవీ కాలం ముగిసిన సమయంలో వామపక్ష భావజాలంతోనే మాట్లాడారని విమర్శించారు. మోదీ హయాంలోనే దేశంలో మైనార్టీలకు పూర్తి భద్రత, రక్షణ ఉందని ఆయన స్పష్టం చేశారు. మేధావులు మౌనంగా ఉండటం దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు.

ప్రతి సోమవారం ఇక పరీక్షలు





కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో విద్యాశాఖ అధికారులకు పరీక్షల విధానాన్ని బోర్డుపై రాసి వివరిస్తున్న కలెక్టర్ యోగితా రాణా

- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకం..
- ఒక్కో వారం ఒక్కో సబ్జెక్టుకు పరీక్ష
- మార్కులను బట్టి విద్యార్థులకు గ్రేడింగ్
- చెప్పబోయే పాఠాలు ముందే తరగతి గదిలో డిస్‌ప్లే
- విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

సాక్షి, సిటీబ్యూరో: పాఠ్యాంశాలపై మరింత పట్టు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఇకపై ప్రతి సోమవారం సబ్జెక్టుల వారీగా పరీక్ష నిర్వహించనున్నారు. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు విధిగా పరీక్షలు ఉంటాయి. ఫలితాలు వెల్లడించి ఆ మేరకు విద్యార్థులకు గ్రేడింగ్ కూడా ఇవ్వనున్నారు. తద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు పరీక్షకు సంసిద్ధులను చేయడమే కాకుండా ఆత్మస్థైర్యాన్ని పెంపొందివచ్చని భావిస్తున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ యోగితా రాణా శనివారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈఓ రమేష్ సహా డిప్యూటీ డీఈఓలు, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్, ఎంఈఓలు పాల్గొన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలను ఆయా సబ్జెక్టుల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా బోధన అందించగలిగితే పదవ తరగతిలో విద్యార్థులు ఫెయిల్ అయ్యే ప్రసక్తే ఉండదనేది ఈ సిస్టమ్ ఉద్దేశ్యంగా వివరించారు.

మార్కులను బట్టి విద్యార్థులకు గ్రేడింగ్

హైదరాబాద్ జిల్లాలో 686 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, వీటిలో 1,16,730 మంది విద్యార్థులు చదువుతున్నారు. 4880 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే హైదరాబాద్ పదో తరగతి ఫలితాల్లో వెనకబడిపోతుంది. ఇకపై ఆ పరిస్థితి లేకుండా ఉండాలంటే ప్రాథమిక దశ నుంచే విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయాలని నిర్ణయించింది. వారానికి ఒక సబ్జెక్టు చొప్పున ఎప్పటికప్పుడు ఆయా సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించడం, ఫలితాలు విడుదల చేయడం, విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వడం వల్ల పదో తరగతికి చేరుకునే సరికి ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులు రాటుదేలే అవకాశం ఉంది. తద్వారా 100 శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు విద్యార్థుల్లో పరీక్షలపై ఉన్న భయం తొలగిపోయి భవిష్యత్తులో పోటీ పరీక్షల్లో సులభంగా రాణించే అవకాశం ఉంది. రంపచోడవరం వంటి ట్రైబల్ ఏరియాలోని పాఠశాల్లో సైతం 95 శాతం ఉత్తీర్ణత నమోదు కావడానికి ఇదే కారణమని కలెక్టర్ యోగితారాణా అభిప్రాయపడ్డారు.

తల్లిదండ్రుల దృష్టికి విద్యార్థి ఫలితాలు

ప్రతివారం పరీక్షలు నిర్వహించి ఫలితాలు డిస్‌ప్లే చేయడం వల్ల ఒక వారం చివరి గ్రేడు పొందిన విద్యార్థి తన పర్‌ఫార్మెన్స్‌ను వచ్చే వారానికల్లా కొంత మెరుగు పర్చుకునే అవకాశం ఉంది. ఇంత చేసినా సబ్జెక్టు పరంగా ఇంకా వెనుకబడి ఉన్న విద్యార్థుల ఫర్‌ఫార్మెన్స్‌ను వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లనున్నారు. తద్వారా విద్యార్థి మానసికస్థితిపై అధ్యాపకులే కాకుండా తల్లిదండ్రులు కూడా ఓ అంచనాకు వచ్చి, ఇంటి వద్ద వారిపై శ్రద్ధ తీసుకునే అవకాశం ఉంది. అంతే కాదు ఏ నెలలో ఏ సబ్జెక్టులో..ఏ పాఠ్యాంశాలు చెప్పబోతున్నారో..ఆ వివరాలను తరగతి గదిలో డిస్‌ప్లే చేయడం ద్వారా ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలపై విద్యార్థులు కూడా ముందే ఓ అంచనాకు వచ్చే అవకాశం ఉంది. అంతే కాదు ఆయా పాఠశాలల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు (లైబ్రరీ, లాబొరేటరీ, డిజిటల్ క్లాస్‌రూం) వంటి వాటిని కూడా ఇకపై విధిగా విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూస్తారు.

ఆధార్ ధృవీకరణలోనూ ఆమ్యామ్యాలే!

- ఆర్టీఏ ఆఫీసుల్లో యథేచ్ఛగా సాగుతున్న దందా
- వాహనాల బదిలీలు, యాజమాన్య మార్పుల్లో ఆధార్ తప్పనిసరి
- వివరాలు సరిగ్గా లేవంటూ వసూళ్లు!



ఇంత దారుణమా...

సాక్షి, సిటీబ్యూరో: కుత్బుల్లాపూర్‌కు చెందిన ఒక డ్రైవర్ కుటుంబం ఏడాది క్రితం పాతబస్తీకి మకాం మార్చింది. కొత్త అడ్రస్ ప్రకారం ఆ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల్లో మార్పులు చేసుకున్నారు. కొద్దిరోజుల క్రితం సదరు డ్రైవర్ తన వాహనం చిరునామా బదిలీ కోసం నగరంలోని ఒక ఆర్టీఏ కార్యాలయాన్ని సంప్రదించాడు. ఆ కార్యాలయంలో ఉన్న డేటా ప్రకారం ఆ కుటుంబం ఇప్పటికీ కుత్బుల్లాపూర్‌లోనే నివాసం ఉంటున్నట్లు నమోదై ఉంది. కానీ ఏడాది క్రితమే వారు కొత్త చిరునామాను ఆధార్‌లో చేర్చారు. ఆ వివరాలు ఆర్టీఏ డేటాలో కనిపించలేదు. దీంతో వాహనాన్ని బదిలీ చేసేందుకు అధికారులు పేచీ పెట్టారు. చివరకు రూ.1000 సమర్పించుకొంటే తప్ప పనిజరగలేదు. నిజానికి ఆర్టీఏ అధికారుల వద్ద ఉన్న డేటా మూడేళ్ల క్రితం నాటిది. కొత్తగా అప్‌డేట్ చేయకపోవడంతో ఆ పాత డేటానే వారు ప్రామాణికంగా భావిస్తూ ఈ తరహా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ఆర్టీఏ కార్యాలయాల్లో ఇది ఒక దందాలా కొనసాగడం గమనార్హం.

ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి మరీ అక్రమాలకు పాల్పడే రవాణా అధికారులు కొందరు..చివరకు ఆధార్‌ను సైతం వదిలి పెట్టడంలేదు. వాహనాల నమోదులో, మార్పుచేర్పులలో ఇటీవల ప్రభుత్వం ఆధార్‌ను తప్పనిసరి చేసింది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై వాహనదారులను కచ్చితంగా గుర్తించడంతో పాటు, నేరాల్లో పాలుపంచుకున్న వాహనాల వివరాలను కూడా వెంటనే తెలుసుకొనేందుకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనదారులను గుర్తించే దుకు వీలుగా ప్రభుత్వం ఈ నిబంధనను తప్పనిసరి చేసింది. కానీ ఈ నిబంధన సైతంఇప్పుడు కొందరు ఆర్టీఏ అధికారులకు ఆదాయ వనరుగా మారింది. గ్రేటర్ పరిధిలోని 10 ప్రాంతీయ రవాణా కార్యాలయాల్లో ప్రతిరోజు సుమారు 1500 వాహనాలు కొత్తగా నమోదవుతుండగా, మరో 500 నుంచి 700 వాహనాలు ఒకరి నుంచి మరొకరికి బదిలీ అవుతుంటాయి. కొంతమంది వాహన యజమానులు తమ పాత చిరునామా నుంచి కొత్త చిరునామాకు వాహనాలను బదిలీ చేసుకుంటారు. ఆటో రిక్షాలు, క్యాబ్‌లు, ట్యాక్సీలు, టాటా ఏస్‌లు, డీసీఎంలు, లారీలు వంటి రవాణా రంగానికి చెందిన వాహనాలు ఎక్కువగా ఈతరహా బదిలీల్లోకి వస్తాయి. ఉపాధి కోసం పొరుగు జిల్లాల నుంచి నగరానికి వచ్చే డ్రైవర్లు కూడా తమ వాహనాలను హైదరాబాద్‌కు బదిలీ చేసుకుంటారు. ఇలా వచ్చే అన్ని వాహనాలకు తాజా నిబంధనల మేరకు ఆధార్ తప్పనిసరి. కానీ కంచే చేను మేసిన చందంగా ఆధార్ నిబంధనను కచ్చితంగా అమలు చేయవలసిన ఆర్టీఏ అధికారులే అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాకో రేటు..

కాగా ఆధార్ అక్రమాల పర్వంలోనూ జిల్లాకో విధమైన రేటు అమలు చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వాహనాలైతే రూ. 1000 చొప్పున, పొరుగు జిల్లాల వాహనాలైతే రూ.2000 చొప్పున వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఏ రోజుకు ఆరోజు ఆటోలు నడుపుకొని ఉపాధి పొందే ఆటోడ్రైవర్లు ఈ కొత్త మెలిక పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా కష్టపడి సంపాదించిన డబ్బులు ఆర్టీఏలో సమర్పించవలసి వస్తుందంటూ లబోదిబోమంటున్నారు. వాహనాల గుర్తింపు కోసం, నిజమైన యజమానికి కనిపెట్టడం కోసం ఆధార్‌ను తప్పనిసరి చేసిన ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ కొందరు అధికారుల నిర్వాకం వల్ల ఆర్టీఏ ఇలా అప్రతిష్టను మూటగట్టుకుంటోంది.

హరితహారం మొక్కలకు జియో ట్యాగింగ్

- రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించిన జీహెచ్ఎంసీ
- 77 శాతం మొక్కలకు ట్యాగింగ్ పూర్తి...



నగర శివారులో జియోట్యాగింగ్ చేసిన ప్రాంతం

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో హరితహారంలో కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని జీహెచ్ఎంసీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 40 లక్షలకు పైగా మొక్కలు నాటడంతో పాటు దాదాపు 35 లక్షల 40 వేల మొక్కలు నాటిన 652 స్థలాలకు జియోట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. జియోట్యాగింగ్‌లో ఇతర జిల్లాలకన్నా జీహెచ్ఎంసీ ముందంజలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 48 శాతం హరితహారం మొక్కలకు జియోట్యాగింగ్ చేయగా ఒక్క జీహెచ్ఎంసీ పరిధిలోనే 766 ప్రాంతాల్లో నాటిన 40 లక్షల మొక్కలకుగాను 652 ప్రాంతాల్లో నాటిన 35 లక్షల 40 వేల మొక్కలకు జియోట్యాగింగ్‌ను పూర్తిచేయడం జరిగింది. మొత్తం 77శాతం మొక్కలు జియో ట్యాగింగ్ పరిధిలోకి వచ్చాయి. హరితహారం పథకంలో నాటిన మొక్కల వివరాలు నగరవాసులు స్పష్టంగా తెలుసుకునేందుకు ఈ జియోట్యాగింగ్ ఉపయోగపడనుంది. జియోట్యాగింగ్‌లో జీహెచ్ఎంసీ అనంతరం అదిలాబాద్ జిల్లా 72.55 శాతంతో ద్వితీయ స్థానం, 69.57 శాతంతో జగిత్యాల జిల్లా తృతీయ స్థానం, కొత్తగూడెం, నిజామాబాద్, మేడ్చల్ జిల్లాలు తదుపరి స్థానాల్లో నిలిచాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో నాటే కోటి మొక్కల్లో 93 లక్షల మొక్కలు నగరవాసులకు ఉచితంగా వారు కోరుకునే మొక్కలను జీహెచ్ఎంసీ పంపిణీ చేస్తోంది. మిగిలిన 7 లక్షల మొక్కల్లో గ్రీన్ కర్టెన్, గ్రీన్-వేస్, వర్టికల్ గార్డెన్స్, సంస్థాగత మొక్కల పెంపకం, ఖాళీ స్థలాలు, రహదారుల వెంట మొక్కలను జీహెచ్ఎంసీ నాటుతోంది. దీనిలో భాగంగా 74 ఖాళీ స్థలాల్లో 31,070, నగరంలోని 103 రహదారుల మార్గాల్లో 32,478, 25 గ్రీన్ కర్టెన్‌లలో 55,222 మొక్కలు, 14 గ్రీన్-వేలలో 52,400, నగరంలోని 14 చెరువుల శిఖాలు, గట్ల వెంట 28,090 మొక్కలు, ప్రతిపాదిత 100 పార్కుల్లో 2,19,136, హైదరాబాద్‌లో ఉన్న 42 వివిధ సంస్థల్లో 50 వేల మొక్కలు నాటేందుకు జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ విభాగం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తోంది.



విజేత గౌరీప్రియకు చెక్ అందజేస్తున్న దర్శకుడు బోయపాటి శ్రీను



మొదటి రన్నరప్ లక్ష్మీగాయత్రి



రెండో రన్నరప్ శమంత్

సూపర్ సింగర్స్ వీరే

సాక్షి, సిటీబ్యూరో: మాదాపూర్ ఇనార్బిట్ మాల్‌లో శనివారం రేడియో సిటీ సూపర్‌సింగర్–9 గ్రాండ్ ఫినాలె పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో ఆరుగురు సింగర్లు పాటలతో ఆహూతులను అలరించారు. శమంత్, గౌరీప్రియ, లక్ష్మీగాయత్రి, రంజిత్, సుమన్, సంజనలు పాల్గొన్నారు. మూడు రౌండ్లు పాటలు పాడిన తరువాత ఫైనల్‌కు చేరుకున్నారు. పోటీలలో గౌరీప్రియ వైల్డ్ కార్డు ఎంట్రీ నుంచి వచ్చి గెలిచింది. లక్ష్మీగాయత్రి మొదటి రన్నరప్‌గా నిలిచింది. అలాగే గో షీజ్ గో త్రెడ్ హ్యాపీనెస్ విన్నర్‌గా కూడా నిలిచింది. సెకెండ్ రన్నరప్‌గా శమంత్ గెలిచారు. దర్శకుడు ప్రవీణ్ సత్తారు తీయబోయే సినిమాలో గౌరీప్రియ, లక్ష్మీ గాయత్రీలకు పాటలు పాడే అవకాశం లభించనుంది. అలాగే గౌరీప్రియకు రూ.లక్ష ప్రైజ్ మనీ లభించింది. డైరెక్టర్ బోయపాటి చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ వేడుకలలో హీరోయిన్ సాత్వి, ఆనందో్బ్రహ్మ డైరెక్టర్ మహి, హీరో రాజశేఖర్, జీవిత, డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు, డైరెక్టర్ తేజ, డైరెక్టర్ అజయ్, మ్యూజిక్ డైరెక్టర్ శివ నందిగామ్, సింగర్ కారుణ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలకు మ్యూజిక్ డైరెక్టర్‌లు సాయికార్తీక్, శక్తికాంత్ కార్తీక్, భీమ్స్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

‘వాసవి’ సేవలు భేష్



అనంత నారాయణను సన్మానిస్తున్న దామోదర్

ఖైరతాబాద్: సేవా కార్యక్రమాలను ఏటా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడంతో పాటు నిరుపేదలకు వాసవి సేవాకేంద్రం చేస్తున్న సేవలు అభినందనీయమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొలేటి దామోదర్ అన్నారు. కసువ అనంత నారాయణ అభినందన సభ శనివారం లక్డీకాపూల్‌లోని వాసవి సేవాకేంద్రంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కొలేటి దామోదర్ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో వైశ్యులు అన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నార న్నారు. అభివృద్ధి ఫలాలను రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్యులందరికీ చేరేలా కృషిచేయాలని సూచించారు. అనంతరం కసువ అనంత నారాయణను సన్మానించారు. వాసవి సేవాకేంద్రం అధ్యక్షుడు చీకట్మర్ల అశోక్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సేవా కేంద్రం సలహాదారులు జి.నారాయణరావు, బొగ్గారపు దయానంద్, కొండ్లె మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి కాసనగొట్టు రాజశేఖర్‌గుప్త, కోశాధికారి రేపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలకు ప్రత్యేక బస్సులు

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో ఆదివారం జరిగే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం 1000 బస్సులు అదనంగా నడుపనున్నట్లు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలుగా ఈ బస్సులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 వరకు అందుబాటులో ఉంటాయి.

ఒంటరి గుండెకు పోటు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుశీల్

సాక్షి, సిటీబ్యూరో: దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తున్న దంపతులతో పోలిస్తే...మనస్పర్థల వల్ల విడిపోయి ఒంటరిగా జీవిస్తున్న దంపతుల్లోనే హృద్రోగ సమస్యలు అధికంగా వెలుగు చూస్తుట్టు ప్రముఖ గుండె వైద్యనిపుణుడు డాక్టర్ సుశీల్ కె.కొడాలి, డాక్టర్ శ్రీనివాస్‌కుమార్, డాక్టర్ రాహుల్ పొట్లూరి తెలిపారు. ఫ్యాక్సెట్ ఫౌండేషన్, ఇండియన్ కార్డియో వ్యాస్క్యులర్ రీసెర్చ్ ఫౌడేషన్ సంయుక్తంగా శనివారం హెచ్ఐసీసీలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ కార్డియో వాస్క్యులర్ సొల్యూషన్స్ (సీఏవీఎస్)–2017 సదస్సులో దేశవిదేశా లకు చెందిన సుమారు 1500 మంది ప్రతినిధులు , 200 మంది ఫ్యాకల్టీ మెంబర్స్ పాల్గొని హృద్రోగ సమ స్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విదేశీయుల్లో 70 ఏళ్లు దాటిన తర్వాత హృద్రోగ సమస్యలు తలెత్తుతుంటే, మన దేశంలో మాత్రం 30–40 ఏళ్ల మధ్య వయస్కుల్లో ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు తెలిపారు.

చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి



సమావేశంలో ఓఎస్‌డీ సుబ్బారావు, అధికారులు

నేరేడ్‌మెట్: షెడ్యూల్ కులాలు, తెగల పరిరక్షణకు రూపొందించిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ) ఆర్.సుబ్బారావు అధికారులకు సూచించారు. శనివారం మల్కాజిగిరి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించిన తొలి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు, పురోగతి, పునరావాసం, ఆర్థిక సాయం, కోర్టు స్టే తదితర అంశాలపై సుబ్బారావు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిటిషన్‌లో పేర్కొన్న సాక్షులను కూడా పోలీసులు అన్ని కోణాల్లో విచారించాలని స్పష్టం చేశారు. ఎస్సీ,ఎస్టీ కేసు నమోదైన వెంటనే ఎఫ్ఐఆర్ ప్రతిని బాధితులకు అందజేయాలని చెప్పారు. సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీ.ప్రభాకర్‌రెడ్డి, వివిధ జోన్ల ఏసీపీలు సందీప్,రఫీక్, భుజరంగరావు, గోవర్ధన్, వైశాలి తదితరులు పాల్గొన్నారు.

ఫొటో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



ఫొటోగ్రాఫర్లకు అవార్డులు అందజేస్తున్న నవీన్‌మిట్టల్,అల్లం నారాయణ



ఎంపీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న భాస్కరాచారి, రాజేష్,దశరథ్ రజువా

సాక్షి, సిటీబ్యూరో: జర్నలిస్టులతో సమానంగా ఫొటో జర్నలిస్టులకు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫొటోగ్రఫీ పోటీలకు విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ సందర్భంగా జాగృతి తరపున ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు అవార్డులు ఇస్తామని ప్రకటించారు. రాజకీయ నాయకులకు, ఫొటోగ్రాఫర్లకు చాలా దగ్గర సంబంధం ఉంటుందన్నారు. ఒకటే సన్నివేశాన్ని రెండు విధాలుగా చూపించే వాళ్ళను చాలా సందర్భాలలో తాను దగ్గర నుండి చూశానని చెప్పారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ.. ఫొటో, వీడియో గ్రాఫర్లకు వృత్తిపరమైన ఎదుగుదల కోసం జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో 3 నెలల సర్టిఫికెట్ కోర్సును మీడియ అకాడమీ తరపున ప్రారంభిస్తున్నామన్నారు. తొలుత ఎంపీ కవిత ఫొటో ప్రదర్శనలోని ఫొటోలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు అవార్డులు అందజేశారు. కన్సొలేషన్ విభాగాల్లో ఆర్ దశరథ్ (సాక్షి, బద్రాద్రి, కొత్తగూడెం), రాకేశ్(సాక్షి, హైదరాబాద్), భాస్కరచారి(సాక్షి, మహబూబ్ నగర్ – సంక్షేమ పథకాలు విభాగం)లు అవార్డులను అందుకున్నారు. అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని అందించారు. ఈ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, టీపీజేఏ అధ్యక్షులు జి. భాస్కర్, జర్నలిస్టు నేతలు పల్లె రవి, ఇస్మాయిల్, మారుతీ సాగర్, యోగి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల చట్టం పక్కాగా అమలు



మాట్లాడుతున్న కమిషనర్ బి.శైలజ

చాదర్‌ఘాట్: వికలాంగుల హక్కుల చట్టాన్ని మరింత మెరుగ్గా రూపొందించి పక్కాగా అమలుపరుస్తామని వికలాంగుల హక్కుల చట్టం–2016 అమలు కమిషనర్ బి.శైలజ అన్నారు. శనివారం మలక్‌పేటలోని వికలాంగుల హక్కుల చట్టం 2016 డ్రాఫ్ట్ రూల్స్ కమిటీ సమావేశం కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ రూల్స్‌ను కమిటీ రూపొందించిన తరువాత ప్రజల అభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో పెడతామన్నారు. అనంతరం జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈనెల 30వ తేదీ వరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కె.వాసుదేవ రెడ్డి, జువైనల్ హోమ్ బోర్డ్ మెంబర్ నారా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఐలమ్మ ఛాయాచిత్ర ప్రదర్శన



చిత్రాలను ఆసక్తిగా పరిశీలిస్తున్న ప్రజలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం సందర్భంగా కళామిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని చాకలి ఐలమ్మ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటుచేసిన ఛాయా చిత్ర ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుంది.

చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన సినీ నటుడు రోషం బాలు మాట్లాడుతూ.. ఇలాంటి చిత్రాలను మరిన్ని ప్రదర్శించాలన్నారు. ప్రదర్శన ఈ నెల 21 ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కళామిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఎం. రమేష్ పాల్గొన్నారు.

సాక్షి, సిటీబ్యూరో: శ్రీవెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఫైనార్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటో ప్రదర్శన ఆకట్టుకొంది. శనివారం రవీంద్రభారతి ప్రాంగణంలోని ఐసీసీఆర్ ఆర్ట్ గ్యాలరీ ఇందుకు వేదికైంది. ఈ సందర్భంగా 85 వివిధ రకాల ఛాయచిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఫైనార్ట్స్ ప్రిన్సిపాల్ వాణీదేవి, సినిమా ఫొటోగ్రాఫర్ కేవీ గుహన్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి



స్వీట్ సిక్స్‌టీన్

సిటీ నయా ట్రెండ్‌కి వేదికైంది. బాలికలు పదహారో ఏట అడుగు పెట్టిన సందర్భంగా 'స్వీట్ సిక్స్‌టీన్' పేరుతో పార్టీలు చేస్తున్నారు. రెబల్‌స్టార్ కృష్ణంరాజు మూడో కుమార్తె ప్రదీప్తి స్వీట్ సిక్స్‌టీన్ పండగను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఇక్కడ విశేషమేంటంటే పదహారేళ్ల కుర్రకారుతో సెవెంటీ ప్లస్ వయసున్న రెబల్‌స్టార్ కృష్ణంరాజు స్టెప్పులేశారు. ఈ పార్టీకి యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ కూడా తోడయ్యారు. ఇంకేముంది.. అంతా కలిసి డ్యాన్సులతో అదరగొట్టారు.


– ఫొటోలు: శివ మల్లాల



celebs trendz



ప్రదీప్తి



రన్ for ఫన్

Weekend

రన్‌ను ప్రారంభిస్తున్న ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్





హైటెక్స్‌లో శనివారం ఉదయం నిర్వహించిన '5కె ఫన్ రన్' ఉత్సాహంగా సాగింది. ఎయిర్‌టెల్ అండ్ హైదరాబాద్ రన్నర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రన్‌ను రాష్ట్ర ఐటీ సెక్రటరీ జయేష్ రంజన్ ప్రారంభించారు. ఇందులో భారీస్థాయిలో ఔత్సాహికులు పాల్గొన్నారు. జయేష్ రంజన్ మాట్లాడుతూ.. మారథాన్స్ ద్వారా సామాజిక కార్యక్రమాలకు రూ.70 లక్షల నిధులు సేకరించినట్టు చెప్పారు. నగరంలో నిర్వహించిన వివిధ మారథాన్స్‌లో 20 వేల మందికి పైగా పాల్గొన్నారని, ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన 3500 మంది పాల్గొనడం విశేషమన్నారు. ఈ రన్‌లో సాక్షి ఫైనాన్స్ అండ్ అడ్మిన్ డైరెక్టర్ వై.ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి, కార్పొరేట్ కమ్యూనికేషన్ డైరెక్టర్ రాణిరెడ్డి, ఐటీ ప్రెసిడెంట్ దివ్యారెడ్డి, సాక్షి సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. – మాదాపూర్



సాక్షి ఫైనాన్స్ అండ్ అడ్మిన్ డైరెక్టర్ వైఈపీ రెడ్డి, ఐటీ ప్రెసిడెంట్ దివ్యారెడ్డి





ఫన్ మాస్క్‌లతో యువత





ఫన్ రన్‌లో పాల్గొన్న సాక్షి సిబ్బంది






ఈ సిటీ

ట్రెండ్ సెట్టర్

'లేటెస్ట్ డిజైన్ల డ్రెస్‌లను ఎంచుకునేటప్పుడు సౌకర్యానికి పెద్ద పీట వేయాలనే మాటను నేనూ అంగీకరిస్తాను. అయితే పెళ్లి వేడుకల్లో కాస్త సౌకర్యాన్ని తగ్గించుకునైనా, వెరైటీ డిజైన్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి' అంటున్నారు ముంబయికి చెందిన ఫ్యాషన్ డిజైనర్ సుభిక డావ్డా. 'పాపా డోంట్ ప్రీచ్ బై సుభిక' పేరుతో లేబుల్ స్టార్ట్ చేసిన స్వల్ప కాలంలోనే టాప్ డిజైనర్ స్థాయికి ఎదిగిన ఈమె.. బంజారాహిల్స్‌లోని అనహితలో తన కలెక్షన్స్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా 'సాక్షి'తో ఆమె పంచుకున్న ముచ్చట్లు సుభిక మాటల్లోనే..

– సాక్షి, సిటీబ్యూరో



డిజైనర్ సుభిక

ఇప్పుడు అమ్మాయిలు చాలా ఇండివిడ్యువల్‌గా, అడ్వంచరస్‌గా ఉంటున్నారు. బయటకు ఎంత అందంగా కనపడుతున్నారో లోపల అంత శక్తివంతంగా మారుతున్నారు. ప్రతి అంశంలోనూ తమని తాము నిరూపించుకోవాలనుకుంటున్నారు. కెరీర్ డిజైన్ అయినా, డ్రెస్ డిజైనింగ్ అయినా ఇలాగే ఉంటున్నారు.

పెళ్లంటే.. వేడుకల పంట

పెళ్లిళ్లు గతంలో ఒక వేడుక మాత్రమే. ఇప్పుడు అలా కాదు.. కనీసం 5 నుంచి 7 వేడుకలకు వివాహం అనేది వేదికగా మారింది. ఒక్కో రోజు ఒక్కో డిఫరెంట్ లుక్‌లో కనపడాలని అమ్మాయిలు కోరుకుంటున్నారు. ఉదాహరణకు బ్రైడల్ షవర్ రోజున కాక్‌టైల్ డ్రెస్, మెహందీ రోజు జాకెట్స్, సంగీత్‌లో ధోతీ ప్యాంట్, రిసెప్షన్‌కు జాకెట్ గౌన్, పూల్ పార్టీకి క్రాక్ టాప్స్ లేదా మరో డ్రెస్.. ఇలా ఫ్యూజన్ ఔట్‌ఫిట్స్‌తో ప్రయోగాలకు వెరవకుండా మెరిసిపోతున్నారు.

వైవిధ్యం.. వినోదం..

పెళ్లి అనేది జీవితంలో ఒక అపూరూప సందర్భం. హ్యావ్ ఫన్ విత్ ఇట్. ధరించే డ్రెస్ విషయంలో వీలైనన్ని సాహసాలు చేయాలి.. పరవాలేదు. మీ కలలన్నీ సాకారం అయ్యే వెడ్డింగ్ డే రోజున వీలైనంత వైవిధ్యంగా కనిపించండి. ఎందుకంటే.. ఆ రోజు మీరే అందరికీ సెలబ్రిటీ.

ఫ్యాషన్‌లో మేటి

హైదరాబాద్‌కి రావడం ఇది రెండోసారి. నా కలెక్షన్లను ఇంతకు ముందు కూడా ఇక్కడ ప్రదర్శించాను. నా డిజైన్ల కోసం సిటీ నుంచి చాలా మంది క్లయింట్స్ ముంబయికి వస్తున్నారు. సమంత, పారుల్ యాదవ్ వంటి ఇక్కడి సెలబ్రిటీలకూ డిజైన్స్ ఇచ్చాను. ఈ సిటీ అమ్మాయిలు మంచి ఫ్యాషన్ ప్రియులు. వారు చాలా అప్ టు డేట్‌గా ఉంటారు.

మహా గణపతి.. యజ్ఞం

ఖైరతాబాద్: వినాయక చవితి వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లో ముందుగా గుర్తుకు వచ్చేది ఖైరతాబాద్ విగ్రహం ఏ రూపంలో ఉండబోతుంది.. ఎంత ఎత్తులో ఏర్పాటు చేస్తారన్న చర్చ మొదలవుతుంది. గత అరవై ఏళ్లుగా ఎంతో పేరు పొందిన ఈ మహాగణపతి.. ఈసారి 'శ్రీ చండీ కుమార అనంత మహాగణపతి'గా దర్శనమివ్వనున్నాడు. 57 అడుగుల వినాయకుడికి కుడివైపు ధ్యానముద్రలో ఉన్న మహాశివుడు, ఎడమ పక్క మహిషాసుర మర్ధిని కొలువుదీరనున్నారు. మూడు నెలలు సాగిన మహాగణపతి తయారీ యజ్ఞంలో విశేషాలు ఇవీ..

విగ్రహం తయారీ ఖర్చు రూ.65 లక్షలు

- షెడ్డు నిర్మాణ ఖర్చు: 4.5 లక్షలు (సర్వీ కర్రలు 24 టన్నులు, కార్పెంటర్లు 16 మంది)
- స్టీల్ 20 టన్నులు, వెల్డర్లు 18 మంది
- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ 34 టన్నులు
- బంక మట్టి (బాంబే క్లే) 600 బ్యాగులు
- కొబ్బరి నార 60 బెండళ్లు
- గన్నీ బ్యాగులు 1500 మీటర్లు
- రంగులు 90 లీటర్లు

సిబ్బంది సేవలు ఇలా..

చెన్నై నుంచి మూర్తి ఆధ్వర్యంలో 25 మంది క్లే ఆర్టిస్టులు, కోల్‌కత్తా నుంచి నోనీపాల్ ఆధ్వర్యంలో మరో 8 మంది, బిహార్, మహారాష్ట్ర నుంచి 15 మంది ఫినిషింగ్ టీం, హైదరాబాద్ నుంచి 25 మంది డిజైనింగ్ సపోర్ట్ టీం, పెయింటింగ్ పనులను కాకినాడకు చెందిన భీమేష్ ఆధ్వర్యంలో 25 మంది పూర్తిచేశారు.

45 ఏళ్లుగా ఆ ముగ్గురే..

ఖైరతాబాద్ మహాగణపతి డిజైన్ దగ్గర నుంచి మొదలు కొని నిమజ్జనం వరకు ప్రతి పనీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సింగరి సుదర్శన్, గొడుగు సందీప్, శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ కనుసన్నల్లోనే జరుగుతుంది. 45 ఏళ్లుగా మహాగణపతి ఉత్సవాల్లో వీరే కీలకపాత్ర పోషిస్తున్నారు.



సుదర్శన్, శిల్పి రాజేంద్రన్, సందీప్





చిత్రం..అద్భుతం

నీలాకాశంలో ఎగురుతున్న పక్షులు.. దేశ సంస్కృతీ సంప్రదాయాలను తెలిపే చిత్రాలు.. భిన్న మతాల పండుగలకు సంబంధించిన ఫొటోలు అబ్బురపరిచాయి. ప్రపంచ ఫొటోగ్రఫీ డే ను పురస్కరించుకుని మాసాబ్‌ట్యాంక్‌లోని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో శనివారం ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శన ఈనెల 22వరకు కొనసాగుతుంది. జేఎన్‌ఏఎఫ్‌ఏయూ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. కవితా దరియాణి రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. *– విజయనగర్ కాలనీ*











విదేశీ యువతుల సందడి



సికింద్రాబాద్: త్రీ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ముగిశాయి. పలువురు విదేశీ యువతులు వేడుకల్లో పాల్గొన్నారు. ప్రతినిధులు చెన్నయ్యగౌడ్, భాస్కర్ రావు, జీవీ కృష్ణ, అశ్విన్ కుమార్, వైవీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌ను సందర్శించిన యూపీ అధికారులు

చాదర్‌ఘాట్: ఆన్‌లైన్ ఇనామ్ పద్ధతి అమలు విధానాన్ని తెలుసుకునేందుకు ఉత్తర ప్రదేశ్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారుల బృందం శనివారం మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని సందర్శించింది. యూపీ మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు జితేందర్ ప్రతాప్‌సింగ్ మిర్చి కొనుగోలు ఇనామ్ ద్వారా ఎలా జరుపుతున్నారో ఎస్‌జీఎస్‌తో సమావేశమై సందేహాలు నివృత్తి చేసుకున్నారు. పలువురు యూపీ మార్కెటింగ్ విభాగం అధికారులు, హైదరాబాద్ మార్కెట్ అధికారులు వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాపై ఫిర్యాదులు

సాక్షి, సిటీబ్యూరో: వినియోదారుల ఫిర్యాదుల పరిష్కారానికి శనివారం జల మండలి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీట్ అండ్ డయల్ యువర్ ఎండీ కార్యక్రమానికి నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఎండీ దానకిషోర్ ఫిర్యాదులను స్వీకరించారు. పత్తర్‌ఘాట్, మణికొండ, గాంధీనగర్, విజయ్‌నగర్ కాలనీ, తదితర ప్రాంతాలకు చెందిన వినియోగదారులు అరకొర మంచినీటి సరఫరా, బిల్లింగ్‌లో తేడాలపై ఫిర్యాదులు చేశారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

గణేశ్ నవరాత్రులకు నిధులు కేటాయించాలి

కలెక్టరేట్: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన భాగ్యనగర్ గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ముఖ్యమంత్రి కేసీఆర్ సరైన రీతిలో సహకరించకపోవడం విచారకరమని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు అన్నారు. శనివారం సిద్ధంబర్‌బజార్‌లోని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అంతకు ముందు పూజా కార్యక్రమాల బుక్‌లెట్‌ను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవరెడ్డితో కలిసి విడుదల చేశారు. అనంతరం డాక్టర్ భగవంత్ రావు మాట్లాడుతూ... మైనార్టీ పండుగలకు కోట్ల రూపాయల నిధులు కేటాయించే ముఖ్యమంత్రి నవరాత్రి ఉత్సవాలకు నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. ఇతర వర్గాల పండుగలకు వారి మత పెద్దలతో చర్చించి మరీ కోట్ల రూపాయల నిధులు కేటాయించే సీఎం ఇప్పటి వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులతో చర్చలు జరపకపోవడం శోచనీయమన్నారు. కిందస్థాయి పోలీస్ అధికారులు గణేష్ మండప ఏర్పాట్లకు అనేక ఇబ్బందుకు గురి చేస్తున్నారన్నారు. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్, మీరాలం చెరువు, ఐడీఎల్ చెరువు తదితర అనేక చెరువుల్లో పూడికతీత పనులు కూడా చేపట్టలేదన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కరోడిమల్, రామరాజు, కోశాధికారి శ్రీకృష్ణమలాని, ముకరాజ్‌జోషి, వీహెచ్‌పీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సునీతా రాంమెహన్‌రెడ్డి, నగర అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్, కార్యదర్శి మహేందర్, శిశిధర్ తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమాల బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న గణేష్ ఉత్సవ సమితి నాయకులు

పెన్షన్.. ఉద్యోగి హక్కు

దోమలగూడ: కాంట్రిబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) నాయకులు పిలుపునిచ్చారు. దోమలగూడలోని యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం యూఎస్‌పీసీ నాయకులు పెన్షన్ విద్రోహదినం వాల్ పోస్టురును ఆవిష్కరించారు. పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పెన్షన్‌ను రద్దు చేశాయన్నారు. రాష్ట్రంలోని ఒక లక్షా 20 వేల మంది ఉపాధ్యాయ, ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రత ఆగమ్యగోచరంగా మార్చిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికీ నిర్ణయం తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలంటే రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా పోరాడాలన్నారు. సెప్టెంబరు 1న ఉపాధ్యాయులంతా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని, జిల్లా కేంద్రాలలో సామూహిక ధర్నాల్లో పాల్గొనాలని కోరారు. యూఎస్‌పీసీ నాయకులు ఎ నర్సిరెడ్డి, బి కొండల్‌రెడ్డి, ఎం రఘుశంకర్‌రెడ్డి, యు పోచయ్య, కె రమేష్, కె బిక్షపతి, చావ రవి, వి మనోహరరాజు, ఎంఎన్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూఎస్‌పీసీ నాయకులు

22న తుర్కపల్లిలో ‘ప్రజాభిప్రాయ సేకరణ’

కీసరటౌన్: కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడ్చల్ జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట్ మండలాలకు కాలువల ద్వారా నీరందించనున్నామని, ఇందుకు భూములను సేకరించేందుకు ఈ నెల 22న శామీర్‌పేట్ మండలం తుర్కపల్లిలోని బాలాజీగార్డెన్‌లో ఉదయం10 గంటలకు ‘ప్రజాభిప్రాయ సేకరణ’ జరుపనున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఈ అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా మేడ్చల్ జిల్లాకు సాగు నీరందుతుందని, కాలువల ద్వారా జిల్లాలోని అన్ని చెరువులను నింపనున్నట్లు జేసీ తెలిపారు. సమావేశంలో డీఆర్వో సురేందర్‌రావు, ఆర్డీవో హనుమంతరెడ్డి, నీటిపారుదల, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యతో భవిష్యత్తు



బహుమతులు ప్రదానం చేస్తున్న అకున్ సబర్వాల్

సనత్‌నగర్: విలువలతో కూడిన విద్య పిల్లల ఉజ్వల భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ పేర్కొన్నారు. బేగంపేట్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం జరిగిన ఇన్వెస్టిచర్ సెర్మనీ, అకాడమిక్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అకున్ సబర్వాల్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన 40 మందికి బంగారు పతకాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఒక మోడల్‌గా ఉండడంతో పాటు దేశానికి తలమానికంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇక్కడ విద్యార్థుల క్రమశిక్షణ చూస్తే నేషనల్ పోలీస్ అకాడమీలో ఉండే క్రమశిక్షణ గుర్తుకొస్తుందన్నారు. హెచ్‌పీఎస్ బోర్డు గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు గుస్తీనోరియా, ఫయాజ్‌ఖాన్, రిజిస్ట్రార్ కల్నల్ శర్మ, ప్రిన్సిపాల్ లతా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి

ఎల్‌బీనగర్: మహాత్మాజ్యోతిరావు పూలే విదేశీ పథకం కింద 2016–17విద్యాసంవత్సరానికి బీసీ విద్యార్థులకు రూ. 20లక్షలను వెంటనే నిధులు మంజూరు చేయాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి జోగురామన్నకు ఎల్‌బీనగర్ మాజీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్ వినితి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి బూటకపు మాటలు చెప్పి కల్లబొల్లి హామీలతో బీసీ విద్యార్థులపట్ల నిరంకుశ వైఖరి అలంభిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లిన విద్యార్థులకు ప్రకటించిన విధంగా రూ.20లక్షలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు సెమిస్టర్లు గడిచినా ఇప్పటి వరకు ఒక్క విద్యార్థికి కూడా నిధులు మంజూరు కాలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యేలు భిక్షపతియాదవ్, లక్ష్మారెడ్డి, చేవేళ్ల పార్లమెంటు ఇంచార్జి కార్తిక్‌రెడ్డి, ఎల్‌బీనగర్ నాయకులు సుమన్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితరలు ఉన్నారు.



మంత్రి జోగురామన్నకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.





మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
 1) గుర్రం 2) ఆవు
 3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
 1) విప్రవినోదులు
 2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
 4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
 1) తాడిపత్రి (అనంతపురం)
 2) ఒంటిమిట్ట (కడప)
 3) గూడూరు (నెల్లూరు)
 4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
 1) శతపథ బ్రాహ్మణం
 2) ఐతరేయ బ్రాహ్మణం
 3) ఛాందోగ్య ఉపనిషత్తు
 4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
 1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
 2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
 3) విరూపాక్షాలయం (హంపి)
 4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
 1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
 3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
 1) బాబర్ 2) హుమాయూన్
 3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
 1) అగ్ని 2) ఇంద్రుడు
 3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
 1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
 3) జియావుద్దీన్ బరౌని
 4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
 1) కోకిల 2) జింక
 3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
 1) ఆక్యుపంక్చర్
 2) అల్లోపతి 3) హోమియోపతి
 4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
 1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
 2) మాన్‌సింగ్ – మనకుతుబల
 3) మానస కవి – రాగతరంగిణి
 4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
 1) జహంగీర్, మెహరున్నీసా
 2) హుమాయూన్, హమీదాబేగం
 3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
 4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
 1) అవంతి 2) అంగ
 3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
 1) ఠుమ్రీ 2) యక్షగానం
 3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
 1) మథుర 2) వారణాసి
 3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
 1) కార్నేలియా సోరాబ్జీ
 2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
 4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
 1) నెల్లూరు
 2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
 4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
 1) సముద్రగుప్తుడు
 2) కౌటిల్యుడు 3) కాళిదాసు
 4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
 1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
 2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
 3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
 4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
 1) నర్మద 2) గోమతి
 3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
 1) హరియాణా
 2) రాజస్థాన్ 3) బిహార్
 4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
 1) అలెగ్జాండర్
 2) నియార్కస్ 3) ఏరియన్
 4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
 1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
 3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
 1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
 3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
 1) మొదటి బుక్కరాయలు
 2) శ్రీకృష్ణ దేవరాయలు
 3) రెండో దేవరాయలు
 4) సాళువ నరసింహరాయలు
27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
 1) జైపూర్ (రాజస్థాన్)
 2) పోచంపల్లి (తెలంగాణ)
 3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
 4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
 1) పుండరీకాక్షుడు
 2) యమునాచార్యులు
 3) రామమిత్రుడు 4) నాథముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
 1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
 2) షేక్ చినమౌలానా – నాదస్వరం
 3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
 4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
 1) ఫ్రెంచ్ 2) రష్యన్
 3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
 1) కూర్గ్ 2) ముల్తాన్
 3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
 1) బింబిసారుడు
 2) బిందుసారుడు 3) అజాత శత్రువు
 4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
 1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
 3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
 1) పుష్కర్ 2) జైపూర్
 3) జోధ్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
 1) చామరసు
 2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
 4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
 1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
 3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
 1) తిగావా – విష్ణు దేవాలయం
 2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
 3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
 4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
 1) వైద్యం 2) సంగీతం
 3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
 1) సుందరంగా రాయడం
 2) శాసనాల అధ్యయనం
 3) ప్రాచీన లిపి అధ్యయనం
 4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
 1) సూరత్ (గుజరాత్)
 2) భాగల్పూర్ (బిహార్)
 3) తంజావూరు (తమిళనాడు)
 4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
 1) అమృతాన్నిచ్చేది
 2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
 4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
 1) బింబిసారుడు
 2) మహా పద్మనందుడు
 3) చంద్రగుప్త మౌర్యుడు
 4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
 1) సంతూర్
 2) వయోలిన్ 3) షెహనాయ్
 4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
 1) కైకాల సత్యనారాయణ
 2) అమితాబ్ బచ్చన్
 3) రేలంగి వెంకట్రామయ్య
 4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
 1) బైశాఖి – పంజాబ్
 2) ఓనం – కేరళ
 3) దాండియారాస్ – గుజరాత్
 4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
 1) శ్రీనగర్ 2) బెంగళూరు
 3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
 1) కపిలుడు 2) బాదరాయణుడు
 3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
 1) సత్యం, శివం, సుందరం
 2) మీ జీవితం ఆనంద భరితం
 3) మీ సౌధం, ఆకాశంలో
 4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
 1) గులాబీ ఆకు
 2) వేప ఆకు 3) మామిడి ఆకు
 4) రావి ఆకు
50. అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
 1) గోమట్ 2) చరమ
 3) దద్రిక 4) అధివస
51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
 1) భరతనాట్యం
 2) కూచిపూడి 3) కథక్
 4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
 1) పూష 2) ఇంద్ర
 3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
 1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
 3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
 1) ఫ్రాన్సిస్ జేవియర్
 2) సెయింట్ థామస్
 3) ఇగ్నేషియస్ లయోలా
 4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
 1) సారానాథ్ స్తూపం
 2) దశావతార దేవాలయం
 3) పాటలీపుత్రం
 4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
 1) వశిష్ఠుడు 2) భరద్వాజ
 3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
 1) నెమలి 2) చిలుక
 3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
 1) వీణ 2) సరోద్
 3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
 1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
 2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
 3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
 4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
 1) చిదంబర స్టేడియం
 2) చిన్నస్వామి స్టేడియం
 3) వాంఖేడే స్టేడియం
 4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

హైదరాబాద్ | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March
b) March, April
c) April, May
d) January, February
e) None of these






9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
$156 + ? + 26 = 252$
$? = 70$ ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$
Ans: a

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
$8 \times 86 = ? + 181$
$688 = 181 + ?$
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. Required $\% = \frac{180 - 160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250
Ans: c


12. Req.$\% = \frac{350 - 100}{100} \times 100 = 250\%$
Ans: b

13. Req.$\% = \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
≅ 32% ***Ans: a***

14. Required average
$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$




No. of students who only like milk = 191 ***Ans: d***

17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236
Ans: c

21.


Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m.
Ans: c

మంత్రులను కాపాడేందుకే రూపన్‌వాలా కమిషన్



మాట్లాడుతున్న దండి వెంకట్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: సెంట్రల్ యూనివర్శిటి విద్యార్థి రోహిత్ వేముల మరణంపై కేంద్ర ప్రభుత్వం నియమించిన అశోక్ రూపన్‌వాలా కమిషన్ కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ, స్మృతి ఇరానీ, వీసీ అప్పారావులను కాపాడేందుకేనని తెలంగాణ వడ్డెర జేఏసీ కన్వీనర్ దండి వెంకట్ అన్నారు.శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రోహిత్ వేముల మరణంపై మంత్రులను రక్షించేందుకు కమిషన్ తప్పుడు నివేదిక ఇచ్చిందన్నారు. రోహిత్ వేముల దళితుడు కాదని పేర్కొనడం దారుణమన్నారు. వడ్డెర అయితే చంపుతారా? అని ప్రశ్నించారు. కర్నాటక తదితర రాష్ట్రాల్లో వడ్డెరలు ఎస్సీలనే విషయం కేంద్రం పట్టించుకోలేదన్నారు. తక్షణమే కమిషన్ రిపోర్టును రద్దు చేయాలని, పునర్విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంతయ్య, పల్లపు యాదయ్య, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నోటిఫికేషన్లు



మాట్లాడుతున్న కృష్ణయ్య

ముషీరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా రాష్ట్రంలో 1,12,536 ఉద్యోగాల భర్తీకి ఎలాంటి న్యాయ వివాదాలకు తావులేకుండా పక్కా ప్రణాళికతో నోటిఫికేషన్‌లు జారీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, టీడీపీ ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య అన్నారు. శుక్రవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో తెలంగాణ నిరుద్యోగ సంఘర్షణ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ప్రభుత్వం 49,570పోస్టుల భర్తీకోసం 29 నోటిఫికేషన్‌లు జారీ చేసినా కేవలం 15,791 పోస్టులు మాత్రమే భర్తీ చేశారన్నారు. మిగిలిన పోస్టుల భర్తీలో న్యాయవివాదాల కారణంగా జాప్యం జరుగుతోందన్నారు. ఇకపై జారీ చేసే నోటిఫికేషన్లలో ఎలాంటి చట్టపరమైన అవరోధాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. శాఖల వారిగా ఉద్యోగ ఖాళీలపై వివరాలు సేకరించి ప్రకటన ఇవ్వాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో సిబ్బంది లేక కుర్చీలు వెలవెలబోతున్నాయని, ఖాళీల వివరాలను తెలుసుకుని వాటిని కూడా భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో గుజ్జకృష్ణ, సత్యనారాయణ, నీల వెఉంకటేష్, చందర్, నాంలింగం, కృష్ణుడు, జి. కృష్ణయాదవ్, గుజ్జ రమేష్, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా మిషన్ భగీరథ

సాక్షి,మేడ్చల్ జిల్లా: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రూ.2 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.3 వేల కోట్లతో రహదారుల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పేరుపోయిన సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని చైర్‌పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి అన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలదరికి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. స్థానిక సంస్థలకు రావలసిన నిధులపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని, త్వరలో విడుదల కానున్నట్లు మేడ్చల్ ఎమ్మెల్యే మలిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. స్త్రీ నిధిలో సభ్యులుగా ఉన్నవారు, మహిళా బ్యాంకుల్లో సభ్యులుగా కొనసాగుతున్నారని, ఎదో ఒక బ్యాంకులో మాత్రమే కొనసాగాలని సూచించారు. జిల్లాలో 69 మంది రైతులకు పంట బీమా పథకం కింద త్వరలో చెల్లింపులు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి తెలిపారు. గ్రామ పంచాయతీల్లో శ్మశాన వాటికల ఏర్పాటు కోసం స్థలాలు కేటాయించినట్లు తెలిపారు .స్వచ్ఛ మిషన్‌లో భాగంగా గ్రామాల్లోని అన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించి ఓడీఎఫ్ జిల్లాగా మేడ్చల్‌ను ప్రకటించుకున్నామన్నారు. విద్యుత్తు బిల్లులు తగ్గించేందుకు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రైవేట్ రంగంలో కూలీలకు ఎక్కువ డబ్బులు వస్తున్నందున ఉపాధి హామీ పనులకు రావటం లేదన్నారు. బోడుప్పల్ చెరువు పూడికతీత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి మహేందర్ రెడ్డి,
చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ సునితా మహేందర్‌రెడ్డి, కలెక్టర్ ఎంవీరెడ్డి తదితరులు

నిధులపై గరం..గరం...
కాంగ్రెస్ సభ్యుల వాకౌట్

స్థానిక సంస్థలకు ప్రభుత్వం నుంచి రావలసిన టీడీ(ట్రాన్స్‌ఫర్ డ్యూటీ),సీవరేజ్, స్టాంపు డ్యూటీ తదితర నిధులు పెండింగ్‌లో ఉంచటంపై సభ్యులు అందోళన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. గత సమావేశంలో ఈ అంశంపై చర్చ జరగగా, త్వరలో ఈ నిధుల విడుదల విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారని, అయితే ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కానందునే సభను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సమస్యలను పరిష్కరించటంలో విద్యుత్తు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యా, వైద్య తదితర శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. సభ్యుల అరుపులు, ఆందోళన, నిరసనలు, వాకౌట్లు, వాగ్వాదాలతో సమావేశం గందరగోళంగా మారింది.

విద్యుత్ రంగ పరిరక్షణకు సంఘటిత ఉద్యమం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విద్యుత్ రంగాన్ని కాపాడుకునేందుకు సంఘటిత ఉద్యమాలు చేపట్టాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి పీఎన్ చౌదరి అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫెడరేషన్ 8వ జాతీయ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2003 విద్యుత్ చట్ట సవరణ ప్రతిపాదనలు ఆమోదం పొందితే విద్యుత్ రంగం రెండు ముక్కలుగా విడిపోతుందన్నారు. ఇది దేశ విద్యుత్ రంగానికి అత్యంత ప్రమాదకరమని, దీని వల్ల వినియోగదారులపై అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 97 శాతం గ్రామాలకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రకటనలు బూటకమని, పార్లమెంటరీ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో 30 కోట్ల ఇళ్లకు కరెంట్ లేదని ఆయన పేర్కొన్నారు. ఫెడరేషన్ తెలంగాణ కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 20 వేలకు పైగా కాంట్రాక్టు ఉద్యోగులను విలీనం చేసుకుందని, ఐతే దీనిని నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని స్టేను రద్దు చేయించాలన్నారు., బిల్ కలెక్టర్లను సైతం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హబీబ్, సుధాభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఎన్.చౌదరి

గోడ కూలి డ్రైవర్ మృతి


ఉప్పల్ : గోడ కూలి డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై అనంతచారి తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు ప్రాంతానికి చెందిన గోగూరి వెంకటేశ్వర్లు(35) స్వయంగా ట్రాక్టర్ నడుపుకునేవాడు. బీరప్పగడ్డలోని ఓ ఇంటిని కూల్చివేత పనులను కాంట్రాక్టు తీసుకున్న అతను శనివారం ఉదయం ట్రాక్టర్‌తో మట్టిని తరలిస్తుండగా ప్రమాదవశాత్తు గోడ కూలి అతడిపై పడింది. తీవ్రంగా గాయపడిన వెంకన్నను ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. వెంకన్న భార్య శివలక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నారాయణ దాసు వెంకటశేషమ్మ స్మారక
సాహితీ పురస్కారాల ప్రదానం




సాహితీ పురస్కార గ్రహీతలతో ప్రముఖ కవి డా.ఎన్. గోపి

వివేక్‌నగర్: పెద్దలను గౌరవించటం వారిని స్మరించుకోవటం భారతీయ సంప్రదాయమని, వారి పేరున సాహితీ వేత్తలకు పురస్కారాలను బహూకరించటం సంస్కారవంతమైన కార్యక్రమమని ఆచార్య డా.ఎన్. గోపి అన్నారు. ధర్మకేతనం సాహిత్యకళా పీఠం, శ్రీ త్యాగరాయ గానసభల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కళాలలిత కళావేదికలో స్మారక సాహితీ పురస్కారాల ప్రదానం జరిగింది. సభకు ముఖ్య అతిథిగా ఎన్.గోపి హాజరై పురస్కారాలు ప్రోత్సాహాన్నిస్తాయన్నారు. బ్రహ్మశ్రీ నారాయణదాసు శ్రీరామాచార్యులు సాహితీ పురస్కారాన్ని ప్రముఖ కవి పండితులు డా.కపిలవాయి లింగమూర్తికి, నారాయణ దాసు వెంకట శేషమ్మ స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ రచయిత్రి అన్నంగి వెంకట శేషలక్ష్మికి బహూకరించి ఘనంగా సత్కరించారు. సుధామ, కళా జనార్ధనమూర్తి, బైసా దేవదాసు, కవి రచయిత ఎన్వీ.రఘువీర్ ప్రతాప్ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.



కారుమబ్బులు కమ్ముకున్న వేళ..

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో సిటీలో శనివారం చిరుజల్లులు కురిశాయి. ఆకాశం మేఘావృతమై కారుమబ్బులు కమ్ముకున్నాయి. కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఈ చిత్రాలు 'సాక్షి' కెమెరాకు చిక్కాయి.
– కుత్బుల్లాపూర్



నేడు సాక్షర భారత్ సెంటర్‌లో పరీక్షలు

కీసర: సాక్షర భారత్ సెంటర్‌లో కోర్సు పూర్తి చేసుకున్న వారికి ఈనెల 20న పరీక్షలు నిర్వహిస్తున్నామని సాక్షర భారత్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి వెంకట రమణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదివారం ఉదయం 10 గంటలకు పరీక్షలు ప్రారంభమవుతుందన్నారు. కీసర మండలంలోని 12 సెంటర్లు ఉన్నాయని ప్రతి సెంటర్‌లో 20 మందికి ఎన్ఐఓఎస్ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలోఎంపీపీ సుజాత, ఎంపీడీఓ విజయ్‌కుమార్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



తిను బండారాలను కొనుగోలు చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఘట్‌కేసర్ టౌన్: పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పానీపూరీ, స్వీట్ కార్న్, పల్లిపట్టీ, పావ్‌బాజీ తదితర తిను బండారాలను స్టాళ్లలో పెట్టి విక్రయించారు. ఈ సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

చీర్యాల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: ఆర్‌డీఓ



స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

కీసర: చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారిని శనివారం కీసర ఆర్‌డీఓ హనుమంతరెడ్డి దర్శించారుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

సమస్యలు పరిష్కరించండి

సాక్షి, మేడ్చల్ జిల్లా:

జెడ్పీ సమావేశంలో మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు సభ్యులు సమస్యలను అధికారులకు వివరించారు. శామీర్‌పేట్ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ మట్లాడుతూ... జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో రూ.5 భోజన పథకాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. శామీర్‌పేట్-హాకీంపేట్ రోడ్డు వెడల్పు పనులు త్వరలో చేపట్టాలన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఘట్‌కేసర్ జెడ్పీటీసీ సభ్యుడు మంద సంజీవరెడ్డి మట్లాడుతూ.. జిల్లాలో జనాభా ఎక్కువగా ఉన్నందున జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ మట్లాడుతూ..ఘట్‌కేసర్ గురుకుల పాఠశాలలో విద్యా వాలంటరీలను నియమించాలన్నారు. బోడుప్పల్ చెరువు పూడికతీత పనులు చేపట్టాలని కోరారు. సభలో మేడ్చల్ జెడ్పీటీసీ సభ్యురాలు శైలజ మట్లాడుతూ... స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో మౌలిక వసతులు కల్పించి, ప్రాథమిక పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. శ్రీరంగవరం పీహెచ్‌సీలో ఎఎన్ఎంలను నియమించాలన్నారు. కీసర జెడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి మట్లాడుతూ... రాంపల్లి, యానంపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డులో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నాగారం, లక్ష్మీనగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ ఎంపీపీ కవిత మట్లాడుతూ... కొంపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదు

మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వర శర్మ



రాంపల్లి పాత చెరువును పరిశీలిస్తున్న డీసీపీ, అధికారులు

కీసర: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మల్కాజ్‌గిరి డివిజన్ పరిధిలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని మల్కాజ్‌గిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ అన్నారు. వినాయక నిమజ్జనం జరిగే మండలంలోని రాంపల్లి పాత చెరువును శనివారం అధికారులతో కలిసి సందర్శించారు. చెరువు వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు నిమజ్జనం అయ్యేంత వరకు 24 గంటల పాటు పోలీసు సిబ్బంది ఏర్పాటు చేస్తామన్నారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునే వారు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రఫీక్, సీఐ సురేందర్‌గౌడ్, ఎస్సైలు రాములు, రవీందర్, ఆయాశాఖల అధికారులు, సర్పంచ్ మునిగంటి జ్యోతిసురేష్, ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి, నేతలు మునిగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

ఘట్‌కేసర్: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండపాల నిర్వాహకులకు సీఐ ప్రకాష్ సూచించారు. మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైలు చంద్రశేఖర్, శోభన్‌బాబు, శేఖర్, సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ముస్లిం, క్రిస్టియన్ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా ఘట్‌కేసర్ ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువును శనివారం ఆయన పరిశీలించారు.

ఫైర్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది

మేడ్చల్ రూరల్: మండలంలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ఎస్ఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఫైర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను శామీర్‌పేట్ ఫైర్ అధికారి కృష్ణారెడ్డి విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా మాక్‌డ్రిల్ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గిరిబాబు, ప్రిన్సిపల్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ తదితరులు

కీసర: ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను ఆదుకునేందుకు రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమని చీర్యాల గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో వారు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఇందులో 600 పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, పద్మశ్రీ, వార్డు సభ్యులు మల్లారెడ్డి, రూమ్ టూ రీడ్ సంస్థ కీసర ఇంచార్జ్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకోం



కార్మిక నాయకులతో సమావేశమైన నాగరాజు

జీడిమెట్ల: జీఎస్‌టీ సాకుతో పరిశ్రమల యజమానులు కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునే సమస్యే లేదని టీఆర్‌ఎస్‌కేవీ నేత చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని వివిధ కంపెనీల ప్రధాన కార్యదర్శులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా పరిశ్రమల్లో వేతన ఒప్పంద విషయం లో యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరుపై చర్చిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అగ్రిమెంట్ విషయంలో యాజమాన్యాలు సహకరించాలని, ఉత్పత్తుల పేరుతో కట్టే జీఎస్‌టీ విషయంలో పారదర్శకత ఉం డాలని సూచించారు. కొన్ని కంపెనీలు జీఎస్‌టీ సాకుతో వేతన ఒప్పంద అగ్రిమెంట్‌ను చేయకుండా కాలయాపన చేస్తున్నారని, అలా వ్యవహరించే కంపెనీల ముందు కార్మికులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ కంపెనీల యూనియన్ నేతలతో పాటు టీఆర్‌ఎస్ నేతలు నర్సింహారెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు ఉన్నారు.

సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలపై విద్యార్థులకు శిక్షణ



ఘట్‌కేసర్: మండలంలోని కొండాపూర్ విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మార్కెట్ షేర్ న్యూస్టార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బిగ్‌డాటా, హడూప్ టెక్నాలజీలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్ రావు, సీఎస్‌సీ హెచ్‌ఓడీ ఇంద్రానీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళపై దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఘట్‌కేసర్: మహిళపై దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని అన్నోజిగూడకు చెందిన స్వర్ణ ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు చీటి డబ్బుల కోసం అదే గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి వచ్చి గొడవ పడి ఆమెపై దాడి దిగాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనారోగ్యంతో టీఆర్ఎస్ నాయకుడు అరుణ్ మృతి

మేడ్చల్: మేడ్చల్ పట్టణానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు అరుణ్‌యాదవ్(35) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అరుణ్ యాదవ్ మృతి పార్టీకి తీరని లోటని వారు అన్నారు.

ఎఫ్షియం మెటల్ ప్రిపరేషన్‌పై విద్యార్థులకు అవగాహన

ఘట్‌కేసర్: మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ విద్యా సంస్థల్లో సీమ్యాట్ ఆధ్వర్యంలో శనివారం శాస్త్రవేత్త అరవిందోచే సెమినార్ నిర్వహించారు. ఎఫ్షియం మెటల్ ప్రిపరేషన్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ హెచ్‌ఓడీ వెంకట్‌రెడ్డి, కన్వీనర్లు ప్రసాద్, చైతన్య కృష్ణచౌదరి, మహేష్‌బాబు, ప్రవీణ్, అక్షయ్, చంద్రశేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

పందులను పట్టణానికి దూరంగా తరలించాలి

మేడ్చల్:

పట్టణంలోని పందుల పెంపకం దారులతో మేడ్చల్ నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు. నిత్యం ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పందులను 15 రోజుల్లో పట్టణం నుంచి దూరంగా తరలించాలని వారికి సూచించారు. తరలించకపోతే ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉప్పల్ ఎమ్మెల్యేపై డీసీకి ఫిర్యాదు



డీసీకి ఫిర్యాదు చేస్తున్న టీఆర్ఎస్ కార్యకర్తలు

ఉప్పల్ : స్థానిక ఎమ్మెల్యే ప్రభాకర్ రామంతాపూర్ నెహ్రూనగర్‌లో సర్వీస్ రోడ్డును అక్రమించి తన కార్యాలయాన్ని నిర్మించుకోవడాన్ని వ్యతిరేకిస్తూ టీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డా.యాదగిరిరావుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. మార్చి 29న దీనిపై జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్ధన్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అక్రమ నిర్మాణంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్డును అక్రమించిన ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో జహంగీర్‌గౌడ్, వేముల సంతోష్‌రెడ్డి, కళ్యాణ్‌సాయి, సుదాకర్, జాన్, భాస్కర్, నవీన్, శివ, అదిల్‌పాషా, సంతోష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తండ్రి మందలించాడని..

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

నాచారం: తండ్రి మందలించాడని మనస్థాపంతత్యో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై సురేందర్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్లాపూర్ ఎన్‌టీఆర్ నగర్ కాలనీకి చెందిన దీరావత్ జమ్యానాయక్ కుమారుడు గణేష్(21) అవారాగా తిరిగేవాడు. శనివారం సాయంత్రం జమ్యానాయక్ ఖాళీగా కూర్చోకుండా ఏదైనా పని చూసుకోవాలని కుమారుడిని మందలించాడు. దీంతో మనస్థాపం చెందిన గణేష్ ఇంట్లోకి వెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు నాచారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బయటికి వెళ్లి వచ్చేలోగా..

- ఇల్లు లూటీ!
- రూ.21లక్షల విలువైన బంగారు ఆభరణాల చోరీ

అల్వాల్: ఇంటి యజమానులు బయటికి వెళ్లి వచ్చేలోగా ఇంట్లో దొంగలు పడి లూటీ చేసిన సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. సీఐ శ్రీకాంత్‌గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...స్థానిక సిటిజన్ కాలనీకి చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి నాగేశ్వర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం మధ్యాహ్నం ఇంటికి తాళంవేసి బయటికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగివచ్చేసరికి తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా గుర్తుతెలియని వ్యకుత్లు బీరువా పగులకొట్టి అందులోని 72 తులాల బంగారు ఆభరణాలు, రూ.30వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాలిందా.. పేలిందా..?

- భారీ పేలుడు
- యువకుడి అనుమానాస్పద మృతి
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీ మహేష్ భగవత్, క్లూస్ టీం
- ఉగ్రవాద కోణంలో దర్యాప్తు



మృతుడు పురుషోత్తం(ఫైల్)



సంఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న సీపీ మహేష్ భగవత్

హయత్‌నగర్: కాలిన గాయాలతో ఓ వ్యక్తి మృతి చెందగా మృతుడు కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నాడా.? లేక పేలుడు పదార్ధాలు తయారు చేస్తుండగా విస్ఫోటనం సంభవించిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతుండవచ్చునే అనుమానంతో రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ డీఐజీ రాజేష్ కుమార్ సంఘటనాస్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించారు. స్థానికంగా సంచలనం సృష్టించిన ఈ సంఘటన శనివారం హయత్‌నగర్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... తొర్రూర్‌కు చెందిన తిప్పగళ్ల పరుశురాం(26) ఉదయం ఇంట్లో ఒక్కడే ఉండగా పేలుడు సంభవించింది. దీంతో ఆందోళనకు గురైన స్థానికులు అక్కడికి చేరుకోగా కాలినగాయాలతో తీవ్రంగా గాయపడిన పరశురాం కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. దీంతో వారు 108కు సమాచారం అందించారు. అంబులెన్స్ అక్కడికి చేరుకునేలోగా అతను మృతి చెందాడు. కొంత కాలంగా భార్యా,భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నందున పరుశురాం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు భావించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అయితే సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. భారీగా పేలుడు సంభవించడంతో ఇంటిపై కప్పు ఎగిరిపోయింది, గోడల పగుళ్లు ఏర్పడ్డాయి. జిలిటెన్ స్టిక్స్ లాంటి వస్తువులు పేలి ఉండవచ్చుననే అనుమానంతో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లను పిలిపించి ఆధారాలు సేకరించారు. రాచకొండ కమిషనర్ మహేష్ భగవత్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ డీఐజీ రాజేష్ కుమార్, జాయింట్ సీపి తరుణ్ జోషి, డీసీపి వెంకటేశ్వరావు సంఘటనా స్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించి స్థానికులను విచారించారు.

ఉగ్రవాద కోణంలో అనుమానాలు

మృతుడు పరుశురాం ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అతడి ఇంట్లో మత గ్రంధాలు లభ్యం కావడం, భారీ పేలుడు, పోలీసు ఉన్నతాధికారులతో పాటు కౌంటర్ ఇంటెలిజెన్స్ సిబ్బంది సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించడంతో అనుమానాలు బలపడుతున్నాయి. మృతుడు 2012లో మొహదీపట్నం ప్రాంతంలోని భీం ఇంటర్నెట్‌లో పనిచేస్తున్న సమయంలో ఉగ్రవాద చర్యలకు పాల్పడే వారితో పరిచయాలు దేర్పడినట్లు సమాచారం. గతంలో కుటుంబానికి దూరంగా ఉన్న అతను పేరును కళ్యాణ్ పాషాగా మార్చుకున్నట్లు సమాచారం. ప్రెషర్ కుక్కర్‌కు కిరోసిన్‌తో అనుసంధానిస్తూ ప్రయోగం చేస్తుండగా పేలుడు జరిగి ఉండవచ్చునని వాదనలు వినిపిస్తున్నాయి.

దర్యాప్తులో తేలుతుంది

ఎల్‌బినగర్ డీసీపీ వెంకటేశ్వరావు మాట్లాడుతూ సంఘటనా స్థలంలో ఎలాంటి పేలుడు పదార్ధాలు దొరకలేదని, మృతుని ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని పొగను పీల్చడం వల్ల ఊపిరాడక మృతి చెంది ఉండవచ్చునని తెలిపారు. మృతుని బ్లడ్ షాంపుల్స్, సంఘటనా స్థలంలో మట్టి నమూనాలను సేకరించినట్లు తెలిపారు. దర్యాప్తులో వాస్తవాలు వెల్లడవుతాయని ఆయన పేర్కొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ ముసుగులో అక్రమ దందా

గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్న డీసీఎం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ భుజంగరావు



స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

భాగ్యనగర్‌కాలనీ : అక్రమంగా గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్న డీసీఎంను పట్టుకుని భారీగా గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ భుజంగరావు వివరాలు వెల్లడించారు. శుక్రవారం రాత్రి కావేరి కార్గో ట్రాన్స్‌పోర్టుకు చెందిన డీసీఎంలో గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా 38 బ్యాగుల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ట్రాన్స్‌పోర్టు సూపర్‌వైజర్ కమ్మెర శ్రీరామ్ కుమార్‌ను అదుపులో తీసుకొని విచారించగా కోఠి నుంచి కూకట్‌పల్లికి తీసుకువచ్చి అక్కడి నుంచి విశాఖపట్నం, భీమవరం, రాజమండ్రికి తరలిస్తున్నట్లు తెలిపారన్నారు. కార్గో ట్రాన్స్‌పోర్ట్ యజమాని పెంచల నాయుడు, మేనేజర్ గద్దె నరేందర్, జగన్, అప్పారావు, డీసీఎం యజమాని, డ్రైవర్లు పరారీలో ఉన్నట్లు తెలిపారు.కావేరి కార్గో ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు మరిన్ని అక్రమ దందాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో సీఐ ప్రసన్నకుమార్, ఎస్సై గోపీనాథ్, సురేష్, కానిస్టేబుళ్లు ముజఫరుద్దీన్, శ్రీమన్నారాయణ, తిరుమలరావులు పాల్గొన్నారు.

విద్యార్థి కిడ్నాప్

రూ.10 లక్షలు డిమాండ్ చేసిన కిడ్నాపర్లు

ఛేదించిన పోలీసులు, బాలుడు క్షేమం



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాసరావు

మేడ్చల్: స్థానిక ప్రైవేటు పాఠశాలలో 8 వ తరగతి చదవుతున్న విద్యార్థి అపహరణకు గురైన సంఘటన శనివారం మేడ్చల్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది.పేట్ బషీరాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి,. స్థానిక అర్చన ఎన్‌క్లేవ్‌లో ఉంటున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన గిరిబాబు కుమారుడు మణిందర్(14) స్థానిక నాగార్జున హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం అతను సైకిల్ పై స్కూల్‌కు వెళుతుండగా దారిలో ఉన్న వాగు సమీపంలో కారులో వచ్చిన దుండగులు మణిందర్‌ను మాటల్లో పెట్టి కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. అతనంతరం గిరిబాబు ఫోన్ చేసి మీ కుమారుడిని కిడ్నాప్ చేశామని రూ.10 లక్షలు సిద్ధం చేసుకోవాలని లేని పక్షంలో అతడికి అపాయం తప్పదని హెచ్చరించారు. దీంతో భయాందోళనకు గురైన గిరిబాబు మేడ్చల్ పోలీసులను ఆశ్రయించాడు. సీఐ వెంకట్‌రెడ్డి ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో ఏసీపీ శ్రీనివాసరావు హుటాహుటిన మేడ్చల్ పీఎస్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అయితే పూడూర్ గ్రామ పరిధిలోని ఓ పాత క్రషర్‌లో కిడ్నాపర్లు మణిధర్‌ను బంధించారు. వారి నుంచి తప్పించుకున్న మణిధర్ పరుగెత్తుకు వస్తుండగా గుర్తించిన గ్రామస్తులు అతడిని చేరదీసి మేడ్చల్‌కు తీసుకువచ్చారు. కిడ్నాపర్ల ఆచూకీ కనుగొనేందుకు దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఏసీపీ తెలిపారు. మణిధర్ తండ్రి గిరిబాబు ఇటీవల దుబాయ్ నుండి తిరిగి వచ్చి శామీర్‌పేట్‌లో సిమెంట్ స్టీల్స్ షాపు నిర్వహిస్తున్నాడు. తెలిసివారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

బాలుడి ఆచూకీ లభ్యం


- క్రికెట్‌పై మోజుతో ఇంటినుంచి పరారీ..
- బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన ముంబయ్ పోలీసులు



సాయిసుజన్ (ఫైల్

కుషాయిగూడ: క్రికెట్‌పై మోజుతో ఇంట్లో నుంచి పారిపోయిన బాలుడి ఆచూకీ లభ్యమైంది. తల్లిదండ్రులు ఊహించిన విధంగానే ముంబయ్‌కి చేరుకున్న అతడిని స్థానిక పోలీసుల సమాచారంతో ముంబయ్ పోలీసులు గుర్తించారు. తల్లిదండ్రులను పిలిపించి బాలుడిని వారికి అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హెచ్‌బీకాలనీకి చెందిన కృష్ణారావు, రేఖ దంపతుల కుమారుడు సాయిసుజన్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. క్రికెట్‌పై అభిమానం పెంచుకున్న సాయిసుజన్ తన పేరును సుజన్ తెండూల్కర్‌గా మార్చుకున్నాడు. క్రికెట్ పట్ల అతడి ఆసక్తి గమనించిన తల్లి దండ్రులు ఉప్పల్ స్టేడియంలో కోచింగ్ ఇప్పిస్తున్నారు. అయిన మోజు తీరని సుజన్ ముంబయ్‌లో ఉచిత శిక్షణ కేంద్రాల్లో మెరుగైన శిక్షణ ఇస్తారని తరచూ తల్లిదండ్రులతో చెప్పేవాడు. ఈ క్రమంలో గత జూన్ –11న కటింగ్ చేయించుకునేందుకు బయటికి వెళ్లిన అతను నేరుగా ముంబయ్ చేరుకున్నాడు. అక్కడ ధోభీతలాబ్ ప్రాంతంలోని మినరల్ వాటర్ షెడ్‌లో పని చేస్తూ సాయంత్రం వేళల్లో క్రికెట్ కోచింగ్ తీసుకునేవాడు. అప్పటికే పలుమార్లు తల్లిదండ్రులతో సుజన్ ముంబయ్ ప్రస్తావన చేయడంతో అక్కడికే వెళ్లి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తు కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముంబయిలోని తెలుగు సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు జగన్‌బాబును సంప్రదించారు. అతని సహకారంతో ముంబయ్ పోలీసులను ఆశ్రయించారు. సాయిసుజన్ పోస్టర్లు వేయించారు. ఈ క్రమంలో సుజన్ పనిచేసే వాటర్ సప్లై ట్రక్కు డ్రైవర్ అతడి ఫోటోను గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు అక్కడకు వెళ్లి సుజన్‌ను అదుపులోకి తీసుకొని శనివారం తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రస్తుతం మహరాష్ట్రలో పోలీస్ అధికారిగా ఉన్న రాష్ట్ర మాజీ సిబీఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణను కలవగా అతను సుజన్‌కు కౌన్సెలింగ్ చేసినట్లు తెలిపారు. సుజన్ తండ్రి కృష్ణారావును ఫోన్‌లో సంప్రదించగా రెండు రోజులు పూణేలోని బంధువుల ఇంట్లో ఉండి సోమవారం నగరానికి రానున్నట్లు తెలిపారు.

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.


నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞలు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జూ



పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

మీకు తెలుసా?

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

అంకెలు కలపండి.. రంగులు వేయండి



బుల్లితెర

సాక్షి TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

GEMINI

07.00 సకల సిద్ధి
07.30 కితకితలు (సినిమా)
10.20 నరసింహా (సినిమా)
14.10 కరెంట్ తీగ (సినిమా)
16.50 రేసుగుర్రం (సినిమా)
20.30 నం.1 యారీ విత్ రానా
22.30 శ్రీ ఆంజనేయం (సినిమా)

maa

07.00 విహారి
08.00 రాశిఫలాలు
09.00 24 (సినిమా)
12.00 జనతా గ్యారేజ్ (సినిమా)
15.00 సర్దార్ గబ్బర్‌సింగ్ (సినిమా)
18.00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ ఈవెంట్
21.00 బిగ్ బాస్

Z తెలుగు

07.30 శ్రీకరం శుభకరం
08.00 డా॥ సుభాష్ చంద్ర షో
09.00 పూజ (సినిమా)
12.00 శ్రావణ మాసం ఈవెంట్
15.00 పండగ చేస్కో (సినిమా)
18.00 విన్నర్ (సినిమా)
21.00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (సీజన్ 3)
22.00 పెళ్లి పుస్తకం
22.30 పోలీస్ డైరీ

భక్తి TV

06.00 శ్రీ గణేశ సహస్రం
06.30 శ్రీ లక్ష్మీ సహస్రం
07.00 అర్చన
07.30 మంత్రపుష్పం
08.00 పుణ్యక్షేత్రం
08.30 వారఫలం
09.30 ధర్మక్షేత్రం
11.00 ధర్మసందేహాలు
11.30 వేదం జీవననాదం
17.30 శ్రీ గణేశ సహస్రం
18.00 శ్రీ లక్ష్మీ సహస్రం
19.00 భక్తి విశేషాలు
19.30 వేదం జీవననాదం
20.00 వారఫలం
21.00 ధర్మక్షేత్రం
22.00 ధర్మసందేహాలు
22.30 భక్తి విశేషాలు

STAR SPORTS 1

18.00 ట్రై నేషన్ ఫుట్‌బాల్ సిరీస్ 2017 హైలైట్స్: ఇండియా వర్సెస్ మారిషస్
19.10 తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2017 లైవ్
22.30 ఆస్ట్రేలియా టూరాఫ్ ఇండియా 2013 హైలైట్స్: 2వ వన్డే

STAR SPORTS 2

19.30 ప్రో కబడ్డీ లీగ్ 2017:ప్రీ షో లైవ్
19.50 ప్రో కబడ్డీ లీగ్ 2017: లైవ్ పాట్నా పైరేట్స్ వర్సెస్ పుణేరి పల్టాన్
20.50 ప్రో కబడ్డీ లీగ్ 2017: లింక్ షో లైవ్
21.00 ప్రో కబడ్డీ లీగ్ 2017: లైవ్ యు.పి.యోధ వర్సెస్ జైపూర్ పింక్ ప్యాంథర్స్
22.00 ప్రో కబడ్డీ లీగ్ 2017: పోస్ట్ షో లైవ్

SONY SIX

06.30 కరిబియన్ ప్రీమియర్ లీగ్ 2017: సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ ప్యాట్రియాట్స్ వర్సెస్ సెయింట్ లూసియా స్టార్స్ లైవ్
13.30 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్: ప్రీ షో లైవ్
14.30 ఇండియా టూర్ ఆఫ్ శ్రీలంక 2017: 1వ వన్డే లైవ్
22.00 ఎక్స్‌ట్రా ఇన్నింగ్స్:పోస్ట్ షో లైవ్

TEN 1

12.00 సిరీ ఏ–టిమ్ 2017/18: లైవ్ హెల్లాస్ వెరోనా వర్సెస్ నపోలీ
21.00 ఫుట్‌బాల్ ఎక్స్‌ట్రా లైవ్
21.30 సిరీ ఏ–టిమ్ 2017/18: లైవ్ అట్లాంటా వర్సెస్ రోమా
23.30 యూఈఎఫ్ఏ ఛాంపియన్స్ లీగ్ 2017/18 హైలైట్స్: డే 1



స్టార్ స్పోర్ట్స్ 2
రా.07.50: ప్రో కబడ్డీ లీగ్ 2017: పాట్నా పైరేట్స్ × పుణేరి పల్టాన్ లైవ్




సోనీ సిక్స్
మ.02.30: ఇండియా టూర్ ఆఫ్ శ్రీలంక 2017: 1వ వన్డే లైవ్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఆనందో బ్రహ్మ: అంబ (మెహదీ పట్నం) 11.30, 2.30, 6.30, 9.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.11.00, సా.4.50, రా.7.50; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.50, సా.4.50; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) సా.4.40, రా.10.40; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.11.00, మ.1.50, రా.7.40; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.15, సా.4.45, రా.10.15; సినీపొలిస్ (కూకట్‌పల్లి) ఉ.11.40, మ.2.15, రా.7.50; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.00, మ.2.20, రా.7.55, 10.45; సినీపొలిస్ (అత్తాపూర్) ఉ.11.10, మ.2.00, రా.7.35; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.50, సా.4.00, రా.7.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.35, మ.2.20, రా.7.35, 10.20; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.50, రా.7.45, 11.00; దేవి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.15, మ.2.30, రా.9.30; గోకుల్ (ఎర్రగడ్డ) 11.30, 2.30, 6.30, 9.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.40, మ.2.20, రా.7.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.40, రా.7.20, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.20, సా.5.25, రా.9.50; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.10, మ.1.50, సా.5.00, రా.7.35, 10.50; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) మ.1.00, 3.30, రా.8.15, 10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.15, రా.7.40; సెన్సేషన్ సన్‌షైన్ (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.00, మ.2.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.15, రా.9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.30; స్వప్న (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.00; శివపార్వతి (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; వెంకటాద్రి (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.15, మ.2.15, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.50, సా.4.30, రా.7.10; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) ఉ.11.30, సా.6.30, రా.9.30;



ఫిదా: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.45, రా.7.45; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) రా.7.39; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) రా.7.39; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.2.00, రా.7.30; సినీపొలిస్ (అత్తాపూర్) రా.7.35; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) సా.4.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.05, రా.7.30; సినీపొలిస్ (కూకట్‌పల్లి) సా.4.50; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) సా.4.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, రా.7.25; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.25, రా.7.25; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.20; జ్యోతి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మీకళ (మూసాపేట్) ఉ.11.30, మ.2.45, సా.6.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.40; మెగా (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.11.30, సా.5.00, రా.8.15; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) మ.1.45, రా.7.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, రా.7.45, 10.30; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, రా.7.15; శ్రీసాయిరాం (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; సుదర్శన్ (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.15, 5.45, 9.15; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.6.00; సుష్మ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీలక్ష్మి (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.15, రా.9.15; విశ్వనాథ్ (కూకట్‌పల్లి) 11.45, 2.45, 6.45, 9.45; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) మ.2.15, రా.9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, రా.10.00; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.30;



లై: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.40, రా.7.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) మ.1.40, రా.7.20; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.20, సా.5.00; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.50, సా.4.30, రా.10.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) మ.2.00, సా.4.40, రా.7.30; భ్రమరాంబ (కూకట్‌పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.25, సా.4.15, రా.10.15; సినీపొలిస్ (కూకట్‌పల్లి) మ.1.55, రా.7.30; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.10, సా.5.00, రా.10.55; సినీపొలిస్ (అత్తాపూర్) మ.1.55, రా.7.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.05, మ.2.10, రా.7.45; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.25, సా.4.25; ఐనాక్స్ (బంజారాహిల్స్) సా.4.25, రా.10.25; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.30, రా.10.30; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) సా.4.40, రా.10.40; జ్యోతి (ఐడీఏ బొల్లారం) 11.00, 2.00, 6.00, 9.00; జగదాంబ (ఘట్‌కేసర్) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ సినిమా (నాగారం) 11.00, 2.00, 6.00, 9.00; కృష్ణ (అలియాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.15, 2.45, 6.15, 9.45; కుకుంద్ 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.45, సా.5.15; రాఘవేంద్ర (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.12.00, సా.4.10; పి.వి.ఆర్. ఫోరమ్ మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.35, మ.1.15, రా.7.25, 10.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ మ.1.45, రా.8.15; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, మ.2.15, సా.6.00; శ్రీలత (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీదేవి (చిలకలగూడ) 11.30, 2.30, 6.30, 9.30; శ్రీలక్ష్మి కళామందిర్ (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; సెలెక్ట్ (మచ్చబొల్లారం) 12.00, 3.00, 7.00, 10.00; శ్రీనివాస (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) మ.2.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.30, రా.9.30; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) ఉ.11.15, సా.6.15; టివోలీ ఎక్స్‌ట్రీమ్ మ.2.00, సా.4.50, రా.7.40; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.15, రా.9.45; విమల్ (బాలానగర్) 11.00, 2.00, 6.00, 9.00;



నేనే రాజు నేనే మంత్రి: ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, రా.7.30, 10.30; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.40, సా.4.20, రా.7.40, 10.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.30, మ.1.30, సా.4.40, రా.7.20, 10.20; ఆరాధన (తార్నాక) 11.00, 2.00, 6.00, 9.00; అర్జున్ (కూకట్‌పల్లి) 11.30, 2.30, 6.30, 9.30; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, సా.4.30, రా.7.30, 10.00; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) ఉ.10.10, సా.4.00, రా.7.10, 10.20; సినీపొలిస్ (కూకట్‌పల్లి) ఉ.11.10, మ.1.50, సా.4.30, రా.7.15, 10.20; సినీపొలిస్ (అత్తాపూర్) ఉ.10.00, మ.1.05, సా.4.10, రా.7.15, 10.20; సినీపొలిస్ (మల్కాజ్‌గిరి) ఉ.10.10, మ.1.15, సా.4.20, రా.7.25, 10.30; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.20, మ.1.30, సా.4.40, రా.7.50, 11.00; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.10.30, మ.1.30, రా.7.30, 10.20; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.30, రా.7.30, 11.00; నర్తకి (అల్వాల్) 11.30, 2.30, 6.30, 9.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.15, మ.1.00, సా.4.10, రా.7.25, 10.40; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.50, మ.12.55, సా.4.00, రా.7.05, 10.10; నాగేంద్ర (కర్మన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; హైటెక్ (మాదాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; లక్ష్మీకళ (మూసాపేట్) 11.15, 2.30, 6.15, 9.30; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.30, మ.2.30, రా.8.00, 11.00; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) ఉ.10.45, మ.2.30, సా.5.00, రా.7.30, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.20, 11.50, మ.1.30, సా.4.40, రా.7.50, 10.20, 11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.10.20, మ.1.30, రా.7.50, 11.00; రాజ్యలక్ష్మి కాంప్లెక్స్ (ఉప్పల్) 11.00, 2.00, 6.00, 9.00; రంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; రాఘవేంద్ర డీలక్స్ (మల్కాజ్‌గిరి) 11.15, 2.15, 6.15, 9.15; రుక్మిణి (పటాన్‌చెరు) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.30, మ.1.25, రా.7.25, 10.30; రాజధాని కాంప్లెక్స్ (దిల్‌సుఖ్‌నగర్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రతాప్ (లంగర్‌హౌస్) 11.00, 2.00, 6.00, 9.00; ప్రశాంత్ (సికింద్రాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; సంపూర్ణ (వనస్థలిపురం) 11.15, 2.15, 6.15, 9.15; శ్రీసాయిరంగ (మియాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్ నగర్) ఉ.11.15, సా.6.00, రా.9.00; సెన్సేషన్ ఇన్‌సోమ్నియా (ఖైరతాబాద్) 11.00, 2.00, 6.00, 9.00; శారద (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00, రా.9.00; శ్రీదేవి (ఆర్.సి.పురం) 11.15, 2.15, 6.15, 9.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) ఉ.11.15, సా.6.15; శ్రీప్రేమ (తుక్కుగూడ) 11.00, 2.00, 6.00, 9.00; శ్రీరమణ (అంబర్‌పేట్) 11.00, 2.00, 6.00, 9.00; సూపర్ (బాలాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; సంతోష్ (ఇబ్రహీంపట్నం) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) ఉ.11.15, మ.2.15; శాంతి (నారాయణ గూడ) 11.00, 2.00, 6.00, 9.00; విజేత (బోరబండ) 11.00, 2.00, 6.00, 9.00; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.1.20, రా.7.00, 10.15; తాళ్లూరి థియేటర్స్ (కుషాయిగూడ) మ.2.00, సా.6.15, రా.9.00;



జయ జానకి నాయక: ఆసియన్ జీపీఆర్ ఉ.10.40, సా.4.30, రా.10.20; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.10.50, సా.4.30, రా.7.30; ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.40, మ.1.40, రా.7.40, 10.30; బిగ్ సినిమాస్ సా.4.20, రా.10.20; బీవీకే మల్టీప్లెక్స్ (ఎల్బీనగర్) ఉ.11.00, మ.2.00, రా.10.20; భుజంగ (జీడిమెట్ల) 11.00, 2.00, 6.00, 9.00; సినీపొలిస్ (కూకట్‌పల్లి) మ.2.15, రా.10.40; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ మ.1.35, సా.4.25, రా.7.10; సినీపొలిస్ (మల్కాజ్ గిరి) మ.1.35, రా.7.40; సినీపొలిస్ (అత్తాపూర్) సా.4.20, రా.7.15, 10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్ మాల్) మ.1.40, రా.10.40; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.50, సా.4.10; గెలాక్సీ సినిమా (టోలిచౌకి) 11.00, 2.00, 6.00, 9.00; ఇంద్ర (కర్మాన్‌ఘాట్) 12.00, 3.00, 7.00, 10.00; కళ్యాణి మూవీమ్యాక్స్ (బోయిన్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00; కోణార్క్ (దిల్‌సుఖ్‌నగర్) 11.15, 2.15, 6.15, 9.15; లక్ష్మి (శంషాబాద్) 11.30, 2.30, 6.15, 9.15; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.35, సా.4.25, రా.10.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) సా.4.30, రా.10.30; మంజు (సికింద్రా బాద్) 11.00, 2.00, 6.00, 9.00; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్ నగర్) ఉ.10.30, రా.7.40; మల్లికార్జున (కూకట్ పల్లి) 11.15, 2.30, 6.15, 9.30; పి.వి.ఆర్. సెంట్రల్ మ.12.45, రా.10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.05, సా.4.20, రా.7.30, 10.40; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.11.00, మ.2.00, రా.7.45, 10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.50, సా.4.25, రా.10.20; రాఘవేంద్ర 11.15, 2.15, 6.15, 9.15; శ్రీరాములు (మూసాపేట్) 11.30, 2.30, 6.30, 9.30; సత్యం (అమీర్‌పేట్) 11.45, 2.45, 6.45, 9.45; శివశక్తి (కాప్రా) 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. మహాలక్ష్మి (కొత్తపేట్) సా.6.00, రా.9.00; శ్రీకృష్ణ (ఉప్పల్) 11.15, 2.15, 6.15, 9.15; శివరంజని డీలక్స్ (ఇస్నాపూర్) 11.00, 2.00, 6.00, 9.00; ఆసియన్ శివగంగ (దిల్‌సుఖ్‌నగర్) ఉ.11.15, సా.6.15; షా (హెచ్.ఎం.టి.చింతల్) మ.2.15, రా.9.15; వెంకటేశ్వర సినీస్క్వేర్ (పటాన్‌చెరువు) 11.00, 2.00, 6.00, 9.00; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00, రా.9.00; ఎస్.వి.సి. ఈశ్వర్ 11.00, 2.00, 6.00, 9.00; ఎస్.వి.సి. సంగీత ఉ.11.15, మ.2.15, సా.6.00; సంధ్య (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) 11.00, 2.00, 6.00, 9.00; టాకీటౌన్ ఉ.11.15, సా.6.15; విష్ణు 11.15, 2.15, 6.15, 9.15; వెంకటసాయి (కీసర) 11.00, 2.00, 6.00, 9.00; వెంకటేశ్వర (మేడ్చల్) 11.00, 2.00, 6.00, 9.00; వైజయంతి (నాచారం) 11.00, 2.00, 6.00, 9.00; తాళ్లూరి థియేటర్స్ ఉ.11.00, సా.6.00;

ప్రేమించే పనిలో ఉన్నా: అంజలి (సికింద్రాబాద్) 11.15, 2.15, 6.15, 9.15;

నిన్ను కోరి: శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) సా.6.15, రా.9.15;

ప్రతీ క్షణం: శ్రీమయూరి (ఆర్‌టీసీ క్రాస్‌రోడ్స్) ఉ.11.15, మ.2.15;

ఇంగ్లిష్

యాటామిక్ బ్లాండ్: సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.50; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) రా.8.10;
డంకిర్క్: సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.5.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.12.00; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.15;
వైస్‌రాయ్స్ హౌస్: ఆసియన్ ఎమ్ క్యూబ్ సా.1.50; సినీపొలిస్ (అత్తాపూర్) మ.1.20; సినీపొలిస్ (కూకట్‌పల్లి) రా.8.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.2.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.2.00;

ఇంగ్లిష్

అనబెల్లీ: క్రియేషన్: ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) మ.1.50, రా.10.40; ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) ఉ.11.00, రా.7.45; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) ఉ.11.00, రా.10.35; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.30, మ.2.10, సా.4.55, రా.7.40, 10.20; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.10.30, మ.2.25, రా.7.40, 10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.30, మ.2.20, సా.4.40, రా.8.00, 10.00; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.30, రా.8.00; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.11.20, మ.1.55, సా.5.30, రా.7.25, 9.50; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.1.45, రా.8.15, 10.30; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.35, మ.2.05, సా.5.25, రా.7.40, 11.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.10, మ.3.05, రా.8.00, 10.20; ప్రసాద్స్ లార్జ్‌స్క్రీన్ ఉ.10.45, మ.1.00, 3.15, సా.5.30, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.10, మ.1.40, సా.5.00, రా.10.50; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.00, మ.1.35, 2.45, సా.4.50, రా.7.45, 10.45; తారకరామ (కాచిగూడ) 11.15, 2.15, 6.00, 9.00; టాకీటౌన్ (ఈసీఐఎల్) ఉ.11.30, సా.6.30; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.00, సా.4.30;

హిందీ

బరెల్లీకీ బర్ఫీ:
ఆసియన్ ఎమ్ క్యూబ్ ఉ.11.00, సా.4.50; బిగ్ సినిమాస్ ఉ.10.40, సా.4.40; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.40, మ.3.50, రా.10.20; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.20, సా.4.55, రా.10.30; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.1.55, రా.7.15; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.00, సా.4.55, రా.10.50; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00; ఐనాక్స్ (బంజారా హిల్స్) ఉ.10.40, రా.7.35; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.10.55, రా.7.15; మిరాజ్ శాలిని శివాని మ.1.35, రా.10.15; పి.వి.ఆర్. సెంట్రల్ ఉ.11.00, మ.2.40, రా.7.55; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ ఉ.11.55, మ.2.40, సా.5.25, రా.10.50; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ ఉ.11.45, రా.11.00; పద్మావతి సినీప్లెక్స్ ఉ.11.30, మ.2.30; టివోలీ సినిమా ఉ.11.00, సా.4.40;


అనబెల్లీ: క్రియేషన్:
శ్రీరామ (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; సంతోష్ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15;

సలామ్ జిందగీ:
కుమార్ (కాచిగూడ) ఉ.11.30; యాకుత్ మహల్ 12.00, 3.00, 6.30, 9.30;

పార్టిషన్:1947:
ఆసియన్ సినీస్క్వేర్ సా.5.00, రా.10.40; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) మ.1.50; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.5.15; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.6.00; పి.వి.ఆర్. సెంట్రల్ సా.5.25; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.11.35, రా.8.20; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) ఉ.11.30;

ఘర్ దమాస్:
ఆసియన్ ఎమ్ క్యూబ్ (అత్తాపూర్) రా.10.20; మెట్రో సినిమా (బహదూర్‌పుర) 11.30, 2.30, 6.00, 9.00; ప్రియ (మల్లేపల్లి) 12.00, 3.00, 6.30, 9.30; రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00; యాదగిరి 11.30, 2.30, 6.15, 9.15;

టాయ్‌లెట్–ఏక్ ప్రేమ్ కథ:



ఆసియన్ సినీస్క్వేర్ (ఉప్పల్) ఉ.10.45, మ.1.40, సా.4.35, రా.7.30; ఆసియన్ జీపీఆర్ (కూకట్‌పల్లి) సా.4.45, రా.10.40; బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) మ.1.30, రా.7.30, 10.40; సినీపొలీస్ (అత్తాపూర్) ఉ.10.30, మ.2.00, సా.4.30, రా.10.50; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) ఉ.11.00, సా.4.50, రా.10.30; సినీప్లానెట్ మల్టీప్లెక్స్ (కొంపల్లి) మ.1.40, రా.10.40; సినీపొలీస్ (కూకట్‌పల్లి) ఉ.11.00, సా.4.30, రా.10.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) ఉ.11.05, రా.7.20, 10.10; సినీమ్యాక్స్ (బంజారాహిల్స్) మ.1.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.11.00, సా.4.30, రా.7.50, 10.00; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.55, మ.3.40, సా.6.50, రా.10.00; ముక్తా ఎ2 రామకృష్ణ (అబిడ్స్) 11.30, 2.30, 6.00, 9.15; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) మ.2.00, సా.4.15, రా.10.45; ఆసియన్ రాధిక మల్టీప్లెక్స్ (కాప్రా) ఉ.10.50, సా.4.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ మ.2.15, సా.5.15, రా.11.00; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.40, రా.7.30, 10.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) ఉ.10.40, మ.1.30, సా.4.05, రా.7.20, 10.40; షమ సినిమా (చింతల్) సా.6.00, రా.9.00; షా (హెచ్.ఎం.టి.చింతల్) సా.6.15; స్వప్న (కాటేదాన్) ఉ.11.15, సా.6.00; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; టాకీటౌన్ (ఈసీఐఎల్ క్రాస్‌రోడ్స్) మ.2.15, రా.9.15;

జురాసిక్ అవతార్:
కుమార్ (కాచిగూడ) మ.2.30, సా.6.15, రా9.15;

జబ్ హ్యారీ మెట్ సెజల్:



బిగ్ సినిమాస్ (అమీర్‌పేట్) సా.4.20; సినీపొలీస్ (అత్తాపూర్) మ.2.10; సినీపొలీస్ (మల్కాజ్‌గిరి) మ.2.05; సినీపొలీస్ (కూకట్‌పల్లి) మ.2.00; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) రా.10.40; ఐనాక్స్ (బంజారాహిల్స్) ఉ.10.05, మ.3.55; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) ఉ.11.30, రా.7.35; మిరాజ్ శాలిని శివాని (దిల్‌సుఖ్‌నగర్) సా.4.45; పి.వి.ఆర్. సెంట్రల్ రా.10.40; వెంకటరమణ మెగాప్లెక్స్ (కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) మ.2.00, రా.7.50;

ముబారకన్:
సినీపొలీస్ (అత్తాపూర్) సా.6.40; సినీమ్యాక్స్ (ఇనార్బిట్‌మాల్) సా.4.05; ఐనాక్స్ (బంజారాహిల్స్) మ.1.15; ఐనాక్స్ ఎంపీ మాల్ (కాచిగూడ) మ.12.30; ప్రసాద్స్ మల్టీప్లెక్స్ (ఎన్.టి.ఆర్.గార్డెన్స్) సా.4.30; పి.వి.ఆర్. ఫోరమ్‌మాల్ (కూకట్‌పల్లి) సా.5.05; పద్మావతి సినీప్లెక్స్ (కాచిగూడ) సా.6.00, రా.9.15; పి.వి.ఆర్. సెంట్రల్ మ.1.10; షమ సినిమా (చింతల్) ఉ.11.45, మ.2.45; టివోలీ సినిమా (జింఖానాగ్రౌండ్స్) రా.10.30;

దేశవ్యాప్తంగా వ్యాయామ విద్యను విస్తరించాలి

జాతీయ సదస్సులో హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్ వ్యాఖ్య



సదస్సులో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్

ఉస్మానియా యూనివర్సిటీ: ఆరోగ్యంతో పాటు చురుగ్గా ఉండేందుకు వ్యాయామ విద్యను మరింత విస్తరించాలని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు వివేక్ అన్నారు. శనివారం ఓయూ క్యాంపస్ దూరవిద్య కేంద్రంలో 'ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్ సైన్స్–2017' అనే అంశంపై జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఓయూ వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యంలో జరుగుతోన్న ఈ కార్యక్రమానికి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు చైర్మన్ ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్ అధ్యక్షత వహించగా, వివేక్ ముఖ్య అతిథిగా విచ్చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా వ్యాయామ విద్య విస్తరించాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో వ్యాయామ విద్యపై ఆసక్తిని పెంచాలన్నారు. విశ్వవిద్యాలయాల కృషితోనే ఇది సాధ్యమవుతుందన్నారు. హెచ్‌సీఏ తరపున ఓయూ క్యాంపస్‌లో ఆధునిక హంగులతో క్రికెట్ పిచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. శాట్స్ చైర్మన్ ఎ. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఓయూలో సింథటిక్ ట్రాక్‌ను కూడా నిర్మిస్తామని చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి, పది దేశాల నుంచి 450 ప్రతినిధులు హాజరయ్యారని సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్ చెప్పారు. అధ్యాపకులు, పరిశోధన విద్యార్థుల నుంచి 300 పరిశోధన పత్రాలను సమర్పించనున్నట్లు చెప్పారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఔటా అధ్యక్షులు ప్రొఫెసర్ భట్టు సత్యనారాయణ, వ్యాయామ విద్య వీసీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సెమీ ఫైనల్లో వివేక్, ప్రీతి

స్టేట్ ర్యాంకింగ్ టీటీ టోర్నీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ర్యాంకింగ్, ఇంటర్ స్కూల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో వివేక్ సాయి, ప్రీతి సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. హైదర్‌గూడలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ వేదికగా శనివారం జరిగిన క్యాడెట్ బాలుర క్వార్టర్స్‌లో వివేక్ సాయి (హెచ్‌వీఎస్) 11–7, 11–9, 11–7తో తరుణ్ యాదవ్ (స్టాగ్ అకాడమీ)పై విజయం సాధించాడు. బాలికల విభాగంలో ప్రీతి (ఎన్‌సీసీ) 9–11, 11–6, 15–13, 11–9తో నిఖిత (స్టాగ్ అకాడమీ)పై, అనన్య (జీఎస్‌ఎం) 10–12, 5–11, 11–8, 11–8, 11–6తో కావ్య (ఏడబ్ల్యూఏ)పై, మెర్సీ (హెచ్‌పీఎస్) 11–4, 11–1, 11–3తో చక్రిక (ఎల్‌బీఎస్)పై, పలక్ 11–1, 11–4, 11–7తో ఆశ్లేష సింగ్ (ఎస్‌పీహెచ్‌ఎస్)పై గెలుపొంది సెమీస్‌లో అడుగుపెట్టారు. బాలుర మ్యాచ్‌ల్లో కె. ఇషాంత్ (హెచ్‌వీఎస్) 11–6, 11–7, 11–2తో కరణ్‌పై, జతిన్ దేవ్ (ఎస్‌పీహెచ్‌ఎస్) 11–5, 11–5, 11–8తో శౌర్యపై, ఆయూష్ 8–11, 7–11, 11–3, 11–9, 12–10తో క్రిష్ మల్పానీ (ఏడబ్ల్యూఏ)పై విజయం సాధించారు.

సబ్ జూనియర్ క్వార్టర్స్ మ్యాచ్‌ల ఫలితాలు: బాలురు: కేశవన్ కన్నన్ (ఎంఎల్ఆర్) 11–8, 11–9, 9–11, 6–11, 11–4తో యశ్‌చంద్ర యాదవ్ (ఎస్‌పీహెచ్‌ఎస్)పై, అద్వైత్ (ఏడబ్ల్యూఏ) 11–3, 11–9, 8–11, 11–5తో అనూప్ (స్టాగ్ అకాడమీ)పై, సాయి వెంకట ధనుశ్ (ఏడబ్ల్యూఏ) 5–11, 13–11, 13–11, 11–7తో విశాల్ (జీఎస్‌ఎం)పై, కార్తీక్ (ఏడబ్ల్యూఏ) 11–6, 8–11, 11–6, 11–3తో రఘురామ్‌పై నెగ్గారు.

బాలికలు: భవిత (జీఎస్‌ఎం) 11–9, 7–11, 13–11, 11–2తో శరణ్యపై, అంజలి (ఎంఎల్ఆర్) 7–11, 11–9, 11–7, 13–11తో ప్రియాన్షి (జీఎస్‌ఎం)పై, ఐశ్వర్య (ఏడబ్ల్యూఏ) 4–11, 8–11, 11–8, 11–7, 14–12తో ఇక్షితపై, మెర్సీ 11–9, 11–9, 1–11, 12–10తో విధి జైన్‌పై గెలుపొందారు.

రాష్ట్ర బధిర క్రికెట్ జట్టు కెప్టెన్‌గా రాజారాం



రాజారాం



పీటర్

సాక్షి, హైదరాబాద్: జాతీయ టి20 క్రికెట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర బధిర జట్టును ప్రకటించారు. ఈ జట్టుకు జి.రాజారాం కెప్టెన్‌గా, మోజెస్ పీటర్ వైస్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. పీర్జాదిగూడలోని బాబురావు సాగర్ గ్రౌండ్స్‌లో ఈనెల 21 నుంచి 25 వరకు ఈ టోర్నీ జరుగుతుంది.

జట్టు వివరాలు: జి. రాజారాం, టి. అనిల్, మజర్ అలీ బేగ్, టి. సీతారాం, పి. శ్రీనివాస్, జీవీఎస్ ప్రసాద్ , పరిమళ్ కాంత్, టి.యాదగిరి, చిరంజీవి, రాజేశ్ రెడ్డి, మోజెస్ పీటర్, శివ, కె.మురళీ కృష్ణ, వీసీ రంగస్వామి, వీబీఎస్ మూర్తి, కె. నర్సింగ్, సిబిన్, వీరాచారి.

హైదరాబాద్‌కు మిశ్రమ ఫలితాలు

అంతర్‌జిల్లా ఖో–ఖో చాంపియన్‌షిప్



హైదరాబాద్, మహబూబ్‌నగర్ జట్ల మధ్య మ్యాచ్‌లోని దృశ్యం

హుడా కాంప్లెక్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో జరుగుతోన్న అంతర్ జిల్లా ఖో–ఖో చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ జట్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. సరూర్ నగర్ స్టేడియంలో జరుగుతోన్న ఈ టోర్నీలో హైదరాబాద్ ఒక మ్యాచ్‌లో గెలిచి, మరో మ్యాచ్‌లో పరాజయం పాలైంది. శనివారం జరిగిన పురుషుల లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 16–7తో మహబూబ్‌నగర్‌పై గెలుపొందగా, మహిళల విభాగంలో 7–10తో నల్లగొండ చేతిలో ఓటమి పాలైంది. మహిళల ఇతర మ్యాచ్‌ల్లో కరీంనగర్ 7–6తో మహబూబ్‌నగర్‌పై, నిజామాబాద్ 12–3తో మెదక్‌పై, రంగారెడ్డి 8–6తో నిజామాబాద్‌పై విజయం సాధించాయి. పురుషుల విభాగంలోని ఇతర లీగ్ మ్యాచ్‌ల్లో ఖమ్మం 13–5తో మెదక్‌పై, రంగారెడ్డి 12–10తో ఆదిలాబాద్‌పై గెలుపొందాయి.

సెమీస్‌లో సాత్విక్, మీనల్

బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్



సాక్షి, హైదరాబాద్: జీహెచ్‌ఎంసీ ఓపెన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో కె. సాత్విక్ రెడ్డి, మీనల్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు. అమీర్‌పేట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం జరిగిన అండర్–15 బాలుర సింగిల్స్ క్వార్టర్స్‌లో పుల్లెల గోపీచంద్ అకాడమీకి చెందిన సాత్విక్ 15–9, 15–10తో జి. అక్షిత్ రెడ్డి (జేఎస్‌కే)పై గెలుపొందాడు. బాలికల విభాగంలో మీనల్ (అపెక్స్) 15–13, 15–14తో పల్లవి జోషిని ఓడించింది. ఇతర మ్యాచ్‌ల్లో హృతిక షెనాయ్ (వీబీఏ) 15–10, 15–12తో టి. అనూష రెడ్డిపై, అను సోఫియా 15–13, 15–11తో శాన్వి (సీఏబీఏ)పై, శ్రేయాన్షి 15–12, 15–14తో శ్రీ అదితిపై విజయం సాధించారు. బాలుర మ్యాచ్‌ల్లో సుహాస్ 15–11, 15–9తో జనిత్‌పై, విఘ్నేశ్ 15–11, 15–9తో పునీత్ శర్మపై, ధరణ్ (సీఏబీఏ) 15–12, 15–13తో ఎన్. రాహుల్‌పై నెగ్గారు.

అండర్–13 బాలుర క్వార్టర్స్ ఫలితాలు: జి. అక్షిత్ రెడ్డి (జేఎస్‌కే) 15–12, 15–13తో సీహెచ్ భవ్యాంక్‌పై, బి. అంకిత్ 15–11, 15–14తో జ్ఞాన దత్తు (సుచిత్ర)పై, సాత్విక్ రెడ్డి 15–9, 15–13తో వర్షిత్ (పీజీబీఏ)పై, ఆర్నవ్ (జీవీఎస్) 15–11, 15–9తో ప్రణవ్‌పై గెలిచారు.

29న హాకీ టోర్నమెంట్

సాక్షి, హైదరాబాద్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 29న వన్డే హాకీ టోర్నీ జరగనుంది. ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ రెడ్‌హిల్స్ ప్లేగ్రౌండ్‌లో ఈ టోర్నీని నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన వారు 27లోగా ఎంట్రీలను పంపించాలి. మరిన్ని వివరాల కోసం జీహెచ్‌ఎంసీ హాకీ కోచ్ కె. మనోరంజన్ (98664 28052), టోర్నీ డైరెక్టర్ సీఆర్ భీమ్ సింగ్ (98491 09633)ను సంప్రదించాలి.

భవిష్యం



మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

హైదరాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం

25.7°/21.9°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

సమాచారం

23న గురుకుల మోడల్ టెస్ట్

గన్‌ఫౌండ్రీ: హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో గురుకుల టీజీటీ, పీజీటీ (హిందీ) మోడల్ టెస్ట్ (పేపర్–1, పేపర్–2) ఈనెల 23న నిర్వహించనున్నట్లు సేవా సదన్ వ్యవస్థాపకులు ఎస్.గైబువల్లి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దిల్‌సుఖ్‌నగర్‌లోని హిందీ సేవాసదన్ కార్యాలయంలో ఈనెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు: 9059834346, 9440521685.

బ్రాహ్మణులకు వివాహ ఉచిత రిజిస్ట్రేషన్లు

విజయనగర్ కాలనీ: బ్రాహ్మణ యువతీ యువకులు శ్రీమాతాపితాంబరి అఖిల భారత బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రంలో వివాహ ఉచిత రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకురాలు కల్యాణి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రూ.10వేల లోపు ఆదాయం ఉన్నవారు ఈనెల 31లోపు విజయనగర్ కాలనీలోని విజయ బ్యాంక్ వెనుక ఉన్న శ్రీమాతాపితాంబరి ఆలిండియా బ్రాహ్మిణ్ మ్యారేజ్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు: 9866145703, 8688273410, 9866145702.

సెప్టెంబర్ 3న భవాని వివాహ పరిచయ వేదిక

మాసబ్‌ట్యాంక్: భవాని వివాహ వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ లేట్ మ్యారేజ్, విడో, విడాకులు పొందిన వారికి వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు నిర్వాహకులు భవాని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కుషాయిగూడ బస్ డిపో ఎదురుగా ఉన్న జ్యోతి గార్డెన్స్‌లో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ పరిచయ వేదికలో పాల్గొనాలనుకునేవారు ముందుగా పూర్తి వివరాలతో భవాని వివాహ వేదిక కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వివరాలకు: 9704656103, 9533608887.

ఎమ్మెల్యే కాలనీ సొసైటీ అధ్యక్షుడిగా సిద్ధయ్య



సిద్ధయ్యకు ధ్రువపత్రం అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని ఎమ్మెల్యే కాలనీ వెంకటేశ్వర కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే జి.సిద్ధయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహకార శాఖ రిజిస్ట్రార్ రాజేందర్‌రెడ్డి ఎన్నికల అధికారిగా సొసైటీ కార్యాలయంలో శనివారం జరిగిన ఎన్నికలకు సిద్ధయ్య మినహా మరెవరూ నామినేషన్ వేయకపోవడంతో... ఆయనను అధ్యక్షుడిగా ప్రకటించి ధ్రువపత్రం అందజేశారు. రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి సొసైటీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో మరణించగా, ఆ స్థానం ఖాళీ కావడంతో తిరిగి ఎన్నికలు నిర్వహించారు. సొసైటీ ఉపాధ్యక్షుడిగా బెంజిమెన్ నియమితులయ్యారు.

27న వివాహ పరిచయ వేదికలు

వాసవీ ఎలైట్..

ఖైరతాబాద్: వాసవీ క్లబ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వాసవీ ఎలైట్ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఈనెల 27న ట్యాంక్‌బండ్‌లోని హోటల్ మ్యారియట్‌లో నిర్వహించనున్నారు. క్లబ్ అధ్యక్షుడు సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వరకుమార్ గుప్త, ప్రాజెక్టు చైర్మన్ పూర్ణచందర్‌రావులు ఈ మేరకు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమం ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుంది. వివరాలకు: 9246542887, 9030714402.

పద్మశాలిలకు ఉచితంగా..

దిల్‌సుఖ్‌నగర్: వరల్డ్ పద్మశాలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వివాహ పరిచయ వేదిక ఈనెల 27న కొత్తపేటలోని బాబూజగ్జీవన్‌రామ్ భవన్‌లో నిర్వహించనున్నట్లు సంస్థ ఫౌండర్ కడియాల లక్ష్మీనారాయణ నేత తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇది జరుగుతుంది. రెండో పెళ్లి చేసుకునేవారు కూడా హాజరు కావొచ్చు. రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకురావాలని సూచించారు. వివరాలకు: 9985166884.

వర్క్‌షాప్

- **బేసిక్ ఫొటోగ్రఫీ వర్క్‌షాప్**
  ఉదయం 7 గంటలు,
  పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్
- **నో యువర్ యోగా వర్క్‌షాప్**
  ఉదయం 8:30 గంటలు
  ఫీనిక్స్ ఎరీనా, హైటెక్‌సిటీ
- **ఫ్రీ బిగ్ డేటా డెమో**
  ఉదయం 10 గంటలు
  ఓరియంట్ ఐటీ, అమీర్‌పేట్
- **హ్యాండూప్ డెమో**
  ఉదయం 10 గంటలు
  ఓరియంట్ ఐటీ, అమీర్‌పేట
- **మట్టి గణపతుల తయారీ వర్క్‌షాప్**
  ఉదయం 11 గంటలు
  ఫీనిక్స్ ఎరీనా, హైటెక్‌సిటీ
- **3డీ ప్రింటింగ్ వర్క్‌షాప్**
  మధ్యాహ్నం 1 మేకర్ గ్లోబల్,
  దుర్గానగర్ కాలనీ, పంజగుట్ట
- **బేసిక్ ఫొటోగ్రఫీ వర్క్‌షాప్**
  సాయంత్రం 4:30 గంటలు
  గోల్కొండ ఫోర్ట్, ఇబ్రహీంబాగ్
- **బ్లాక్ ప్రింటింగ్ వర్క్‌షాప్**
  సాయంత్రం 5 గంటలు ఎన్‌ఓసీ,
  కావూరిహిల్స్, మాదాపూర్
- **'హెల్ యువర్ లైఫ్' వర్క్‌షాప్**
  సాయంత్రం 6 గంటలు
  బొమ్మరాస్‌పేట, శామీర్‌పేట్

నగరంలో నేడు



- **జాన్స్ వాక్**
  ఉదయం 8 గంటలు,
  జవహర్‌నగర్
- **క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్**
  ఉదయం 9 గంటలు
  ఎస్‌ఐయూ, హైదరాబాద్ క్యాంపస్
- **శ్రీరంగస్వామి రచనల ఆవిష్కరణ**
  నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో
  ఉదయం 9:30 గంటలు
  సుందరయ్యవిజ్ఞాన కేంద్రం



- **ఆర్యవైశ్య స్వయంవరం**
  ఉదయం 10 గంటలు
  తాజ్ వివంతా, బేగంపేట్
- **మార్కెట్ ఔట్‌లుక్**
  ఉదయం 10 గంటలు
  అశోకా హోటల్, లక్డీకాపూల్
- **గ్రామ గౌరవ సభ**
  ఉదయం 10 గంటలు
  గ్రామభారతి, కేశవ్ నిలయం, బర్కత్‌పురా
- **వినియోగదారుల మేళా**
  ఉదయం 10 గంటలు
  అన్నారం, షాద్‌నగర్
- **ఆర్గానిక్ బజార్**
  ఉదయం 10:30 గంటలు
  లామకాన్, బంజారాహిల్స్
- **ట్రెడిషనల్ సిల్క్ ఎక్స్‌పో**
  ఉదయం 11 గంటలు
  వైట్‌హౌస్, ఎల్బీనగర్
- **చోటా బయోస్కోప్ స్క్రీనింగ్**
  ఉదయం 11 గంటలు
  సంస్కార్, ది లైఫ్ స్కూల్, ఎర్రగడ్డ
- **హ్యూమన్ లైబ్రరీ**
  మధ్యాహ్నం 12 గంటలు
  రోడ్ నెం.32, జూబ్లీహిల్స్
- **రూమ్ ఆన్ ది బ్రూమ్**
  స్టోరీ థియేటర్ పెర్ఫామెన్స్, సాయంత్రం 4 గంటలు, ఫీనిక్స్ ఎరీనా, హైటెక్‌సిటీ
- **అక్షర హారతి పుస్తకావిష్కరణ**
  అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలు
  సహకార భవన్, బర్కత్‌పురా
- **హైదరాబాద్ మీటప్**
  సాయంత్రం 4:30 గంటలు,
  ఈట్ స్ట్రీట్
- **లేడీస్ నైట్**
  రాత్రి 7 గంటలు,సౌండ్ అండ్ స్పిరిట్, కావూరిహిల్స్



- **లేడీస్ నైట్**
  రాత్రి 8 గంటలు
  రౌట్, బంజారాహిల్స్



- **కామెడీ షో**
  సాయంత్రం 5 గంటలు
  బీఎం బిర్లా సైన్స్ సెంటర్
- **డీపీఎల్‌ఎన్ మూర్తి స్మారక పురస్కార ప్రదానోత్సవం**
  సాయంత్రం 5:30 గంటలు
  శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం, సుల్తాన్‌బజార్
- **కవి సంగమం**
  సాయంత్రం 6 గంటలు
  గోల్డెన్ థ్రెషోల్డ్, అబిడ్స్
- **సిటిజన్ ఫోర్ స్కీనింగ్**
  సాయంత్రం 6:30 గంటలు
  కొల్లబ్ హౌస్, ఫిల్మ్‌నగర్
- **'ఖాళీలు పూరించండి' నాటక ప్రదర్శన**
  రసరంజని ఆధ్వర్యంలో
  సాయంత్రం 6:30 గంటలు
  త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి.

మీ కార్యక్రమాల వివరాలను sakshicitydiary@gmail.comకు మెయిల్ చేయండి.

హైదరాబాద్ | ఆదివారం | ఆగస్టు | 20 | 2017 సాక్షి









ఫ్రెషర్స్.. హుషార్

విద్యార్థినిలు ర్యాంప్‌పై మెరిశారు.. స్టెప్పులతో హుషారెత్తించారు. సరోజినీనాయుడు వనితా మహావిద్యాలయ మహిళా డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో శనివారం సందడిగా జరిగాయి. మిస్ ఫ్రెషర్‌గా సనా ఫాతిమా నిలిచారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వసంత రావు, ప్రిన్సిపల్ డాక్టర్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపల్ సుధ తదితరులు పాల్గొన్నారు. – గన్‌ఫౌండ్రీ

అందాల రాశి

మేడ్చల్ మండలం జ్ఞానాపూర్‌లోని హితం ఇంజినీరింగ్ కళాశాలలో సినీ నటి రాశీఖన్నా సందడి చేసింది. 'ఫ్రెషర్స్ 2కె17' పేరుతో కళాశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థులతో ఆడిపాడి ఉత్సాహంగా గడిపారు. ఫొటోలకు ఫోజులిచ్చి హంగామా చేశారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రసాద్, ప్రిన్సిపల్ రామకృష్ణరాజు, డీన్ ప్రభాకర్, డైరక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. – మేడ్చల్





డైమండ్ షో

సినీ నటి సుహానీ కలాతీ సిటీలో సందడి చేసింది. మెహిదీపట్నం మెరాజ్ చౌరస్తాలోని మలబార్ గోల్డ్ డైమండ్ షాపులో డైమండ్ షో ప్రదర్శనను ఆమె శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. ఆభరణాలు తనకెంతో ఇష్టమన్నారు. కార్యక్రమంలో మలబార్ గోల్డ్ డైమండ్ స్టార్ ఇన్‌చార్జ్ మహ్మద్ అలీరజేమ్, అహ్మద్ సోఫీ తదితరులు పాల్గొన్నారు. – మెహిదీపట్నం



నృత్యాంజలి

'నృత్యాంజలి–2017' పేరుతో కంటోన్మెంట్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్(డీపీఎస్)లో నిర్వహించిన పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో వివిధ నగరాల్లోని డీపీఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాద్, బెంగళూర్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారు. ఆంధ్రనాట్య కళ నిష్ణాతులు కళాకృష్ణ, స్కూల్ ప్రిన్సిపల్ శైలజా గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ కథక్ నృత్యకారులు రాఘవరాజ్ భట్, కూచిపూడి నర్తకి యామినిరెడ్డి, వైష్ణవి సాయినాథ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. – కంటోన్మెంట్





నాట్య సంగమం

శిల్పారామంలో శనివారం ప్రదర్శించిన భరతనాట్యం, కథక్, కూచిపూడి నృత్యాలు అలరించాయి. బెంగళూర్‌కు చెందిన భరతనాట్య కళాకారిణి శ్రీరంజని ఉమేశ్, కథక్ నృత్యకారిణి అక్షితా అమీన్, కూచిపూడి కళాకారుడు వెంకపటి లక్ష్మణ్‌కుమార్ తమ దైన ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. – మాదాపూర్



సాక్షి
కూకట్‌పల్లి
హైదరాబాద్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

కూకట్‌పల్లి: 97053 48167; బాలానగర్: 92905 93520
మూసాపేట: 90100 14344; కేపీహెచ్‌బీ కాలనీ: 97058 57777
మలేసియా టౌన్‌షిప్: 90101 13337; ఆల్విన్‌కాలనీ: 90102 02317
మోతీనగర్: 99083 62320; భాగ్యనగర్ కాలనీ: 90100 13692
జగద్గిరిగుట్ట 95055 07588; ఓల్డ్ బోయిన్‌పల్లి 97053 47205

న్యూస్ బాక్స్

క్యాన్సర్‌పై అవగాహన



కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ వసంత్‌నగర్ లైబ్రరీ హాలులో సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ సూర్యదేవర అపర్ణచే కాన్సర్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వసంత్‌నగర్ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వసంత్‌నగర్ సొసైటీ అధ్యక్షుడు యర్రా నాగేశ్వర రావు మాట్లాడుతూ.. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని చెప్పారు.

కార్పొరేటర్ పర్యటన



రోడ్లను శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డీసీ దశరథ

భాగ్యనగర్‌కాలనీ: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అధికారులతో కలిసి ఆదిత్యా నగర్‌లో పర్యటించారు. రోడ్లను ఊడ్చి శుభ్రం చేసి, నాలాలో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ కమిషనర్ దశరథ, స్థానిక నాయకులు రామకృష్ణగౌడ్, రాజేంద్ర, రామారావు, రఘు, శ్రీను, శివరాజ్, వార్డు మెంబర్ శ్రీను, రాజు తదితరులు ఉన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



మియాపూర్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మియాపూర్‌లోని కళ్యాణ్ గార్డెన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. మియాపూర్ డిజిటల్ ఫొటో స్టూడియో అసోసియేషన్ ప్రతినిధులు, ఫొటో స్టూడియో ఓనర్స్ కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ప్రెసిడెంట్ డి.వాల్మీకి, జనరల్ సెక్రెటరీ విజయ్ పలంగి, ఏరియా ఇన్‌చార్జ్ శంకర్, జాయింట్ సెక్రెటరీ బాలు, జేరిమయ్య, గణేష్, పవన్, విష్ణు, జానీ, ప్రవీణ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 18వ పేజీలో

రహదారులు అభివృద్ధికి సూచికలు

రోడ్ల మరమ్మతులకు ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఐలా రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

బాలానగర్: రహదారులు అభివృద్ధికి సూచికలని, ప్రత్యేక నిధులతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఐలా రోడ్డును ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, కోట్ల రూపాయలు వెచ్చించి డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు తదితర పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగటంతో రూ.49 లక్షలతో ఐలా రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ మార్గం ద్వారా ఫతేనగర్ నుంచి జింకల్‌వాడ, సనత్ నగర్‌ల మీదుగా కూకట్‌పల్లి ప్రధాన రహదారికి చేరటానికి సమయం ఆదా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నరేందర్‌గౌడ్, డీఈ రాజు, ఏఈ ప్రభు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం..

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ ఆఫీసులో శనివారం అధికారులు, కార్పొరేటర్లతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాట్ల గురించి చర్చించారు.

నిమజ్జనానికి కావలసిన క్రేన్‌ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సమావేశంలో జోనల్ కమిషనర్ హరిచందన, ఉపకమిషనర్లు నరేందర్‌గౌడ్, దశరథ్, కార్పొరేటర్లు పన్నాల కావ్యరెడ్డి, సబిహా బేగం, జూపల్లి సత్యనారాయణ, కాండూరి నరేంద్రాచార్య, తూము శ్రావణ్‌కుమార్, పండాల సతీష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మట్టిగణపతుల పంపిణీ..

కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లతో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేశారు. విగ్రహంతో పాటు ఒక మొక్కను కూడా పెంచాలని సూచించే విధంగా ప్రజలకు ఒక మొక్కను అందజేశారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు మట్టి వినాయకులను పూజించాలని వారు సూచించారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు

బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



బాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీలోని గోపాల్‌నగర్‌లో ఏస్ బాడ్మింటన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాడ్మింటన్ పోటీలను డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి శనివారం ప్రారంభించారు. క్రీడలు ఐకమత్యం కోసం అని, ఆటలు ఆడటంతో మనస్సుకు, మెదడు చురుగ్గా, ఉల్లాసంగా పనిచేస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో సూరిబాబు, దిలీప్, గోపి, వాసు తదితరులు పాల్గొన్నారు.

శిల్పా గెలుపు కోసం ప్రత్యేక పూజలు



ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల ఉప ఎన్నికలో వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని జోగులాంబ గద్వాల్ జిల్లా అలాంపూర్‌లోని జోగులాంబ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ బసిరెడ్డి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఇమామ్ హుస్సేన్, దేవేందర్ రెడ్డి, ఎలమందనాయక్, రవీందర్‌గౌడ్, విజ్ఞేష్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, విరణిరెడ్డి, నేహ, విష్ణుప్రియ, ప్రియపట్నా, నరసింహరెడ్డి, అరుణ, జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. – కూకట్‌పల్లి/శేరిలింగంపల్లి



వారాంతపు సంత వివరాలు

మూసాపేట: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వారంతపు సంత ఏర్పాటు చేసి తాజా కూరగాయలు విక్రయిస్తున్నారు. వారానికి ఒక ప్రాంతంలో సంతను ఏర్పాటు చేసి కూరగాయలతో పాటు పండ్లు, పువ్వులు, ఎండు చేపలు తదితర వస్తువులు విక్రయిస్తున్నారు. మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు కొనే బదులు మీ ప్రాంతంలోనే తాజా కూరగాయలు అందుబాటులో ఉన్నాయి. సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో ఈ విధంగా సంత కొనసాగుతుంది.

సోమవారం	కూకట్‌పల్లి రామాలయం నుంచి బాగ్‌అమీర్‌కు వెళ్లే దారిలో
బుధవారం	ఆల్విన్‌కాలనీ చివరి బస్‌స్టాప్
గురువారం	సుమిత్రానగర్ కనకదుర్గా ఆలయం సమీపంలో
శుక్రవారం	సంగీత్‌నగర్ కమాన్ వీధి సమీపంలో
శనివారం	ప్రశాంత్‌నగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్‌కు వెళ్లే దారిలో
ఆదివారం	ఆల్విన్ కాలనీ సాయినగర్‌లో

కేపీహెచ్‌బీ రైతుబజార్‌లో కూరగాయల ధరలు..

(కేజీ రూపాయలలో)

కేపీహెచ్‌బీ కాలనీ:

టమాటా 43, వంకాయ 25, బెండకాయ 23, పచ్చిమిరపకాయ 23, బజ్జీమిర్చి 28, కాకరకాయ 18, బీరకాయ 18, క్యాబేజీ 16, ఫ్రెంచిబీన్స్ 33, క్యారెట్ 38, క్యాలీఫ్లవర్ 15, దొండకాయ 25, ఎఫ్.బీన్స్ 43, సీ.బీన్స్ 21, బీట్‌రూట్ 18, క్యాప్సికమ్ 31, బంగాళదుంప 14, కీరా 13, దోస 15, సొరకాయ 15, పొట్ల కాయ 13, కందగడ్డ 19, జి.ఆనియన్ 36, డి.ఆనియన్ 26, జి.మ్యాంగో 10–12, అరటి 8–9, చామ 25, ర్యాడిష్ 3–4, గుమ్మడికాయ 13.



Information

ప్రతి ఆదివారం ఉచిత వైద్యశిబిరాలు



మోతీనగర్: మోతీనగర్ చౌరస్తాలోని ఏషియన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఇవాల్టి నుంచి ఏడాదంతా ప్రతి ఆదివారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ లోకేష్ బి ఉయ్యూరు తెలిపారు. మధుమేహం, కీళ్లనొప్పులు, చర్మవ్యాధులు, గుండెమంట, అజీర్ణం, వాంతులు, పుండ్లు, వైరల్, ఊబకాయం, కామెర్లు, కలేయం వ్యాధులు, దంత సమస్యలు, చెవి, ముక్కుకు సంబంధించి వ్యాధులు, జనరల్ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. పలు వైద్య పరీక్షలలో రాయితీ సైతం అందజేసామని పేర్కొన్నారు.

నేడు రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలు



బాలానగర్: మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ జన్మదినం సందర్భంగా ఫతేనగర్ డివిజన్‌లోని పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నాయకుడు సూరజ్‌కుమార్ తివారి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

శ్రావణమాసం పూజలు




శ్రావణ చివరి శుక్రవారం రాత్రి గాయత్రినగర్, జగపతి హిల్స్‌లోని హరిహర క్షేత్రంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో జగపతిహిల్స్ అధినేత జగపతిరాజు పాల్గొన్నారు.

–మోతీనగర్

వార్షికోత్సవ వేడుకలు



ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ భవానీనగర్‌లోని శ్రీదుర్గభవానీ మాతా 5వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా మొదలయ్యాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. అభిషేకాలు, 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీహోమం, గణపతి హోమం, సామూహిక బోనాలు, కుంకుమార్చనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ముద్దం నర్సింహయాదవ్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.



రోడ్డంతా గుంతలమయం





మోతీనగర్: పీఆర్ నగర్ నుంచి ఎర్రగడ్డకు వెళ్లే ప్రధాన రహదారిలో గుంతలు, ఎత్తులు ఉండటంతో చిన్నపాటి వర్షం పడినా వర్షపు నీరు రోడ్డంతా నిలిచి బురదమయంగా మారుతుంది. ద్విచక్రవాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎవరైనా వీఐపీ పర్యటన ఉన్నప్పుడు మాత్రం ఆ గోతులను తాత్కాలికంగా బాగు చేస్తారు. అనంతరం యథావిధిగా గోతులు దర్శనమిస్తాయి. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలి.

– లయన్ అన్నెం కోటిరెడ్డి, అవంతినగర్ ఈస్ట్ కాలనీ
(మూసాపేట వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

బురదతో బే'జారు'



మూసాపేట: ఫతేనగర్ డివిజన్ హెచ్‌పీ రోడ్డులో డ్రైనేజీ లైను పనులు నెమ్మదిగా జరుగుతుండటంతో స్థానికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు మధ్యలో తవ్వటమే కాక మట్టిని రోడ్డుకు ఇరువైపులా వేయటంతో వర్షానికి బురదమయంగా మారుతోంది. రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. గత రెండున్నర నెలల నుంచి ఈ సమస్య ఇలాగే ఉంది.



– రామ్మోహన్, ప్రభాకర్‌రెడ్డి నగర్
(ఫతేనగర్ డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

డివైడరా..? పార్కింగ్ స్థలమా..?






మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శ్రీహరినగర్‌లో డివైడర్‌పై వాహనాలు పార్కింగ్ చేస్తూ వాహనాదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. డివైడర్ ఉండాల్సిన ప్రదేశంలో వరుసగా కార్లు, ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేయటంతో పాదాచారులు రోడ్డు దాటాలంటే ఇబ్బందిగా ఉంది.

– అనితారెడ్డి,మూసాపేట నివాసి
(మూసాపేట డివిజన్ వాట్సప్‌లో పోస్ట్ చేశారు)

కుక్కలతో బెంబేలు



బాలానగర్: బాలానగర్‌లోని వినాయక్‌నగర్ కాలనీలో వీధుల వెంబడి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు రాకపోకలు ఎక్కువగా ఉన్నప్పుడు కుక్కలు వెంటబడి కరుస్తున్నాయి. శనివారం ఉదయం పలువురు కుక్క కాటుకు గురయ్యారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కలను తరలించాలని బాధితులు కోరుతున్నారు.



– శంకర్, బాలానగర్ నివాసి
(బాలానగర్ డివిజన్ వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశారు)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48167 నంబర్‌లో సంప్రదించండి.



కేపీహెచ్‌బీకాలనీ రోడ్ నంబర్ 4 మలుపు వద్ద పగిలిన డ్రైనేజీ పైప్‌లైన్‌ను కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి శనివారం పరిశీలించారు. – కూకట్‌పల్లి

ఎరువుల తయారీ కేంద్రానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: గచ్చిబౌలి బయోడైవర్సిటీ సమీపంలో నాగార్జున రెసిడెన్సీ సహకారంతో కృతి స్వచ్ఛంద సంస్థ నిర్మించనున్న సమూహ సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రానికి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందనతో కలిసి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం నాగార్జున రెసిడెన్సీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాగార్జున వెల్‌ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి రామరాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లక్ష గాజులతో అమ్మవారికి అలంకరణ



పూజల్లో పాల్గొన్న భక్తులు

బాలానగర్: ఫతేనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కాలనీలోని శ్రీకాళీకామాత, దుర్గామాత, శీతలదేవి వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అమ్మవార్లకు లక్ష గాజులతో అలంకరణ చేశారు. అనంతరం కుంకుమ పూజ నిర్వహించారు. అమ్మవార్లు ప్రత్యేక అలంకరించిన పల్లకిలో పురవీధుల్లో మేళతాళాల వాయిద్యాలతో ఊరేగించారు.

19ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం..

అమ్మవారి ఆలయంలో 19 సంవత్సరాలుగా ప్రతి శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు తమ మాంగల్యం కలకాలం చల్లగా ఉండాలని కోరుకుంటారు. ఇక్కడ శుక్రవారం కుంకుమ, పసుపు అందజేస్తారు. అందుకోసం ఆ రోజున మహిళలు ఎక్కువగా వస్తుంటారు. వార్షికోత్సవం సందర్భంగా పసుపు, కుంకుమ అందజేశారు.

కేపీహెచ్‌బీలో ట్రా‘ఫికర్’



ప్లై ఓవర్ నిర్మాణంతో వాహనాదారుల ఇక్కట్లు

కేపీహెచ్‌బీకాలనీ: మాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, హోటల్స్‌కు నిలయమైన కేపీహెచ్‌బీలో వారంతం రాగానే ట్రాఫిక్ రద్దీ తీవ్రమౌతుంది. దీనికి తోడు ప్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో ట్రాఫిక్ మళ్లింపు కష్టతరంగా మారింది. అంతర్గత రోడ్లను వాహనాల మళ్లింపునకు వినియోగిస్తుండటంతో కాలనీ వాసులు ఆందోళనకు గురవుతున్నారు. అదే విధంగా కేపీహెచ్‌బీ మొదటి రోడ్డులో ఓ కమర్షియల్ కాంప్లెక్స్‌లోని ఓలా సంస్థ కార్యాలయం నిర్వహిస్తుండటంతో ఇక్కడ రోడ్లపై ఆయా సంస్థకు చెందిన కార్లను రోడ్లపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ కష్టాలు మరింత పెరుగుతున్నాయి.



రోడ్డుపైనే నిలిపివేసిన కార్లు

స్నేహపురి కాలనీ బచ్‌పన్ ప్లే స్కూలు చిన్నారులు నగరంలోని పలు పర్యాటక కేంద్రాలైన జూపార్కు, లుంబినీపార్కు, ఇందిరాపార్కులతో పాటు పలు ప్రాంతాలను సందర్శించారు. వారి వెంట డైరెక్టర్లు సంపత్ అరుణ, శ్రీను, ప్రిన్సిపల్ ముంతాజ్‌బేగం తదితరులు పాల్గొన్నారు. – మోతీనగర్



మంచూరియా తిని బాలుడికి తీవ్ర అనారోగ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఓమిని ఆసుపత్రి వైద్యులు

కూకట్‌పల్లి: మంచూరియా తిన్న తరువాత తీవ్ర అనారోగ్యానికి గురైన చిన్నారిని ఓమిని ఆసుపత్రి వైద్యులు కాపాడారు. శనివారం కూకట్‌పల్లిలోని ఓమిని ఆసుపత్రి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు తెలిపిన వివరాలు.. మూడురోజుల క్రితం రితీష్ రాథోడ్ (12) చిన్నారి బయట విక్రయించే మంచూరియాను తిన్నాడు. దీంతో తీవ్ర అనారోగ్యానికి గురై శ్వాస తీసుకోవటం కూడా కష్టంగా మారింది. చికిత్స నిమిత్తం చిన్నారి తల్లిదండ్రులు ఇతర ఆసుపత్రులకు వెళ్లినప్పటికి వారు వైద్యం చేయటానికి నిరాకరించారు. వారు చిన్నారిని ఓమిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్యులు ఈ కేసును ఓ ఛాలెంజ్‌గా తీసుకొని చిన్నారికి వైద్యం చేసి బతికించారు. సమావేశంలో పిడియాట్రిక్ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్‌రెడ్డి, సీఈఓ డాక్టర్ నగేష్, డాక్టర్ మంజూనాథ్, చిన్నారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

షాదీ ముబారక్ చెక్కులు అందజేత



మోతీనగర్: డివిజన్ పరిధిలోని పండిట్ నెహ్రూనగర్, రాజీవ్ గాంధీ నగర్,ఫ్రెండ్స్ కాలనీలలో ప్రభుత్వం మంజూరు చేసిన షాదీ ముబారక్ చెక్కులను శనివారం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం లబ్ధిదారులైన తల్లిదండ్రులకు స్వయంగా అందజేశారు. ఆమె వెంట పార్టీ డివిజన్ అధ్యక్షుడు టి.వీరారెడ్డి, వార్డు కమిటీ సభ్యులు సయ్యద్ రియాజ్, కొండం సంపత్ రెడ్డి, సత్తెమ్మ, పార్వతమ్మ, సీనియర్ ఇస్మాయిల్, నాయకులు రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారించాలని వినతి

అల్లాపూర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించాలని కార్పొరేటర్ సబిహా బేగం జోనల్ కమిషనర్ హరిచందనను కలిసి విన్నవించారు. అల్లాపూర్ ప్రధాన రోడ్డు, సర్దార్‌నగర్ నాలా, రాజీవ్‌గాంధీ నగర్ రోడ్డులతో పాటు పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తాను విన్నవించిన సమస్యలన్నిటికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ చెప్పారు.

సాక్షి మల్కాజిగిరి
హైదరాబాద్
ఆదివారం I ఆగస్టు I 20 I 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

అల్వాల్: 95539 55674, మల్కాజిగిరి: 97053 47199
నేరేడ్‌మెట్: 95539 55674, , మౌలాలి: 81213 14143
గౌతంనగర్: 90102 62686, యాప్రాల్: 96034 62713

న్యూస్ బాక్స్

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మల్కాజిగిరి: పద్మపాణి సొసైటీ, నాస్కాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇవ్వనున్న ఉచిత కంప్యూటర్ కోర్సు శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని సెంటర్ నిర్వాహకుడు సత్యనారాయణరెడ్డి కోరారు. 14 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసుగల వారికి డిజిటల్ లిటరసీలో భాగంగా శిక్షణ అందజేయడం జరుగుతుందన్నారు. ఇంటర్‌నెట్ వాడకం, ఎమ్ఎస్ ఆఫీస్, డిజిటల్ డివైస్, ఆపరేటింగ్ డిజిటల్ డివైస్, తదితర అంశాల్లో శిక్షణ ఉంటుందన్నారు. ఉద్యోగులు, విద్యార్థుల కోసం సాయంత్రం కూడా శిక్షణ ఇస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు పోలీస్‌స్టేషన్ రోడ్డులో ఉన్న శిక్షణా కేంద్రంలో లేదా 9014945578, 96660 77997లో సంప్రదించాలన్నారు.

కాసానికి శుభాకాంక్షలు

మల్కాజిగిరి: తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆయనకు ముదిరాజ్ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శోభన్‌బాబు, రాంచందర్, వెంకట్, సతీష్, శ్రీనివాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

మల్కాజిగిరి: ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు మల్కాజిగిరి నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సా.5 గంటల వరకు ఆనంద్‌బాగ్‌లోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శిబిరం ఉంటుందన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

అల్వాల్: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం అల్వాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి శాసనసభ్యులు చింతల కనకారెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. వెంకటాపురానికి చెందిన శోభకు రూ.8500, శివానగర్‌కు చెందిన జి.మారయ్యకు రూ.10,500, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన లీలకు రూ.15,500, రాజీవ్ వీకర్స్ సెక్షన్‌కు చెందిన ఎల్లయ్యకు రూ.32,000 చెక్కులను పంపిణీ చేశారు.

స్వచ్ఛ సర్కిల్‌కు అందరూ సహకరించాలి: డీసీ

లాలాపేట: సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ సర్కిల్‌ను స్వచ్ఛ సర్కిల్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. దీనికిగాను పెద్ద ఎత్తున శానిటేషన్‌పై దృష్టి సారించామని స్పష్టం చేశారు.

మరిన్ని జోన్ వార్తలు 18వ పేజీలో

ఏళ్లు గడుస్తున్నా ఇళ్లు ఇవ్వరా..?

వాంబే గృహాలు నిర్మించి పద్నాలుగేళ్లు

- శిథిలావస్థకు చేరిన వైనం.. అడవిని తలపిస్తున్న పరిసరాలు
- అధికారుల సమన్వయలోపమేనంటున్న లబ్ధిదారులు
- నిరుపయోగంగా..అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన క్వార్టర్స్



కాకూర్ భరత్‌నగర్‌లోని వాంబే గృహ సముదాయం

కాకూర్ భరత్‌నగర్‌లో వాంబే ఇళ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ తమకు కేటాయించలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారుల సమన్వయలోపం వల్లే ఈ పరిస్థితి నెలకొందని వారు ఆరోపిస్తున్నారు. గృహ సముదాయం ఉన్న ప్రాంతంలో చెట్లు పెరిగిపోవడంతో ఆ ప్రాంతం అడవిని తలపిస్తోంది. 840 కుటుంబాలు ఉండేలా నిర్మిస్తే కేవలం 20 కుటుంబాలు మాత్రం క్వార్టర్స్‌లో నివాసముంటున్నాయి. ఉన్న వారికి సైతం మంచినీరు, డ్రైనేజీ, రోడ్డు, విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. –యాప్రాల్

నగరంలోని అల్వాల్, చిక్కడపల్లి, రాంనగర్, దిల్‌షుక్‌నగర్, మలక్‌పేట తదితర ప్రాంతాల్లోని పేదల కోసం కాకూర్‌లో ఆర్భాటంగా వాంబే ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. 2003 సంవత్సరంలో ప్రారంభించి 2009లో 28 బ్లాకులలో 840 ప్లాట్లు పూర్తి చేశారు. 2010 సంవత్సరంలో కొంత మందికి ఇళ్లు కేటాయించారు. అయితే వారికి సైతం మంచి నీరు, డ్రైనేజీ తదితర సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు వాపోతున్నారు. ఇళ్ల మంజూరుకు రూ.6000 రూపాయలు డీడీ రూపేణా ప్రభుత్వానికి చెల్లించారు. సబ్సిడీ పోను రూ.58,000లు చెల్లించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులు వత్తిడి చేస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. దీనికితోడు మంచి, నీరు, డ్రైనేజీ, విద్యుత్‌లాంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో వారు ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో సౌకర్యాలు కల్పించడంతో బాటు ఇళ్లు కేటాయించాలని వారు కోరుతున్నారు.

ట్యాంకర్లే గతి



ఇళ్ల వద్ద గుబురుగా పెరిగిన చెట్లు

సంవత్సరాల తరబడి మంచి నీటి సమస్య తీరటం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకర్ల పైనే ఆధారపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక ట్యాంకర్లు వేళాపాళా లేకుండా వస్తుండడంతో పనులకు ఆటంకం కలుగుతుందని వాపోయారు. మంచి నీటి కోసం పనులు మానుకొని ఇంటి వద్దనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కాలనీలో బోరు కూడా లేకపోవడంతో సమస్య మరింత జఠిలంగా మారింది.

సొంతిల్లు కలగానే మిగిలింది



సొంత ఇల్లు కల నెరవేరిందనుకున్న లబ్ధిదారుల ఆశలు అడియాశలు గానే మిగిలాయని లబ్ధిదారులు వాపోతున్నారు. కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడిచినా నేటికి సౌకర్యాలు లేక కాలనీ ప్రజలు అద్దె ఇళ్లే మేలని ఇతర ప్రాంతాలకు వెళుతున్నారు.

–సత్తమ్మ, కాలనీవాసి

సంవత్సరాలు గడిచినా తీరని సమస్యలు



పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తాం అంటున్న ప్రభుత్వం పూర్తైన ఇళ్లకు సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు కేటాయించాలి. గతంలో పాలకులు అధికారులతో కలిసి వాంబే ఇళ్లను సందర్శించి సమావేశం ఏర్పాటు చేశారు. వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హామీలే తప్ప నేటికీ సమస్య పరిష్కారం కాలేదు.

–మల్లికార్జున్, స్థానిక నాయకుడు

విద్యుత్ ఆదా సామాజిక బాధ్యత

కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

మల్కాజిగిరి: విద్యుత్ ఆదా సామాజిక బాధ్యతగా గుర్తించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ సూచించారు. శనివారం డివిజన్ పరిధిలోని చాణుక్యపురి కాలనీలో ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో విద్యుత్ ఆదా చేయడం వలన సహజ వనరులను సంరక్షించిన వారమవుతామన్నారు. ఎల్‌ఈడీ లైట్ల వాడకం వల్ల విద్యుత్ బిల్లు తగ్గుతుందన్నారు. జీహెచ్‌ఎంసీ తక్కువ ధరకు ఎల్‌ఈడీ బల్బులు అందజేస్తున్నదని ప్రతి వినియోగదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ విభాగం డీఈ చారి, ఏఈ రేష్మారెడ్డి, సుధాకర్, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.



చాణుక్యపురి కాలనీలో ఎల్‌ఈడీ లైట్లను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జగదీష్‌గౌడ్

శంకరమఠంలో శనైశ్వరునికి తైలాభిషేకం



యాప్రాల్: సైనిక్‌పురి శృంగేరి శంకరమఠంలో శనిత్రయోదశిని పురస్కరించుకొని శనివారం శనైశ్వరునికి తైలాభిషేకం, శని దానం, శని హోమం అత్యంత వైభంగా నిర్వహించారు. ఉదయం 6.00 గంటల నుంచే భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహిం చారు. నేడు సోమవారం మాస శివరాత్రి సందర్భంగా ఉమామహేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం, మహా మృత్యుంజయాభిషేకం, రుద్ర, మహా మృత్యుంజయ హోమాలు, సాయంత్రం ప్రదోష పూజ, మహాలింగార్చన, ఉమామహేశ్వర కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మాధికారి పండరినాథ్ తెలిపారు.

వాహనాల దొంగ అరెస్ట్



పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాలు, అరెస్ట్ చేసిన ఇస్మాయిల్ (వృత్తంలో)

మల్కాజిగిరి: మద్యం, కల్లు దుకాణాల వద్ద పార్కు చేసిన వాహనాలను దొంగతనం చేస్తున్న వ్యక్తిని మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ యాదయ్య కథనం ప్రకారం.. మల్లాపూర్‌కు చెందిన నాగాచారి ఈ నెల 16వ తేదీ మౌలాలి ఎస్పీనగర్ కల్లు కాంపౌండ్ వద్ద తన వాహనం చోరీకి గురైందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే 18వ తేదీ ఉప్పరిగూడకు చెందిన ఆటో డ్రైవర్ తులసీరాం మీర్జాలగూడలోని ధాత్రి బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఉంచిన తన ఆటో ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో శనివారం వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులకు తులసీరాం ఆటోలో ప్రయాణికులను తరలిస్తున్న మౌలాలి షఫీనగర్‌కు చెందిన మహ్మద్ ఇస్మాయిల్(32)ను జెడ్‌టీసీ క్రాస్ రోడ్స్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించడంతో ఆటో, ద్విచక్ర వాహనాన్ని దొంగిలించినట్లుగా అంగీకరించాడు. దీంతో ఇస్మాయిల్‌ను అరెస్ట్ చేసి రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ

సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన



అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

అల్వాల్: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు శనివారం అల్వాల్ సర్కిల్ కార్యాయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గతంలో పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేదని విమర్శించారు. కార్మికుల పీఎఫ్ డబ్బులు అకౌంట్‌లో జమ చేయలేదన్నారు. రెండు సంవత్సరాల నుండి సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తక్షణమే ఇప్పించాలని డిమాండ్ చేశారు రెండు, మూడు బ్యాచ్‌లలో పనిచేస్తున్న కార్మికులకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేస్తు వెంటనే క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఉప కమిషనర్ నళిని పద్మావతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమం లో నాయకులు రవిచంద్రన్, శివరాజ్, సహదేవ్, సుధాకర్, కౌసర్, మహేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మించాలి



యాప్రాల్ బస్టాండ్‌లో వర్షంలో వేచి ఉన్న ప్రయాణికులు

యాప్రాల్: యాప్రాల్, బాపూజీనగర్‌లో బస్‌షెల్టర్ లేకపోవడంతో నిలువ నీడ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగర శివారు ప్రాంతమైన యాప్రాల్ నుంచి ప్రతిరోజు వందలాదిమంది కార్మికులు, వ్యాపారులు ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. బస్సుల కోసం గంటల కొలది వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రఘు, ఇతర కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా వేసవిలో ఎండ తాళలేక కొంతమంది బస్టాండ్‌లో సొమ్ముసిల్లి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని మహిళలు తెలిపారు. ఇక వర్షాకాలం తడుస్తుండడంతో జ్వరాల బారిన పడుతున్నారని ప్రజలు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కావటం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌టీసి అధికారులు స్పందించి యాప్రాల్‌లో బస్‌షెల్టర్లు నిర్మించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

నిమజ్జనాల్లో ఇబ్బందులు రానివ్వం

- సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్‌ను పరిశీలించిన అధికారులు
- నిమజ్జన ఘాట్ ప్రధాన ద్వారం వద్ద వాచ్ టవర్



సఫిల్‌గూడ మినీట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న సర్కిల్ డీసీ వేణుగోపాల్, మల్కాజిగిరి డివిజన్ డీసీపీ ఉమామహేశ్వరశర్మ తదితరులు

మల్కాజిగిరి: సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్ (నిమజ్జన ఘాట్)ను శనివారం వివిధ విభాగాల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పరిశీలించారు. సర్కిల్ ఉప కమిషనర్ వేణుగోపాల్, మల్కాజిగిరి డివిజన్ డీసీపీ ఉమామహేశ్వర శర్మలు ఉత్సవ సమితి సభ్యులతో గతేడాది నిమజ్జనం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు పిట్ల మోహన్‌రాజ్ నిమజ్జనం ప్రారంభం కావడానికి తక్కువ సమయం ఉందని ఏర్పాట్లు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి నిమజ్జనానికి విగ్రహాలు, వీక్షించడానికి భక్తులు వస్తారని ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గతంలో పార్కింగ్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. డీసీపీ ఉమామహేశ్వరశర్మ మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు సహకరించాలన్నారు. నిమజ్జన ఘాట్ ప్రధాన ద్వారం వద్ద శాంతి భద్రతల్లో భాగంగా వాచ్ టవర్ ఏర్పాటు చేస్తామన్నారు. సర్కిల్ డీసీ వేణుగోపాల్ మాట్లాడుతూ నిమజ్జనఘాట్ వద్ద పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని, ఈ సారి చెరువు నీటితో కాకుండా విగ్రహాలను నిమజ్జనం చేయడానికి స్వచ్ఛమైన నీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రహదారుల మరమ్మతులు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆల్వాల్ సబ్‌డివిజన్ ఏసీపీ రఫీక్, నేరెడ్‌మెట్ సీఐ జగదీష్ చంద్ర, డీఈ నాగేందర్, డీజీఎం జాన్ షరీష్, ఎస్ఎస్ రవీందర్‌రెడ్డి, ఏఈ దివ్యజ్యోతి ,శ్రవణ్‌కుమార్, రుత్విక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలి

- సంఘం డివిజన్ ప్రతినిధులు
- అల్వాల్, మల్కాజిగిరిలో ఫొటోగ్రఫీ దినోత్సవం



అల్వాల్‌లో వేడుకల్లో పాల్గొన్న ఫొటోగ్రాఫర్లు

అల్వాల్: ఫొటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని అల్వాల్ ఫొటోగ్రాఫర్ల సంఘం ప్రతినిధులు కోరారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంను పురస్కరించుకొని శనివారం అల్వాల్‌లో ఏర్పాటు చేసిన ఫొటోగ్రాఫర్ల సమావేశంలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. ఫొటోగ్రాఫర్లు సైతం మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో జి.క్రిష్ణ, శ్రీనివాస్, భరణికుమార్, అనిల్‌కుమార్, మహేశ్వరి, వినోద్, సురేందర్, జే.హరి, బాలకృష్ణ, తేజశ్విని, దయాకర్, నర్సింహగౌడ్, జశ్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మౌలాలిలో..

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయకనగర్ డివిజన్‌లోని లయన్ భవన్‌లో ఏర్పాటుచేసిన ఫొటోగ్రాఫర్ల దినోత్సవం కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో ఎస్.బాల్‌నర్సయ్య, ప్రసాద్, ఎస్‌బీ.సత్యనారాయణమూర్తి, పి.సత్యనారాయణ, శ్రీనివాస్, ఆనంద్, కిరణ్, లయన్స్ క్లబ్ సభ్యులు లింగారెడ్డి, మహేష్, రాజ్‌కుమార్, మల్లేష్, వీవీ.గిరి, దేవదాసు, ఉమానాయుడుతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



విద్యార్థులతో సమాఖ్య ప్రతినిధులు

అల్వాల్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని ప్రైవేట్ పాఠశాలల సమాఖ్య ప్రతినిధి భీష్మారెడ్డి, చంద్రశేఖర్‌లు అన్నారు. శనివారం సూర్యానగర్‌లోని అల్ఫాన్‌సా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులకు నాయకత్వ బ్యాడ్జ్‌లను పంపిణీ చేశారు. సంస్కారం, వినయం తదితర లక్షణాలతో ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి

- కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నందికంటి శ్రీధర్
- మహిళా విభాగం నూతన కమిటీ నియామకం



అల్వాల్‌లో నియామకపత్రాలు అందచేస్తున్న నందికంటి, మల్లీశ్వరి



యశోదకు నియామకపత్రం అందచేస్తున్న దృశ్యం

అల్వాల్: పార్టీ బలోపేతానికి అందరు సమిష్టిగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నందికంటి శ్రీధర్, మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు మల్లీశ్వరి సూచించారు. అల్వాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన కమిటీని ప్రకటించారు. అనంతరం వారిని ఉద్దేశించి శ్రీధర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు ముందుగా మహిళా విభాగం కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వామ్యులు కావాలని ఆయన సూచించారు. అనంతరం నియామకపత్రాలు అందచేశారు. ఇందులో అల్వాల్ సర్కిల్ అధ్యక్షురాలిగా వెంకటాపురానికి చెందిన వీనస్ మేరీ, మచ్చ బొల్లారం డివిజన్ అధ్యక్షురాలుగా ఫహీమా, అల్వాల్ డివిజన్ అధ్యక్షురాలిగా నిర్మల, ఇందిరానగర్‌కు చెందిన పద్మ వెంకటాపురం డివిజన్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. తమ నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు ఆశారాణి, విమలాదేవి, అరుణ, చిందం స్వప్న, ముత్యాలమ్మ, భారతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మౌలాలిలో..

మౌలాలి డివిజన్ (138) మహిళా అధ్యక్షురాలిగా టి.యశోద నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా నాయకురాలు మల్లీశ్వరి శనివారం నియామకపత్రాన్ని అందచేశారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని యశోద పేర్కొన్నారు. అనంతరం యశోదను పలువురు అభినందించారు.

సాక్షి మేడ్చల్
హైదరాబాద్
ఆదివారం | ఆగస్టు | 20 | 2017



సాక్షి మీ సేవలో...
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.
sakshireader1@gmail.com

మేడ్చల్: 98491 37477; మేడ్చల్ రూరల్: 99125 61272
కీసర: 98480 45565; ఘట్‌కేసర్: 92462 08881
ఘట్‌కేసర్ టౌన్: 93900 05133; శామీర్‌పేట్: 98486 20417
జవహర్‌నగర్: 97053 47206

న్యూస్ బాక్స్

నేడు కీసరలో బోనాలు

కీసర: మండల కేంద్రమైన కీసరలో ఆదివారం బోనాల పండగను నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ చినింగని గణేశ్, ఉపసర్పంచ్ శ్రావన్‌కుమార్‌గుప్తాలు తెలిపారు. ఈ వేడుకల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు.

జోనల్ క్రీడలు వాయిదా

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలో శనివారం కురిసిన వర్షంతో మేడ్చల్ జోనల్ క్రీడలను వాయిదా వేసినట్లు జోనల్ క్రీడల కార్యదర్శి శంకర్‌నాయక్ తెలిపారు. మళ్లీ జోనల్ క్రీడలు ఎప్పుడు ప్రారంభిస్తామనేది ఈనెల 21న తెలియజేస్తామన్నారు.

నూతన కమిటీ ఏర్పాటు

శామీర్‌పేట్: శామీర్‌పేట్ తుర్కపల్లి నాయి బ్రహ్మణ సేవా సంఘం నూతన కమిటీని శనివారం సంఘం మండల అధ్యక్షుడు ఉద్దమర్రి కృష్ణ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డి.రమేశ్‌నాయీ, ఉపాధ్యక్షుడిగా యాదగిరి, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి నర్సంగ్‌రావు, రాము, ముఖ్య సలహాదారు అశోక్, హరిబాబు, కార్యవర్గ సభ్యులు నవీన్, రవిలను ఎన్నుకున్నారు.

వైన్ షాప్ తొలగించాలని గ్రామస్తుల ఫిర్యాదు

ఘట్‌కేసర్: మండలంలోని ఏదులాబాద్‌లోని సౌత్ ఇండియా బ్యాంకు చౌరస్తా వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వైన్ షాపుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎక్సైజ్ అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. పాఠశాలలకు 100 మీటర్లలోపు వైన్ షాపును ఏర్పాటు చేయొద్దనే నిబంధనలు ఉన్నా ఏర్పాటు చేయడం గమనార్హం. దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు

మరిన్ని జోన్ వార్తలు 18వ పేజీలో

ఆకుపచ్చ తెలంగాణగా మార్చాలి

ఎంపీ మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మల్కాజిగిరి ఎంపీ మల్లారెడ్డి అన్నారు. మండలంలోని డబిల్‌పూర్ అనుబంధ లింగాపూర్ గ్రామంలో శనివారం బేయర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితహారంలో పాల్గొని ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... ఆకుపచ్చ తెలంగాణయే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు నాటాలని కోరారు. హరితహారంకు వాతావరణం కూడా తోడు అయ్యిందన్నారు. పండ్ల మొక్కలను పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బేయర్ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలతో పాటు హరితహారం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సంస్థ వారు గ్రామాలలో వాటర్‌ప్లాంట్స్, వర్మికంపోస్ట్



లింగాపూర్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీ మల్లారెడ్డి

యూనిట్, మరుగుదొడ్లు, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా బేయర్ సంస్థ సహకారంతో గ్రామ పరిధిలోని పలువురు రైతులకు టేకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ



మొక్కలు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు, ఎంపీ

సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింహ, ఎంపీడీఓ దేవసహాయం, మండల వ్యవసాయాధికారి శైలజ, నాగజ్యోతి, బేయర్ ప్రతినిధులు సాయికేత్, రెనీతా, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



లక్ష్మీబాయికి చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే

కీసర/ఘట్‌కేసర్: సీఎం రిలీఫ్ ఫండ్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం కీసర మండలానికి చెందిన పూంద్రు నిఖిత రూ.18, ముద్దం నిఖిల్ రూ.42, కళమ్మ రూ.16, సువర్ణ రూ.42వేల, సాయిరామ్ రూ.15500 నర్సింహారెడ్డి రూ.14500లకు మంజూరైన చెక్కులను వారికి అందజేశారు. అదేవిధంగా ఘట్‌కేసర్ ఏదులాబాద్‌కి చెందిన పూస లక్ష్మీబాయికి రూ.32వేల చెక్కు అందజేశారు.

గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

శామీర్‌పేట్: దేవరయాంజాల్ అనుబంధ గ్రామం హకీంపేట్, పలు కాలనీలలో చేపట్టనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల పనులకు శనివారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌ముదిరాజ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



పనులను ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్

గ్రామంలోని అన్ని కాలనీలలో విద్యుత్, అండర్‌డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. హైదరబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై సివరేజ్ బోర్డు ఆధ్వర్యంలో రూ.1.20 కోట్ల మూడు చోట్ల ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

జవహర్‌నగర్: నకిలీ ఇంటి బిల్లును తీసుకు వచ్చిన ఓ వ్యక్తిపై జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 17న అశోక్ అనే వ్యక్తి పద్మ పేరుతో ఉన్న ఓ రసీదును జవహర్‌నగర్ పంచాయతీ కార్యాలయానికి తీసుకొచ్చి దానికి సంబంధించిన వివరాలను సేకరించేందుకు ప్రయత్నించాడు. రసీదుపై అనుమానం వచ్చిన పంచాయతీ సిబ్బంది కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. రసీదులను పరిశీలించిన ఆయన పంచాయతీ పేరుతో ఉన్న రబ్బరు స్టాంపు, తన సంతకాన్ని సైతం ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. దీంతో జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవం



ఘట్‌కేసర్‌టౌన్‌లో ర్యాలీ నిర్వహిస్తున ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు

ఘట్‌కేసర్ టౌన్: పట్టణంలో శనివారం అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఘట్‌కేసర్ మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం మండల అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షులుగ చంద్రమోహన్, విజయ్, చిత్తరంజన్, గ్యాన్‌కుమార్, ఉదయ్‌కుమార్, శేఖర్‌రెడ్డి, భాస్కర్‌డ్డి, ఎంపాల రవిందర్‌రెడ్డి, వినోద్‌కోటీ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సాక్షర భారత్ సెంటర్‌లో పరీక్షలు

కీసర: సాక్షర భారత్ సెంటర్‌లో కోర్సు పూర్తి చేసుకున్న వారికి ఈనెల 20న పరీక్షలు నిర్వహిస్తున్నామని సాక్షర భారత్ జిల్లా ప్రాజెక్ట్ అధికారి వెంకట రమణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆదివారం ఉదయం 10 గంటలకు పరీక్షలు ప్రారంభమవుతుందన్నారు. కీసర మండలంలోని 12 సెంటర్లు ఉన్నాయని ప్రతి సెంటర్‌లో 20 మందికి ఎన్ఐఓఎస్ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలోఎంపీపీ సుజాత, ఎంపీడీఓ వినయ్‌కుమార్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ ఫెస్టివల్


తిను బండారాలను కొనుగోలు చేస్తున్న విద్యార్థుల తల్లితండ్రులు

ఘట్‌కేసర్ టౌన్: పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పానీపూరీ, స్వీట్ కార్న్, పల్లిపట్టీ, పావ్‌బాజీ తదితర తిను బండారాలను స్టాళ్లలో పెట్టి విక్రయించారు. ఈ సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యం, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

చీర్యాల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా: ఆర్‌డీఓ


స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

కీసర: చీర్యాల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారిని శనివారం కీసర ఆర్‌డీఓ హనుమంతరెడ్డి దర్శించారుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

సమస్యలు పరిష్కరించండి

సాక్షి, మేడ్చల్ జిల్లా:

జెడ్పీ సమావేశంలో మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు సభ్యులు సమస్యలను అధికారులకు వివరించారు. శామీర్‌పేట్ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ మట్లాడుతూ... జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో రూ.5 భోజన పథకాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. శామీర్‌పేట్–హకీంపేట్ రోడ్డు వెడల్పు పనులు త్వరలో చేపట్టాలన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు పూర్తి చేయాలని కోరారు. ఘట్‌కేసర్ జెడ్పీటీసీ సభ్యుడు మంద సంజీవరెడ్డి మట్లాడుతూ.. జిల్లాలో జనాభా ఎక్కువగా ఉన్నందున జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ మట్లాడుతూ..ఘట్‌కేసర్ గురుకుల పాఠశాలలో విద్యా వాలంటరీలను నియమించాలన్నారు. బోడుప్పల్ చెరువు పూడీకతీత పనులు చేపట్టాలని కోరారు. సభలో మేడ్చల్ జెడ్పీటీసీ సభ్యురాలు శైలజ మట్లాడుతూ... స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో మౌలిక వసతులు కల్పించి, ప్రాథమిక పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని కోరారు. శ్రీరంగవరం పీహెచ్‌సీలో ఎఎన్ఎంలను నియమించాలన్నారు. కీసర జెడ్పీటీసీ సభ్యురాలు రమాదేవి మట్లాడుతూ... రాంపల్లి, యానంపల్లి ఆర్అండ్‌బీ రోడ్డులో రోడ్డు ప్రమాదాలు జరుతున్నాయని, రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. నాగారం, లక్ష్మీనగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ ఎంపీపీ కవిత మట్లాడుతూ... కొంపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వస్తున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు.

మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదు

మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వర శర్మ


రాంపల్లి పాత చెరువును పరిశీలిస్తున్న డీసీపీ, అధికారులు

కీసర: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మల్కాజ్‌గిరి డివిజన్ పరిధిలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని మల్కాజ్‌గిరి డీసీపీ ఉమా మహేశ్వరశర్మ అన్నారు. వినాయక నిమజ్జనం జరిగే మండలంలోని రాంపల్లి పాత చెరువును శనివారం అధికారులతో కలిసి సందర్శించారు. చెరువు వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు నిమజ్జనం అయ్యేంత వరకు 24 గంటల పాటు పోలీసు సిబ్బంది ఏర్పాటు చేస్తామన్నారు. వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునే వారు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రఫీక్, సీఐ సురేందర్‌గౌడ్, ఎస్సైలు రాములు, రవీందర్, ఆయాశాఖల అధికారులు, సర్పంచ్ మునిగంటి జ్యోతిసురేష్, ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి, నేతలు మునిగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలి

ఘట్‌కేసర్: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండపాల నిర్వాహకులకు సీఐ ప్రకాష్ సూచించారు. మండపాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సైలు చంద్రశేఖర్, శోభన్‌బాబు, శేఖర్, సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ముస్లిం, క్రిస్టియన్ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా ఘట్‌కేసర్ ఏదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువును శనివారం ఆయన పరిశీలించారు.

ఫైర్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది

మేడ్చల్ రూరల్: మండలంలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్ఎస్ఆర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఫైర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలను శామీర్‌పేట్ ఫైర్ అధికారి కృష్ణారెడ్డి విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా మాక్‌డ్రిల్ చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గిరిబాబు, ప్రిన్సిపల్ ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ తదితరులు

కీసర: ప్రభుత్వ పాఠశాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను ఆదుకునేందుకు రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముందుకు రావడం అభినందనీయమని చీర్యాల గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో వారు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఇందులో 600 పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకృష్ణ, పద్మశ్రీ, వార్డు సభ్యులు మల్లారెడ్డి, రూమ్ టూ రీడ్ సంస్థ కీసర ఇంచార్జ్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకోం


కార్మిక నాయకులతో సమావేశమైన నాగరాజు

జీడిమెట్ల: జీఎస్‌టీ సాకుతో పరిశ్రమల యజమానులు కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునే సమస్యే లేదని టీఆర్‌ఎస్‌కేవీ నేత చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని వివిధ కంపెనీల ప్రధాన కార్యదర్శులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా పరిశ్రమల్లో వేతన ఒప్పంద విషయం లో యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరుపై చర్చిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అగ్రిమెంట్ విషయంలో యాజమాన్యాలు సహకరించాలని, ఉత్పత్తుల పేరుతో కట్టే జీఎస్‌టీ విషయంలో పారదర్శకత ఉం డాలని సూచించారు. కొన్ని కంపెనీలు జీఎస్‌టీ సాకుతో వేతన ఒప్పంద అగ్రిమెంట్‌ను చేయకుండా కాలయాపన చేస్తున్నారని, అలా వ్యవహరించే కంపెనీల ముందు కార్మికులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ కంపెనీల యూనియన్ నేతలతో పాటు టీఆర్ఎస్ నేతలు నర్సింహారెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు ఉన్నారు.

సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలపై విద్యార్థులకు శిక్షణ



ఘట్‌కేసర్: మండలంలోని కొండాపూర్ విజ్ఞాన్ మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మార్కెట్ షేర్ న్యూస్టార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బిగ్‌డాట, హడూప్ టెక్నాలజీలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్ రావు, సీఎస్‌సీ హెచ్ఓడీ ఇంద్రానీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళపై దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఘట్‌కేసర్: మహిళపై దాడి చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని అన్నోజిగూడకు చెందిన స్వర్ణ ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు చీటి డబ్బుల కోసం అదే గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి వచ్చి గొడవ పడి ఆమెపై దాడి దిగాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనారోగ్యంతో టీఆర్ఎస్ నాయకుడు అరుణ్ మృతి

మేడ్చల్: మేడ్చల్ పట్టణానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు అరుణ్‌యాదవ్(35) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఎంపీ మల్లారెడ్డి, ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అరుణ్ యాదవ్ మృతి పార్టీకి తీరని లోటని వారు అన్నారు.

ఎఫ్లియం మెటల్ ప్రిపరేషన్‌పై విద్యార్థులకు అవగాహన

ఘట్‌కేసర్: మండలంలోని వెంకటాపూర్ అనురాగ్ విద్యా సంస్థల్లో సీమ్యాట్ ఆధ్వర్యంలో శనివారం శాస్త్రవేత్త అరవిందోచే సెమినార్ నిర్వహించారు. ఎఫ్లియం మెటల్ ప్రిపరేషన్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ హెచ్ఓడీ వెంకటరెడ్డి, కన్వీనర్లు ప్రసాద్, చైతన్య కృష్ణచౌదరి, మహేష్‌బాబు, ప్రవీణ్, అక్షయ్, చంద్రశేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

పందులను పట్టణానికి దూరంగా తరలించాలి

మేడ్చల్:

పట్టణంలోని పందుల పెంపకం దారులతో మేడ్చల్ నగర పంచాయతీ కమిషనర్ రాంరెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు. నిత్యం ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పందులను 15 రోజుల్లో పట్టణం నుంచి దూరంగా తరలించాలని వారికి సూచించారు. తరలించకపోతే ఎలాంటి నోటీసులు, సమాచారం ఇవ్వకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సాక్షి కుత్బుల్లాపూర్

హైదరాబాద్

ఆదివారం | ఆగస్టు | 20 | 2017



సాక్షి మీ సేవలో...

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

sakshireader1@gmail.com

చింతల్ సాక్షి కార్యాలయం: 23081086, కుత్బుల్లాపూర్: 97053 47192, జగద్గిరిగుట్ట: 95530 22224, సుభాష్‌నగర్: 7989383158, దుండిగల్: 93908 40390, సూరారం: 98493 50144, గాజులరామారం: 99516 16081, చింతల్: 98666 59286, జీడిమెట్ల: 99085 05819, రంగారెడ్డినగర్: 9346431550, నిజాంపేట్: 97053 48167

న్యూస్ బాక్స్

గణేశ్ విగ్రహాల తయారీలో సహజ రంగులు వాడాలి



మట్టి వినాయకుడి ప్రతిమతో విద్యార్థులు

జీడిమెట్ల: ప్రకృతి సిద్ధమైన రంగులతో వినాయక ప్రతిమలు తయారు చేయడం వలన వాతావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడుకోవచ్చని అపురూపాకాలనీ టీవీఆర్ స్కూల్ డైరెక్టర్ టి.కోటిరెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు మట్టితో వినాయక ప్రతిమలను తయారుచేశారు. వాటికి సహజ సిద్ధమైన రంగులను అద్దారు. అనంతరం ప్రతిమలను పాఠశాలలో ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

రెండో రోజు 7,200 మందికి వ్యాక్సిన్



సత్‌జ్ఞాన్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

కుత్బుల్లాపూర్: రుబెల్లా, మీజిల్స్ (తట్టు, పొంగు) నిరోధానికి చేపట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గంలో మొత్తం 12 ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో 7,200 మంది విద్యార్థులకు వ్యాక్సిన్లు వేసినట్లు వైద్యాధికారి వై.నిర్మల తెలిపారు. వెంకటేశ్వరనగర్ సత్‌జ్ఞాన్ స్కూల్‌లో కరస్పాండెంట్ చింతల మల్లేశం ఆధ్వర్యంలో వ్యాక్సినేషన్ నిర్వహించారు.

కుత్బుల్లాపూర్ డీఈగా లాల్‌సింగ్



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ ఇంజినీర్‌గా లాల్ సింగ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. మల్కాజ్‌గిరి సర్కిల్‌లో పనిచేసిన లాల్‌సింగ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. పారదర్శకంగా పనులు నిర్వహిస్తానని 'సాక్షి'తో అన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 18వ పేజీలో

దోమల నివారణకు చర్యలు

పిచికారి చేపట్టిన అధికారులు



కాలనీల్లో పిచికారి చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

కుత్బుల్లాపూర్: మలేరియా, డెంగీ వ్యాధులతో జంట సర్కిళ్ల ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్న విషయంపై 'సాక్షి'లో ప్రచురితమైన 'జ్వరాలతో వణుకుతున్న జనం' అన్న కథనానికి అధికారులు స్పందించారు. అయోధ్యనగర్ ప్రాంతంలో ఎంటమాలజీ ఏఈ వెంకటేష్ ఆధ్వర్యంలో దోమల నివారణకు పిచికారి చేయించారు. మురికివాడలుగా పేరొందిన కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో ఫాగింగ్ చేయకుండా నెలల తరబడి సిబ్బంది కనిపించకుండా పోవడంతో దోమలు వృద్ధి చెంది ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. పత్రికల్లో కథనాలు రాగానే హడావిడి చేసే అధికారులు తర్వాత పత్తా లేకుండా పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

వైద్య శిబిరాల ఊసే లేదు.. ఫాగింగ్ జాడే లేదు..

వర్షాకాలంలో రోగాలు రావడం పరిపాటి. ఈ నేపథ్యంలో సంబంధిత ఎంటమాలజీ విభాగం అధికారులు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో డెంగీ, మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించాలి. కాని ఆ దిశగా కార్యాచరణ రూపొందించకపోవడంతో కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో డెంగీ, మలేరియా వ్యాధులు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. మొత్తం 8 యూనిట్లలో 152 మంది విధులు నిర్వహిస్తుండగా 8 మంది వీరిపై పర్యవేక్షణ చేస్తుంటారు. ఉదయం ఇంటింటికి తిరిగి దోమల మందు పిచికారి చేయాలి. కేవలం పర్యటిస్తూ మందు పిచికారీ చేయకపోయినా గోడలపై రాస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో విష జ్వరాలు సోకి ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. కాస్తో.. కూస్తో డబ్బులు ఖర్చు చేసి వైద్యాన్ని పొందే వారు కొందరైతే.. డబ్బులు లేక కొందరు తమ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. ఫాగింగ్ విషయానికి వస్తే ఒక్కో ఏరియాలో సంవత్సరాల తరబడి ఈ విషయాన్ని ప్రజలు మరిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

14 మందికి చెక్కుల అందజేత

సుభాష్‌నగర్: పేద ముస్లిం, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ పథకాలతో ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్‌లో శనివారం ఎమ్మెల్యే వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ శాంతిశ్రీలు పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద చెక్కులు అందజేశారు. సాయిబాబానగర్, పాండు బస్తీ, కృషి కాలనీ, సూరారం కాలనీ, ఆర్‌కేజీ కాలనీలో లబ్ధిదారులకు ఇళ్ల వద్దకు వెళ్లి 14 మందికి మంజూరైన చెక్కులు అందజేశారు. రాజేందర్‌రెడ్డి, వార్డు మెంబర్లు జగతయ్య, శ్యామల రాథోడ్, వెంకట స్వామి, మన్నన్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకోం

టీఆర్‌ఎస్‌కేవీ నేత చింతల నాగరాజు



కార్మిక నాయకులతో సమావేశమైన నాగరాజు

జీడిమెట్ల: జీఎస్‌టీ సాకుతో పరిశ్రమల యజమానులు కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునే సమస్యే లేదని టీఆర్‌ఎస్‌కేవీ నేత చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని వివిధ కంపెనీల ప్రధాన కార్యదర్శులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆయా పరిశ్రమల్లో వేతన ఒప్పంద విషయంలో యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరుపై చర్చించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అగ్రిమెంట్ విషయంలో యాజమాన్యాలు సహకరించాలని, ఉత్పత్తుల పేరుతో కట్టే జీఎస్‌టీ విషయంలో పారదర్శకత ఉండాలని సూచించారు. కొన్ని కంపెనీలు జీఎస్‌టీ సాకుతో వేతన ఒప్పంద అగ్రిమెంట్‌ను చేయకుండా కాలయాపన చేస్తున్నారని, అలా వ్యవహరించే కంపెనీల ముందు కార్మికులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ కంపెనీల యూనియన్ నేతలతో పాటు టీఆర్‌ఎస్ నేతలు నర్సింహారెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషిచేయాలి

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

సుభాష్‌నగర్: రాబోయే 2019 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే దిశగా కిసాన్ మోర్చా శాయశక్తులా కృషిచేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. శనివారం గండిమైసమ్మలో జరిగిన మండల బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను తమవిగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని, దాన్ని తిప్పి కొట్టేందుకు బీజేపీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బలరాం, మండల అధ్యక్షుడు యాదయ్య యాదవ్, తిరుమలరెడ్డి, మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సూరారం: శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా గాజులరామారం నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుంచే భక్తులు ఆలయానికి క్యూ కట్టారు. అభిషేకాలు, కుంకుమార్చనలు, సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలోని హెచ్ఏఎల్ కాలనీ నుంచి నల్లగుట్ట ఆలయం వరకు ఊరేగించారు. స్వామి వారికి దారిపొడవుగా భక్తులు టెంకాయలు కొడుతూ హారతులు పట్టారు. పూజల్లో ఆలయ చైర్మన్ అమురఇంద్రసేనగుప్త, చిత్తారమ్మ ఆలయ చైర్మన్ అంతయ్యగౌడ్, ఇంద్రసేనారెడ్డి, శంకర్‌రెడ్డి, యాదగిరి, శ్రీరాములు, సురేష్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



షాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఫొటోగ్రాఫర్లు



జగద్గిరిగుట్టలో లూయిస్ డాగురేకు నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు



కొంపల్లి, సుచిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

సూరారం: నియోజకవర్గంలో 178వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జీడిమెట్ల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం షాపూర్‌నగర్‌లో ఎంజేఎస్ గార్డెన్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సంజీవ్ కుమార్, రాజు, విష్ణు, చిన్నా, రాజిరెడ్డిలు పాల్గొన్నారు. కొంపల్లి, సుచిత్ర ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్ ఆధ్వర్యంలో బేగంపేట దేవనార్ పాఠశాలలో సుమారు 600 మంది అంధ విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, స్వామి, సోమ్, సురేష్, చిన్నా, అనీల్, సాయి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మర్రి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జగద్గిరిగుట్టలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లాయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రామకృష్ణచారి, సభ్యులు శివప్రసాద్, వేణుగోపాల్, శేఖర్, కృష్ణారెడ్డి, మణిదీప్, విజయసాగర్, రఘు, అకిల్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి పునరావాసం



కిరాణ దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎక్సైజ్ అధికారులు

దుండిగల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా విక్రయాలు మానుకున్న వారికి పునరావాసం కల్పిస్తోంది. గుడుంబా తయారీని మానుకున్న వారికి గుడుంబా ఎఫెక్టెడ్ బెనిఫిషరీస్ స్కీమ్‌లో భాగంగా పునరావాసాన్ని కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి ఆదేశాలతో శనివారం మేడ్చల్ డివిజన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో దుండిగల్ తండాకు చెందిన కొర్రా హన్మంతు, మాలోత్ కృష్ణలతో కిరాణా, ఫ్యాన్సీ స్టోర్, ధరావత్ రమేష్ నాయక్‌కు టెంట్ హౌస్, రమావత్ సురేష్‌కు ఆటో ట్రాలీలు అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున నిధులను మంజూరు చేశారు. ఎక్సైజ్ సీఐ వెంకటేశ్, ఎస్ఐలు నరేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

వర్షపు నీరు నిల్వకుండా చర్యలు

కుత్బుల్లాపూర్: వర్షపునీరు కాలనీలు, బస్తీల్లోని రోడ్లపై నిల్వ ఉండకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ఎంఎన్‌రెడ్డి నగర్‌లో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లపై నీరు నిలిచింది. దీంతో వాహనదారులు, స్థానికులు అనేక ఇబ్బందులు పడ్డారు. సమస్యను గుర్తించిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించారు. వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా రోడ్డు పక్కన గోతులను తవ్వించారు. శనివారం కుత్బుల్లాపూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజ్‌కుమార్ నేతృత్వంలో ఈ పనులను ఆయా కాలనీల్లో చేపట్టారు.

చికిత్స పొందుతున్న యువకుడు మృతి

జీడిమెట్ల: భవనం పిట్టగోడపై కూర్చుని సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కింద పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. అస్సాంకు చెందిన రింకూపాన్ కలిత (24) ఏడాదిన్నర క్రితం బ్రతుకుతెరువు కోసం నగరానికి వచ్చి జీడిమెట్ల పారిశ్రామికవాడలో పనిచేస్తూ రాంరెడ్డినగర్‌లో ఓ పెంట్‌హౌస్‌లో ఉంటున్నాడు. ఈ నెల 7న నాలుగో అంతస్తుపై పిట్టగోడపై కూర్చుని ఫోన్ మాట్లాడుతున్నాడు. ప్రమాదవశాత్తు కిందపడగా తలకు, మెడకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడి సోదరి ప్రణబ్జ్యోతి కలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫ్రెషర్స్ డే అదుర్స్



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు

చింతల్: విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని లైఫ్ స్కిల్స్ (ఇండియా) ట్రైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై డైరెక్టర్ అండ్ సీఈవో పీహెచ్‌కె శర్మ అన్నారు. షాపూర్‌నగర్‌లోని క్యాపిటల్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం గాంధీనగర్‌లోని స్కైటాన్ ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీహెచ్‌కె శర్మ, పేరడి పాటల గాయని అరుణ సుబ్బారావు, తెలంగాణ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ ఎంవీ రమణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే పోరాట పటిమ, లక్ష్యం, ఎంపికలే ప్రధానమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. 2016–17 విద్యాసంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దాయక సత్యనారాయణ, ప్రిన్సిపల్ దాయక హేమలత, కోఆర్డినేటర్ శ్రీవిద్య, వైస్ ప్రెసిడెంట్ శైలజా క్రిస్త, జనరల్ సెక్రటరీ సాయినాథ్, పూర్ణిమ, కళాశాల చైర్మన్ జానకిరాములు పాల్గొన్నారు.

కాలం చెల్లిన బస్సులతో ఇక్కట్లు!



షాపూర్‌నగర్ చౌరస్తా సమీపంలో నిలిచిపోయిన బస్సులు

సూరారం: కాలం చెల్లిన ఆర్టీసీ బస్సులు రోడ్లపై మొరాయిస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. నిత్యం ఏదో చోట ఏదో ఒక సమస్యతో బస్సులు రోడ్లపై నిలిచిపోతున్నాయి. శనివారం జీడిమెట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు షాపూర్‌నగర్ వద్ద టైర్ పంక్చర్‌తో, మరో బస్సు హెచ్ఎంటీ కంపెనీ ఎదుట ఇంజన్ సమస్యతో నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో బస్సు వచ్చేంత వరకు వేచి చూసి తమ గమ్యస్థానాలకు వెళ్లారు.

పంచాయతీ కార్మికుల ఇబ్బందులు తీరుస్తా



సిబ్బందికి సబ్బులు, నూనె అందజేస్తున్న సర్పంచ్ మంగమ్మ

దుండిగల్: గ్రామ పంచాయతీ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకు రావాలని బౌరంపేట సర్పంచ్ కొమ్ము మంగమ్మ అన్నారు. గండిమైసమ్మ– దుండిగల్ మండలం బౌరంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం కార్మికులకు సర్పంచ్ సబ్బులు, నూనె డబ్బాలను అందజేశారు. ప్రస్తుతం వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశముందని, గ్రామంలో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి పర్వతాలు ఉన్నారు.

'పీయర్‌సన్'లో ఉత్సాహంగా 'తిరంగ'





పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు.. బహుమతులు అందజేస్తున్న హైందవరెడ్డి

కుత్బుల్లాపూర్: కొంపల్లి పీయర్‌సన్ స్కూల్‌లో 'తిరంగ' పోటీలు ఉత్సాహంగా సాగాయి. ప్రతి సంవత్సరం విద్యార్థులకు 12 అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం 19 స్కూళ్లకు చెందిన 732 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు. సోషల్ వర్కర్ జెట్టి ఉమేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరస్పాండెంట్ హైందవరెడ్డి, చైర్మన్ సీతారాంరెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. సందర్భంగా హైందవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు దోహదపడతాయన్నారు.

విద్యార్థుల అభ్యున్నతే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలి



రాధపద్మజను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జగద్గిరిగుట్ట: విద్యార్థుల అభ్యున్నతే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని రాధపద్మజ అన్నారు. జగద్గిరిగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాధపద్మజ బదిలీ అయ్యారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట విద్యార్థుల అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలను కొనియాడారు. రాధపద్మజ మాట్లాడుతూ తన విధి నిర్వహణలో విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జగద్గిరిగుట్ట పాఠశాల నుంచి మేడ్చల్ డీఈవో కార్యాలయంలో సెక్టోరల్ అధికారిగా బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం ఆశాలత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి ఉప్పల్

హైదరాబాద్

ఆదివారం | ఆగస్టు | 20 | 2017



ఫొటోగ్రఫీ అద్భుతమైన కళ



ఫొటోగ్రఫీ డే సందర్భంగా విద్యార్థుల ప్రదర్శన

ఏఎస్‌రావునగర్: గడిచేపోయే కాలం జ్ఞాపకాల పుట్టలోకి జారి పోతుంటే అవన్నీ కళ్ల ముందుంచే ఒకే ఒక్క అద్భుతమైన ప్రక్రియ ఫొటోగ్రఫీ అని లిటిల్ మిలినీయం ప్రీ స్కూల్ కారస్పాండెంట్ హేమంత్‌కుమార్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని లిటిల్ మిలినీయం ప్రీ స్కూల్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో దివ్యగౌడ్, జయాదిత్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నాచారం: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని విద్యాభారతి పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఇన్వెస్టిచర్ సెర్మని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌లు హాజరయ్యారు. బండారి లక్ష్మారెడ్డి జ్యోతి ప్రజ్వళనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సంగీతం, పాటలు వంటి అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయిజెన్ శేఖర్, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్, కరస్పాండెంట్ బాల వీరారెడ్డి, ప్రిన్స్‌పల్ రూపకళ, పీఈటీ రాజు పాల్గొన్నారు.

నైపుణ్యతతోనే ఉద్యోగావకాశాలు



ఉప్పల్: టెక్ మహేంద్ర, క్యాడర్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ గాంధీ చౌక్ నిర్వహించిన నిరుద్యోగుల గుర్తింపు శిబిరాన్ని కార్పొరేటర్ అనలారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్యాడర్ నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలు విద్యావంతుల్లో నైపుణ్యత పెంచుతుందని, నైపుణ్యత కలవారికే ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ.. తాము నిర్వహిస్తున్న స్మార్ట్ ప్రోగ్రాం ద్వారా 3000 లకు పైగా నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. తమ సంస్థలో నిర్వహించే కంప్యూటర్ బేసిక్స్, ఎంఎస్.ఆఫీస్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, ఇంగ్లీష్ టైపింగ్, ట్యాలీ కోర్సుల్లో శిక్షణ పొందాలనుకునే వారు 8885120066లో సంప్రదించాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 18వ పేజీలో

భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూడాలి



చెరువు ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఏఎస్‌రావునగర్: గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకొవాలని ఎమ్మెల్యే ప్రభాకర్ సూచించారు. నిమజ్జనం సందర్భంగా చెరువులో క్రేన్లు, బారికేడ్లు, స్వాగత వేదిక, సీసీరోడ్డు నిర్మాణం తదితర పనులు చేపట్టాని సూచించారు. ముఖ్యంగా చెరువుల పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించాలని ఆదేశించారు. కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, పజ్జూరి పావనీరెడ్డి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి, అల్వాల్ డీసీపీ ఉమామహేశ్వర శర్మ, కుషాయిగూడ ఏసీపీ సయ్యద్ రఫీక్ డిప్యూటీ కమిషనర్ పంకజ, డీఈ కెపీ బాలకృష్ణ, విద్యుత్ డీఈ రవీందర్, కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ ప్రభాకర్‌రెడ్డి, గణేస్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

నాచారం: నాచారం వీరసావర్కర్ నగర్ కాలనీలోని శ్రీ విష్ణుసహస్రనామ మహిళామండలి ఆధ్వర్యంలో శనివారం కాలనీలోని శ్రీ పాతాళీశ్వర హనుమాన్ ఆలయంలో సుదర్శన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరయ్యారు. శ్రీ విష్ణుసహస్రనామ మహిళామండలి ఆధ్వర్యంలో శనివారం కోటి విష్ణు సహస్రనామ పారాయణం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్విహించారు. అనంతరం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణుసహస్రనామ మహిళామండలి సభ్యురాలు పద్మ మాట్లాడుతూ.. 5 ఏళ్లుగా కోటి విష్ణు సహస్రనామా పారాయణం పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సరోజ, గోద, ఊర్మిళ, వసుమతి, ధనలక్ష్మి, సుధారాణి, సంఘమిత్ర, శాంతి, అరుణ, పార్వతి, దేవికారాణి, సునంద, పోతగాని గోపాల్ గౌడ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





యోగా శిక్షణ తరగతులు

బోడుప్పల్: విశ్వయోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు యోగా మాస్టర్ జయరాం ఓ ప్రకటనలో వెల్లడించారు. బోడుప్పల్ ద్వారకానగర్‌లో ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, ఉప్పల్ విజయపురి కాలనీలో సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ఈ యోగా శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో అష్టాంగ యోగా, పవర్ యోగా, రెమిడి యోగా క్లాస్‌లు నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 9849516581లో సంప్రదించవచ్చు.



నేడు ఉచిత ఆరోగ్య శిబిరం

ఉప్పల్: జంబుల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్, ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రి, హైదరాబాద్ సాదురాం కంటి ఆస్పత్రి వారి సహకారంతో చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం ఉచిత ఆరోగ్య శిబిరం, కంటి చికిత్స, దంత పరీక్షలు, రక్తదానం, గుండెకు సంబంధించిన పరీక్షలు, షుగర్, చెవి, ముక్కు, గొంతు తదితర పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందలును పంపిణీ చేస్తామన్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథి మేయర్ బొంతు రామ్మోహన్, ఎంబీసీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్‌రావు, ఉప్పల్ నియోగజకవర్గ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, చిలుకానగర్ కార్పొరేటర్ గోపు సరస్వతి సదానంద్‌లు హాజరై శిభిరాన్ని ప్రారంభిస్తారన్నారు.



నేడు లక్ష తమలపాకులతో పూజ

మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్ శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 7 గంటలకు లక్ష తమలపాకులతో ఆంజనేయ స్వామి పంచామృత నవసరసాలతో అభిషేకం చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి



రామంతాపూర్: రామంతాపూర్ క్రాంతి డిగ్రీ కళాశాలలో బోష్ బహుళజాతి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటుగా గ్యారెంటీగా ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు చూపుతున్నారు. 18 నుంచి 27 ఏళ్ల వయసు కలిగి, ఇంటర్, డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారికి పలు రంగాల్లో రెండు నెలల శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి చూపుతున్నట్లు ప్రాజెక్టు మేనేజర్ అశోక్ నెగిడి తెలిపారు. రిటైల్, బీపీవో, డేటా ఎంట్రీ, కంప్యూటర్ (ఎంఎస్‌ఆఫీస్) కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు– 9550742711, 7660856093 లలో సంప్రదించవచ్చు.

మున్సిపల్ సమాచారం

ఉపేందర్‌రెడ్డి–కమిషనర్:	8978884525
కృష్ణ–ప్రత్యేక అధికారి:	9490119489
ఎండీ ఖాజా మోజిదుద్దీన్–మేనేజర్:	9100922105
శ్రీనివాస్‌రావు–అసిస్టెంట్ ఇంజనీరు:	9100922103
భీంరాయుడు–అసిస్టెంట్ ఇంజనీరు:	9100922104
బండ జనార్దన్‌రెడ్డి–శానిటరీ ఇన్‌స్పెక్టర్:	9100922107
వెంకటేశ్వర్లు–రెవెన్యూ ఇన్‌స్పెక్టర్:	9100922010
రాజేందర్–అకౌంటెంట్:	9100922106
శ్రీధర్‌రెడ్డి–టీపీఎస్:	9100922100

ఫిర్యాదుల ఫోన్ నంబర్ 040-27215959

నేడు లక్ష గాజులు, కుంకుమార్చన



బోడుప్పల్: బోడుప్పల్ పెంటారెడ్డి కాలనీలోని శ్రీ మతా నిమిషాంభిక దేవి అమ్మవారికి ఆదివారం లక్ష గాజులు, లక్ష కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ రాచర్ల కేశవరావు ఓ ప్రకటనలో వెల్లడించారు. ఉదయం నుంచి అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం, గాజులతో అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

పబ్లిక్ డిమాండ్

నోరు తెరిచిన బోరు






రామంతాపూర్: రామంతాపూర్ ఇందిరానగర్ మార్కాండేయ స్వామి ఆలయం వద్ద నోరు తెరిచిన బోరు బావి ప్రమాదకరంగా మారింది. గతేడాది మరమ్మతుల కోసం జీహెచ్‌ఎంసీ అధికారులు బోరు బావులోని పైపులను తీసేసి అలాగే తెరిచి ఉంచారు. దీంతో ఈ బస్తీలో ఉండే చిన్నారులు బావిలో పడి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటున్నారు. అధికారులకు సమాచారం అందించినా పట్టించుకోవడంలేదు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ పట్టించుకొని ఈ బోరు బావిని మూసివేయాలి.

– శ్రీనివాస్‌యాదవ్, రామంతాపూర్

(రామంతాపూర్ డివిజన్ వాట్సాప్‌లో పోస్టు చేశారు)

మురుగు..పరుగు





మల్లాపూర్: మల్లాపూర్ సూర్యానగర్ కాలనీలో పది రోజులకు ఒకసారి డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో స్థానిక కాలనీవాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. కొంతమంది గేదెల పేడ, నీళ్లను మోరీలోకి వదులుతున్నారు. దీంతో డ్రైనేజీల్లో పేడ పేరుకుపోయి మురుగు డ్రైనేజీ అంతా బయటకు వస్తోంది. మున్సిపల్ సిబ్బంది దృష్టి సారించి గేదెల పేడ, నీళ్లను డ్రైనేజీలోకి కలవకుండా చర్యలు తీసుకోవాలి.

– శశికళ, సూర్యానగర్ కాలనీ

(మల్లాపూర్ డివిజన్ వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు)

కుక్కలు, పందుల స్వైర విహారం



బోడుప్పల్: బోడుప్పల్ అశోక్‌నగర్ వీధినెంబరు 3లో వేస్తున్న చెత్తాచెదారంలో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ కాలనీవాసులకు కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు.

– రమేష్‌రెడ్డి, కాలనీవాసి

(బోడుప్పల్ మున్సిపల్ వాట్సాప్‌లో పోస్టు చేశారు.)

డివిజన్ గ్రూప్‌లో చేరండి...

మీ సమస్యలు, ప్రజోపయోగకర సూచనలు ఇతర అంశాలను
మా డివిజన్ గ్రూప్‌లో షేర్‌చేసుకోండి.
వివరాలకు 97053 48172 నంబర్‌లో సంప్రదించండి.

వినతి


వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

కుషాయిగూడ: కీసర మండలం, బండ్లగూడలో శ్మశానవాటిక కోసం క్రైస్తవులకు కేటాయించిన 5 ఎకరాల స్థలంలో 'మాకు అవకాశం కల్పించేలా చూడాలని కోరుతూ కాప్రా జోన్ పాస్టర్స్ ప్రెయర్ మినిస్ట్రీస్ ప్రతినిధులు' శనివారం కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. కాప్రా జోన్ పరిధిలో సుమారు 40 సంఘాలు ఉన్నాయని శ్మశానవాటిక అందుబాటులో లేక చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి శ్మశానవాటిక సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. మినిస్ట్రీస్ అధ్యక్షుడు డానియేల్, తిమోతీ పాల్గొన్నారు.

పందుల నిర్వాహకులపై కఠిన చర్యలు

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని కాలనీల మధ్యలో పందులు పెంచుతున్న వాటి యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ బండ జనార్దన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడు రోజులుగా కాలనీలో సంచరిస్తున్న పందులను పట్టి పురపాలక సంఘానికి 5 కి. మీ దూరంగా పంపుతున్నామన్నారు. పందుల నిర్వాహకులు తమ పందులను ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే పెంచుకోవాలన్నారు. ఎక్కడైన కాలనీల్లో పందులు కనిపిస్తే 040-27215959కుకు సమాచారం అందించాలని కోరారు.

చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

నాచారం: చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. హబ్సిగూడలోని ఐఐసిటీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ద్వాక్రా హ్యాండ్లూమ్ హ్యాండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగం భారత దేశ వారసత్వ సంపద అని, చేనేత రంగంపై చాలా మంది ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం ఎగ్జిబిషన్ నిర్వాహకులు కోట దేవకిదేవి మాట్లాడుతూ.. ఈ ఎగ్జిబిషన్ సెప్టెంబర్ 8 వరకు అందుబాటులో ఉంటుందని, ఇందులో గద్వాల్, వెంకటగిరి, ఉప్పాడ, కడప, కళాంకరి, మాదవరం, జైపూర్, కాశ్మీర్, చందేరికి చెందిన చేనేత వస్త్రాలు లభిస్తాయని తెలిపారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు, పోతగాని గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

పరిశీలన


నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ భేతి స్వప్నారెడ్డి

హబ్సిగూడ: కెప్టెన్ వీరరాజిరెడ్డి పార్కు వద్ద నుంచి రామంతాపూర్ పెద్దచెరువులోకి వస్తున్న వర్షపు నీటి నాలాను కార్పొరేటర్ భేతి స్వప్నారెడ్డి జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షపునీరు, డ్రైనేజీ వాటర్ కలయికతో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భేతి సుభాష్‌రెడ్డి, ఏతి జ్ఞానేశ్వరి, టీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గరిక సుధాకర్, శివతోపాటు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం


చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్

ఉప్పల్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్రికల్చర్ లీడర్‌షిప్–2017 అవార్డుకు ఎంపికైన సీఎం కేసీఆర్ చిత్రపటానికి శనివారం చిలుకానగర్ చౌరస్తాలో కార్పొరేటర్ గోపు సరస్వతి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రైతులను రాజులుగా చేస్తానని అన్న మాటలను కేసీఆర్ నిజం చేస్తున్నారని, తెలంగాణలోని ప్రతి ఎకరాకు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎన్నో ప్రాజెక్టులు చేపడుతున్నారన్నారు. గోపు సదానంద్, వార్డు సభ్యులు రేణుక, భాస్కర్‌రెడ్డి, కళావతి, షహనాజ్‌బేగం, నాయకులు భాస్కర్, మహమూద్, బాలకృష్ణ, భరద్వాజ్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

ఎంఈఓ మదనాచారి



మల్లాపూర్‌లో డగ్స్‌పై అవగాహన ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మల్లాపూర్: డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఉప్పల్ ఎంఈఓ మదనాచారి యువతకు సూచించారు. శనివారం మల్లాపూర్ గోకుల్‌నగర్ శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో యువతపై డ్రగ్స్ ప్రభావం, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని అవగాహన ర్యాలీని ఎంఈఓ హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ..యువత డ్రగ్స్, మత్తుకు బానిస అయితే వారి జీవితం దుర్భరంగా తయారైవుతుందన్నారు. యువతకు డ్రగ్స్‌పై అవగాహన, డ్రగ్స్ వినాశనంపై ర్యాలీని నిర్వహించిన శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ యాజమాన్యాన్ని ఎంఈఓ అభినందించారు. మల్లాపూర్ శివహోటల్ చౌరస్తా పలు కూడళ్లు, గోకుల్‌నగర్, ఓల్డ్‌మల్లాపూర్, శక్తిసాయినగర్, చాణుక్యపురికాలనీ, సూర్యనగర్, బ్యాంక్‌కాలనీల్లో ఈ ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో శ్రీ చైతన్య ఐ టెక్నో స్కూల్ డైరెక్టర్ అజిత్‌రెడ్డి, కరస్పాండెంట్ అనీషారెడ్డి, ప్రిన్సిపల్ తులసీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చవితి, బక్రీద్ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న సీఐ విఠల్ రెడ్డి

నాచారం: గణేష్ నవరాత్రులు, బక్రీద్ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నాచారం ఇన్‌స్పెక్టర్ విఠల్‌రెడ్డి సూచించారు. గణేష్, బక్రీద్ పండగల సందర్భంగా నాచారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక సీకే గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ విఠల్‌రెడ్డి, ఎస్సైలు రమేష్, వెంకటరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విఠల్ రెడ్డి మాట్లాడుతూ..గణేష్ మండపాలకు పోలీస్ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో నిర్వాహకులు శాంతి యుతంగా నిర్ణీతసమయంలో నిమజ్జనం చేయాలని సూచించారు. గణేష్ నవరాత్రులు, బక్రీద్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించాలని కాలనీ వాసులతో పోలీస్ సిబ్బంది మాట్లాడి సలహాలు, సూచనలు తీసుకున్నారు. అశోక్ ముదిరాజ్, రవీంద్రారెడ్డి, రవిందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, గోపాల్‌గౌడ్, రవినాయక్, యుగంధర్, యాదగిరి, రాంచందర్, గణేష్, రవీంద్రనాథ్, హన్మంతు పాల్గొన్నారు.

అభినందనలు


ఏసీపీ నర్సయ్యను అభినందిస్తున్న గడ్డం రవికుమార్

రామంతాపూర్: చిక్కడపల్లి ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న జోగుల నర్సయ్యకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించినందుకు శనివారం రామంతాపూర్‌కు చెందిన టీఆర్ఎస్ నేతలు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో పలువురు ఆయనను కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. నరేష్, సూరం శంకర్, రామారావు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు, నిమజ్జనంపై సమీక్ష


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్

ఏఎస్‌రావునగర్: గణేష్ ఉత్సవాల నిర్వాహణ, నిమజ్జనంపై అధికారులతో ఎమ్మెల్యే ప్రభాకర్ శనివారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి, పజ్జూరి పావనీరెడ్డి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ పంకజ, ఈఈ కోటేశ్వర్‌రావు, డీఈ కేపీ బాలకృష్ణ, విద్యుత్ డీఈ రవీందర్, ఎఎంఅండ్‌హెచ్ఓ మంజులవాణి, కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో వసతులు కల్పించాలి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఉప్పల్: ఉప్పల్‌లోని జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో వసతులు కల్పించాలని కోరుతూ శనివారం మేయర్ బొంతు రామ్మోహన్‌కు ఉప్పల్ టీఆర్ఎస్ నాయకులు గోపు సదానంద్, గంగారపు భాస్కర్, మహమూద్, సంపత్, శేఖర్‌లు కలిసి వినతిపత్రం అందచేశారు. ఇందుకు స్పందించిన మేయర్ త్వరలో స్టేడియంను పరిశీలించిన వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గోపు సదానంద్ తెలిపారు.

సమ్మె నోటీసు

బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి మున్సిపల్ కార్మికులు శనివారం సమ్మె నోటీసును అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 29, 30వ తేదీన జరగనున్న సమ్మెను దృష్టిలో పెట్టుకుని ఈ నోటీసును అందజేశారు. మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంపు, క్రమబద్ధీకరణ, ఇతర సమస్యల పరిష్కారం అని సీఐటీయూ మండల కార్యదర్శి రంగారెడ్డి వెల్లడించారు. వినతి పత్రం అందజేసిన వారిలో మున్సిపల్ కార్మికుల జిల్లా కార్యదర్శి బాలనర్సింహ్మా, కార్మికులు అంజయ్య, శ్రీను, శ్రీరాములు తదితరులున్నారు.

ఉచిత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



ర్యాలీలో కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

కుషాయిగూడ: మహిళలకు ఉపాధి చూపడానికి వార్డు కార్యాలయంలో నిర్వహిస్తున్న ఉచిత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య సూచించారు. కొంత కాలంగా సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఆధ్వర్యంలో కుట్టుశిక్షణ, బ్యూటీషన్ వంటి రంగాల్లో శిక్షణ ఇస్తున్న విషయం తెలిసిందే. సిడిఎస్ ఇన్‌చార్జి దినేష్, టీఆర్ఎస్ నాయకులు గొల్లూరి పోచయ్య, సుశీల్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

బోడుప్పల్: బోడుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని సూరజ్‌నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆ సంఘం ప్రతి నిధులు శనివారం ఘట్‌కేసర్ జడ్‌పీటీసీ సభ్యుడు మంద సంజీవ్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సిగురు రవికుమార్, సభ్యులు నర్సింహారావు, బొడ్డుపల్లి శ్రీనివాస్‌రావు, రాంరెడ్డి, హరినాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

నియామకం



మేడిపల్లి: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జి హోమ్ అఫైర్స్ హన్సరాజ్‌గంగారామ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ సమక్షంలో ఎస్.ఎస్.రాజీసుధాకర్‌కు బీజేపీ తెలంగాణ రాష్ట్ర బేటి బచావో, బేటి పడావో జాయింట్ కన్వీనర్‌గా నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బేటి బచావో, బేటిపడావో చైర్‌పర్సన్ రాష్ట్ర తెలంగాణ విజయలక్ష్మి, తేజస్విని కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.బి.సుధాకర్, ఫీర్జాదిగూడ మున్సిపల్ సెక్రటరీ ఎస్.పి.గీత పాల్గొన్నారు.